


KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా సంపుటి : 11 సంచిక : 250 బుధవారం 09 సెప్టెంబర్ 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar


## ఉత్తరాంధ్రలో వైఎస్సార్సీపీకి
# బిగ్‌షాక్



- టీడీపీలో చేరిన బొత్స మేనల్లుడు
- వైఎస్సార్సీపీకి బొత్స మేనల్లుడు చిన్న శ్రీను రాజీనామా
- రాజీనామా లేఖను జగన్‌కు పంపిన చిన్న శ్రీను
- చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిన బొత్స మేనల్లుడు చిన్న శ్రీను

**అమరావతి**

స్థానిక ఎన్నికల ముందు ఉత్తరాంధ్రలో వైఎస్సార్సీపీకి బిగ్ షాక్ తగిలింది. మాజీ మంత్రి, శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మేనల్లుడు, విజయనగరం జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు తన రాజీనామా లేఖను పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్?మోహన్ రెడ్డికి పంపారు. విజయనగరం జడ్పీ ఛైర్మన్, భీమిలి పార్టీ ఇంఛార్జ్?గానూ చిన్న శ్రీను పనిచేస్తున్నారు. వైఎస్సార్సీపీ సభ్యత్వంతో పాటు విజయనగరం జిల్లా అధ్యక్ష పదవి, భీమిలి ఇంఛార్జ్? పదవికీ స్వస్తి పలుకుతున్నట్లు ప్రకటించారు. అనంతరం చిన్న శ్రీను టీడీపీ చేరారు. పార్టీ అధినేత, - మిగతా3లో



## నా వడోదరా
# అద్భుతం

- ప్రధాని మోదీ భావోద్వేగం
- వడోదరా ప్రజలు చేపట్టిన స్వచ్ఛతా కార్యక్రమంపై ప్రధాని ప్రశంసలు
- అలకపాన్పు ఎక్కిన మేనమామకు ఇప్పుడు పని దొరికింది
- విపక్షాలపై మోదీ సెటైర్లు
- వడోదరలో రూ.35 వేల కోట్లకుపైగా ప్రాజెక్టులకు శ్రీకారం
- 2,800 కి.మీ. డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ పూర్తి
- 250కుపైగా ట్రక్కుల సరుకును ఒకే రైలులో తరలించిన ఘనత
- స్వచ్ఛతను పండగల స్ఫూర్తితో కొనసాగించాలని ప్రజలకు పిలుపు

## అభివృద్ధితో ఓటు బ్యాంక్‌ను
# పెంచుకుందాం

- మంగళగిరిలో రెండవ రోజు టీడీపీ నాయకత్వ సదస్సు
- అభివృద్ధి ద్వారానే ఓటు బ్యాంకు పెంచుకోవాలని చంద్రబాబు పిలుపు
- రాబోయే మూడేళ్లలో రూ.35 వేల కోట్లతో 36 ప్రాజెక్టులన్న సీఎం
- ఎల్‌నినో దెబ్బకు రాష్ట్రంలో నీటి సంక్షోభం ముంచుకొస్తోంది
- అప్రమత్తంగా ఉండి పరిస్థితిని సమర్థంగా ఎదుర్కోవాలి
- గొడ్డలి పార్టీ ఫేక్ ప్రచారాలను టీం స్పిరిట్‌తో ఆధార సహితంగా తిప్పికొట్టాలి



**అమరావతి**

అభివృద్ధి ద్వారా ఓటు బ్యాంక్‌ను పెంచుకుందామని, ఓటేయని వారినీ మెప్పిద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సక్సెస్ స్టోరీలు సృష్టించి ప్రతీ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. గొడ్డలి పార్టీ ఫేక్ ప్రచారాలను టీం స్పిరిట్‌తో ఆధార సహితంగా తిప్పికొట్టాలని పార్టీ నేతలకు చంద్రబాబు పిలుపునిచ్చారు. మంగళగిరి టీడీపీ కార్యాలయంలో నాయకత్వ సదస్సులో రెండోరోజు సుస్థిరాభివృద్ధిపై చర్చించారు. రాష్ట్ర స్థూల అభివృద్ధితో నియోజకవర్గాల అభివృద్ధిని అనుసంధానం చేసి ప్రజల్లో సానుకూల అభిప్రాయం పెంచాలని నేతలకు చంద్రబాబు సూచించారు. వచ్చే మూడేళ్లలో రూ.35,000ల కోట్లతో 36 ప్రాజెక్టులు పూర్తి చేస్తామని చెప్పారు. - మిగతా3లో

## వాయు కాలుష్యంపై కేంద్రం సర్వే..



- లక్నో టాప్, హైదరాబాద్ 19, విశాఖ 21
- స్వచ్ఛ వాయు సర్వేక్షణ్ 2026 ర్యాంకుల్లో లక్నోకు అగ్రస్థానం
- 10 లక్షల జనాభా నగరాల కేటగిరీలో ఢిల్లీకి 21వ ర్యాంక్
- విశాఖతో కలిసి 21వ ర్యాంక్ పంచుకున్న దేశ రాజధాని నగరం
- గాలి నాణ్యతతో కాకుండా కాలుష్య నియంత్రణ చర్యల ఆధారంగా ఈ ర్యాంకులు
- హైదరాబాద్‌కు 19వ స్థానం, ముంబైకి 28వ ర్యాంక్

## బ్రిక్స్ సదస్సు వేళ ప్రధాని మోదీ, పుతిన్ భేటీ



- ద్వైపాక్షిక వాణిజ్యం, రక్షణ, ఆర్థిక సహకారంపై చర్చ!
- సెప్టెంబర్ 11న భేటీ కానున్న మోదీ, పుతిన్
- అజెండాలో ఎస్‌యూ-57 విమానాల డీల్
- వెల్లడించిన క్రెమ్లిన్ అధికార ప్రతినిధి



## వచ్చే ఏడాదే
## బుల్లెట్ రైలు పరుగులు

- రైల్వే మంత్రి కీలక ప్రకటన
- వచ్చే ఏడాది మే, జూన్‌లో బుల్లెట్ రైలు ట్రయల్స్
- 2 నుంచి 4 నెలల తర్వాత అధికారికంగా ప్రారంభం
- తొలి బాడీ ఫ్రేమ్ ఇప్పటికే సిద్ధమైందన్న అశ్వినీ వైష్ణవ్
- సూరత్-వాపి మార్గం డిసెంబరులో పూర్తయ్యే అవకాశం
- గంటన్నరలో ముంబై నుంచి వడోదరకు

## 13 రంగాలతో ఇండస్ట్రియల్
# కారిడార్లు



- అమరావతి అభివృద్ధికి సీఆర్డీఏ కీలక అడుగులు
- ఆ ప్రాంతాల్లో డెవలప్‌మెంట్ కారిడార్లు
- బాహ్య, అంతర వలయ రహదారుల మధ్య అభివృద్ధికి ప్రణాళికలు
- తాడికొండ, తుళ్లూరు, అమరావతి మండలాల్లో వేగవంతమైన భూసమీకరణ
- ఐఆర్ఆర్‌కు 26 రాజధాని గ్రిడ్ రోడ్ల అనుసంధానం

**అమరావతి**

ప్రజా రాజధాని అమరావతి అభివృద్ధిని పరుగులు పెట్టించే దిశగా సీఆర్డీఏ కీలక అడుగులు వేస్తోంది. బాహ్య వలయ రహదారి, అంతర వలయ రహదారి, రైల్వే లైన్ మధ్య ఉన్న ప్రాంతాన్ని 'అభివృద్ధి కారిడార్లు'గా తీర్చిదిద్దేందుకు బృహత్తర ప్రణాళికలు రూపొందిస్తోంది. ఐఆర్ఆర్, రైల్వే లైన్ లోపల ఉన్న రాజధాని సరిహద్దు ప్రాంతం వరకు భూసమీకరణ ద్వారా భూములను సేకరిస్తోంది. ఐఆర్ఆర్‌కు రాజధాని గ్రిడ్ రోడ్లను అనుసంధానించడం ద్వారా రవాణా వ్యవస్థను మరింత సులభతరం చేయనుంది. సీఆర్డీఏ రెండో విడతలో భాగంగా భూసమీకరణ ప్రక్రియను వేగవంతం చేసింది. - మిగతా3లో

## అరాచకాలను అరికట్టేందుకు అమిత్
## షా శాఖ ఏం చేస్తోంది?

- ఢిల్లీలో మణిపురి సంగీతకారుడి కొట్టిచంపిన ఘటనపై రాహుల్‌గాంధీ స్పందన
- ఈశాన్య రాష్ట్రాల ప్రజలకు ఢిల్లీలో భద్రత ఉందా అంటూ ప్రశ్న
- కేంద్ర హోంమంత్రిత్వ శాఖ, ఢిల్లీ పోలీసుల తీరుపై విమర్శలు



## అమరావతికి
# పెట్టుబడుల వెల్లువ

- క్వాంటమ్ నుంచి సౌర విద్యుత్ వరకు - అమరావతికి భారీ పెట్టుబడుల వెల్లువ
- అమరావతి క్వాంటమ్ వ్యాలీలో పెట్టుబడులు పెట్టడానికి తరలివస్తున్న కంపెనీలు
- సృష్టి క్వాంటమ్ ప్రైవేట్ లిమిటెడ్ రూ. 2,700 కోట్ల పెట్టుబడి



**అమరావతి**

అమరావతి క్వాంటమ్ వ్యాలీలో పెట్టుబడులు పెట్టడానికి కంపెనీలు తరలివస్తున్నాయి. సృష్టి క్వాంటమ్ ప్రైవేట్ లిమిటెడ్, రూ. 2,700 కోట్ల పెట్టుబడితో అమరావతి క్వాంటమ్ వ్యాలీలో క్వాంటమ్ కంప్యూటింగ్ హార్డ్‌వేర్ కోసం ఒక డీప్-టెక్ పరిశోధన, అభివృద్ధి, అధునాతన తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ఒక ప్రతిపాదనను సమర్పించింది. దీని ద్వారా 3 వేల మందికి ఉపాధి లభిస్తుందని ఆ కంపెనీ పేర్కొంది. దీంతో పాటు విద్యుత్, ఐటీ, క్వాంటమ్, ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమలు, వాణిజ్య శాఖల ద్వారా అందిన రూ.22,351.15 కోట్ల పెట్టుబడుల - మిగతా3లో

## సెప్టెంబర్‌లోనూ వర్షాల లోటే

- సెప్టెంబర్‌లో దక్షిణ ద్వీపకల్పంలో వర్షాల పరిస్థితి బలహీనంగానే ఉండే అవకాశం
- ఏపీలో 45 శాతం, కేరళలో 24 శాతం వర్షపాతం లోటు
- తెలంగాణలో 8 నుంచి 10 వరకు అక్కడక్కడా వర్షాలు



# అమరావతికి భారీ పెట్టుబడుల వెల్లువ

-మొదటిపేజీ తరువాయి

ప్రతిపాదనలను రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక కమిటీ (ఎస్ఐపీసీ) పరిశీలించింది. వాటి ద్వారా 15,816 మందికి ఉపాధి కల్పించనున్నట్లు సంస్థలు పేర్కొన్నాయి. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ అధ్యక్షతన ఎస్ఐపీసీ సోమవారం సమావేశమై పెట్టుబడుల ప్రతిపాదనలపై చర్చించింది. వాటిని రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) ఆమోదం కోసం పంపాలని నిర్ణయించింది.

ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ కింద శ్రీసత్యసాయి జిల్లా మడకశిరలో రూ.3,078 కోట్లతో 675 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటుకు ఎం.వెంకటరావు ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతిపాదన. 1,300 మందికి ఉపాధి కల్పిస్తామని వెల్లడి. ప్రాజెక్టు ఏర్పాటుకు 3,037 ఎకరాలు కేటాయించాలని కోరిన సంస్థ.

వైఎస్సార్ కడప జిల్లాలో సింహాద్రిపురం మండలంలో రూ.950 కోట్లతో 118.80 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటుకు క్లీన్ రెన్యువబుల్ ఎనర్జీ హైబ్రిడ్ సిక్స్ ప్రై.లి. ప్రతిపాదన. 800 ఎకరాలు అవసరమని వినతి.

కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలంలో రూ.980 కోట్ల పెట్టుబడితో 100 మెగావాట్ల సౌర, పవన హైబ్రిడ్ విద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటు చేస్తామన్న రిసాల్వెన్ టూ ఎనర్జీ ప్రై.లి ప్రత్యక్షంగా, పరోక్షంగా 250 మందికి ఉపాధి కల్పిస్తామని 470 ఎకరాలు కేటాయించాలని ప్రతిపాదన.

రూ.254 కోట్ల పెట్టుబడితో 350 మందికి ఉపాధినిచ్చేలా ఫుడ్‌ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులకు శ్రీ వసుధ ఫుడ్స్ ప్రై.లి. ప్రతిపాదన.

ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లాలో రూ.222.63 కోట్ల పెట్టుబడితో 300 మందికి ఉపాధి కల్పించేలా ఎగ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు వైభవ లక్ష్మి ఎంటర్‌ప్రైజెస్ ప్రై.లి. ప్రతిపాదన.



చిత్తూరు జిల్లా కుప్పంలో రూ.989 కోట్లతో అగ్రి ఫుడ్ ఇన్నోవేషన్ జోన్ రెండు దశల్లో ఏర్పాటుకు రెడ్‌బెర్రీ ఫుడ్ లాజిస్టిక్స్ ప్రై.లి. ప్రతిపాదన. 450 మందికి ఉపాధి కల్పిస్తామని వెల్లడి. 200 ఎకరాల్లో ఫుల్లీ ఇంటిగ్రేటెడ్ ఆగ్రో ఇండస్ట్రియల్ మెటా–ఫ్యాక్టరీ ఏర్పాటుకు ప్రతిపాదన.

చిత్తూరు జిల్లాలో రూ.1,388.14 కోట్ల పెట్టుబడితో మల్టీ కమోడిటీ ప్రాసెసింగ్ యూనిట్ల కోసం ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్కు ఏర్పాటు చేస్తామన్న రవోక్స్ అగ్రిటెక్ ఇండియా ప్రై.లి. 1,000 మందికి ఉపాధి కల్పిస్తామని.. ఇందుకోసం బైరెడ్డిపల్లి మండలంలో 40.50 ఎకరాలు అవసరమని ప్రతిపాదన.

పల్నాడు జిల్లా దాచేపల్లి మండలంలో రూ.3 వేల కోట్ల పెట్టుబడితో, 2వేల మందికి ఉపాధినిచ్చేలా సిమెంట్ తయారీ యూనిట్ ఏర్పాటు చేస్తామన్న మై హోం ఇండస్ట్రీస్ ప్రై.లి.

# ఫించన్ల పండుగకు బృహత్తర అడుగు

**ఒంగోలు :** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి మరో బృహత్తర అడుగు వేసింది. ఇప్పటికే ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా దేశంలోనే అత్యధికంగా 62 లక్షల మందికి ప్రతి నెలా ఒకటో తేదీనే సామాజిక భద్రత పింఛన్లు అందిస్తూ పేదల పండుగ ను నిర్వహిస్తున్న ప్రభుత్వం, తాజాగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకాన్ని విస్తరించాలని నిర్ణయించింది. సాంకేతిక , ఇతర కారణాల వల్ల ఇప్పటివరకు పింఛను అందుకోలేకపోయిన పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు , ఇతర వృత్తుల వారికోసం సెప్టెంబర్ 7 నుంచి 16వ తేదీ వరకు కొత్త దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కేంద్రాల్లో అందుబాటులో ఉండే నిర్దేశిత ఫారాల ద్వారా అర్హులందరూ తమ పత్రాలను సమర్పించవచ్చని అధికార యంత్రాంగం వెల్లడించింది.అర్హుల ఎంపికలో ఎలాంటి జాప్యానికి, అవకతవకలకు తావులేకుండా ప్రభుత్వం అత్యంత పారదర్శకమైన, స్పష్టమైన సమయ పట్టికను ఖరారు చేసింది. సెప్టెంబర్ 7?16 మధ్య ఈ–కేవైసీ, ఆన్‌లైన్ నమోదు పూర్తయ్యాక, సెప్టెంబర్ 17?21 వరకు సాధారణ అర్హత పరిశీలన చేపడతారు. అనంతరం సెప్టెంబర్ 22?24 తేదీలలో భౌతిక , శాఖాపరమైన క్షేత్రస్థాయి ధృవీకరణ పూర్తి చేసి, సెప్టెంబర్ 25?26 తేదీల్లో సెర్ప్ ద్వారా బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వ ఆమోదానికి పంపుతారు. ఈ ప్రక్రియ ముగిశాక అర్హులైన అందరికీ దశలవారీగా కొత్త పింఛన్లను మంజూరు చేయనున్నారు. వివిధ కేటగిరీలకు అవసరమైన ఆధార్, రైస్ కార్డ్, సదరమ్ , ఆయా సంబంధిత శాఖల ధృవపత్రాలను జతచేసి అక్నాలెడ్జ్‌మెంట్ పొందే సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చారు.ప్రస్తుతం ప్రతి నెలా రూ.2,694 కోట్ల వ్యయంతో జనాభాలో 12.88 శాతం మందికి నెలకు రూ.4,000 నుంచి గరిష్టంగా రూ.15,000 వరకు భరోసా అందిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి 2026 సెప్టెంబర్ 1 వరకు కేవలం పింఛన్ల కోసమే ఏకంగా రూ.73,508 కోట్లు ఖర్చు చేయడం, సంక్షేమం పట్ల ప్రభుత్వానికున్న చిత్తశుద్ధికి నిదర్శనంగా నిలుస్తోంది. వృద్ధులు, దివ్యాంగులతో పాటు చేనేత, మత్స్యకార, కల్లుగీత కార్మికులు, ట్రాన్స్‌జెండర్లు, ఒంటరి మహిళలు సహా దాదాపు 28 రకాల ప్రత్యేక కేటగిరీలకు పింఛన్లు ఇస్తూ ఆర్థిక వెసులుబాటు కల్పిస్తున్నారు.గతంలో పింఛను పొందాలంటే సచివాలయాల చుట్టూ తిరగాల్సి రావడం, ఊహాజనిత కారణాలతో కోతలు విధించడం వంటి పరిణామాలు ఉండేవి. అయితే, ప్రస్తుత ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా, అర్హతే ప్రమాణంగా ముందుకు సాగుతోంది. కొత్త దరఖాస్తుల స్వీకరణ ద్వారా క్షేత్రస్థాయిలో అసలైన నిరుపేదలకు, బాధితులకు 100 శాతం సామాజిక భద్రత కల్పించడమే లక్ష్యంగా పెట్టుకుంది.




### సర్కార్ శుభవార్త

కొత్త ఫించన్ల కోసం ఎదురుచూస్తున్న వారికి ఏపీ సర్కార్ శుభవార్త చెప్పింది. ఎన్టీఆర్ భరోసా పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు ఫించన్లు అందించేందు సిద్ధమైంది. ఈమేరకు ప్రభుత్వం కొన్ని మార్గదర్శకాలను ప్రకటించింది. నేటి నుంచి వారం రోజుల పాటు గ్రామ వార్డు, సచివాలయాల్లో కొత్త పింఛన్ల కోసం దరఖాస్తులను తీసుకోనుంది. మీ ఈ ఫించన్ ఎవరికి వస్తుంది. దీనికి అర్హులు ఎవరి, ఎలా దరఖాస్తు చేసుకోవాలి, దరఖాస్తు చేయడానికి ఏం ఏం పత్రాలు కావాలో ఇక్కడ తెలుసుకుందాం.కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు కూటమి ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. నేటి నుంచి వారం రోజుల పాటు కొత్త పింఛన్ల కోసం దరఖాస్తులు తీసుకుంటున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. గత ప్రభుత్వంలో జారీ చేసిన జీవో 174 ప్రకారమే లబ్ధిదారుల అర్హతను గుర్తించనున్నట్టు ప్రభుత్వం తెలిపింది. లబ్ధిదారుల నుంచి వచ్చిన దరఖాస్తున్నలు పూర్తిగా పరిశీలించి అర్హులైన వారికి కేటగిరీల వారీగా ఫించన్లు పంపిణీ చేయనున్నట్టు తెలిపింది. ఈ దరఖాస్తు ప్రక్రియను నేటి నుంచి స్టార్ట్ చేసి 20 రోజుల్లో పూర్తి చేయనున్నారు. ఆ తర్వాత అర్హులైన వారికి వచ్చే నెల ఒకటి నుంచి ఫించన్లు అందించనున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామ, వార్డు సచివాలయాల్లో ఈ దరఖాస్తు ప్రక్రియ కొనసాగనున్నట్టు అధికారులు తెలిపారు. అలాగే ఔఊాచి వెబ్‌సైట్, ఎన్టీఆర్ భరోసా పింఛను పథకం అధికారిక వెబ్‌సైట్ ద్వారా కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు తమ దరఖాస్తు పత్రాన్ని సచివాలయాల్లోని డిజిటల్ అసిస్టెంట్, వార్డు ఎడ్యుకేషన్, డేటా ప్రాసెసింగ్ కార్యదర్శికి ఇవ్వాలి.. అతను మీ అప్లికేసన్‌లో అన్‌లైన్‌లో ఎంట్రీ చేసి తర్వాత మీరు మళ్లీ ఓ రసీదు ఇస్తారు. తర్వాత మీ అప్లికేషన్లోని వివరాలను ఈకేవైసీ డేటాతో మ్యాచ్ అయితే మీ అప్లికేషన్ తర్వాత దశకు వెళ్తోంది. అలేదంటే మీ దరఖాస్తున్న ఉన్న సమస్యను తెలియజేసి సరైన డాక్యుమెంట్స్‌ను మళ్లీ సబ్‌మిట్ చేయాలని చెప్తారు.

మీరు ఫించన్‌ను అప్ల చేయాలంటే కావాల్సిన పత్రాలు

ఆధార్, రేషన్ కార్డు, ఇన్‌కమ్ సర్టిఫికెట్

వితంతు ఫించన్ కోసమైతే.. లబ్ధిదారు భర్త డెత్ సర్టిఫికెట్, భర్త ఆధార్ కార్డు ఉండాలి

ఒంటరి మహిళ పింఛను కోసమైతే పెళ్లైన వారికి కోర్టు జారీ చేసి విడాకుల పత్రం ఉండాలి,

పెళ్లికాని వారికి మ్యారేజ్ అవ్వనట్టు ఓఖీూ జారీ చేసిన ధ్రువీకరణ పత్రం కావాలి.

దివ్యాంగుల పింఛను కోసం అయితే.. 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్న సదరమ్ సర్టిఫికెట్ కావాలి.

హిజ్రాల పింఛన్ కోసం జిల్లా మెడికల్ బోర్డు జారీ చేసిన ధ్రువీకరణ పత్రం అవసరం

# రెండేళ్ల పాలనకు రెఫరెండమేనా

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహాలు శరవేగంగా సాగుతుండటంతో, ఈ ఎన్నికల ఫలితాలు కూటమి ప్రభుత్వం సాధించిన రెండేళ్ల పాలనకు రెఫరెండం అవుతాయా అనే చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది. సర్వే ఏజెన్సీలు ఇచ్చే ప్రైవేటు సర్వేలు, ఒపీనియన్ పోల్స్ ఎన్ని వచ్చినా.. గ్రామ , నగర స్థాయిలో ఓటర్లు నేరుగా తమ ఓటు హక్కును వినియోగించుకునే ఈ ఎన్నికలే అసలైన ప్రజాభిప్రాయానికి నిలువెత్తు అద్దమని నమ్మడంలో సందేహం లేదు. అయితే, ఈ ఎన్నికలను బహిరంగంగా రెఫరెండం గా అంగీకరించేందుకు రాజకీయ పార్టీలు, ముఖ్యంగా అధికార పక్షం ముందుకు వస్తుందా లేదా అనేది అసలైన ప్రశ్న.సాధారణంగా ఏ రాష్ట్రంలోనైనా అధికారంలో ఉన్న పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికలను తమ ప్రభుత్వ పాలనపై రెఫరెండం అని అధికారికంగా ప్రకటించడానికి ఇష్టపడవు. స్థానిక ఎన్నికల్లో కేవలం రాష్ట్రస్థాయి విధానాలు లేదా సంక్షేమ పథకాలే కాకుండా, స్థానిక అభ్యర్థి ఇమేజ్, కుల సమీకరణాలు, వ్యక్తిగత సంబంధాలు, ధనప్రవాహం వంటి అనేక హైపర్–లోకల్ అంశాలు ప్రభావం చూపుతాయి. ప్రభుత్వంపై ఎంత పాజిటివ్ వేవ్ ఉన్నప్పటికీ, స్థానికంగా ఎంపీటీసీ, సర్పంచ్ , కార్పొరేటర్ అభ్యర్థులపై ఉండే అసంతృప్తి వల్ల కూడా కొన్ని స్థానాలు చేజారే ప్రమాదం ఉంటుంది. అందుకే, అధికార కూటమి ఈ ఎన్నికల్లో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేసినప్పటికీ, దీనికి రెఫరెండం ముద్ర వేసి అనవసర రాజకీయ ప్రమాదాన్ని కొనితెచ్చుకోదు.మరోవైపు, ప్రైవేటు సర్వేల ను పక్కన పెడితే.. స్థానిక పోరులో వచ్చే ఫలితాలే అసలైన గ్రౌండ్ రియాలిటీని సూచిస్తాయి. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన సంచలనాత్మక తీర్పు తర్వాత, కూటమి అమలు చేస్తున్న సూపర్ సిక్స్ హామీలు, పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాలు , అమరావతి అభివృద్ధి వంటి పరిణామాలు ప్రజల్లో ఎంతవరకు సానుకూలతను నింపాయో ఈ ఎన్నికల ద్వారా స్పష్టమవుతుంది. గ్రామీణ ,పట్టణ ఓటర్లు కూటమి పాలన పట్ల సంతృప్తిగా ఉన్నారా లేదా అనేది బ్యాలెట్ బాక్సుల ద్వారా నిరూపితమవుతుంది. ఇక ప్రతిపక్ష వైఎస్ఆర్‌సీపీ ఈ రెఫరెండం వాదనను ఒక రాజకీయ ఆయుధంగా మార్చుకోవడానికి ప్రయత్నిస్తోంది. కూటమి ప్రభుత్వ వైఫల్యాలకు, హామీల నెరవేర్పులో జరుగుతున్న జాప్యానికి ఈ ఎన్నికలే కొలమానం అని ప్రచారం చేయడం ద్వారా ఓటర్లను తమవైపు తిప్పుకోవచ్చని భావిస్తోంది. అయితే, జగన్ పార్టీ నిజంగా ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని, అధికార పార్టీకి కౌంటర్ ఇవ్వాలంటే కేవలం విమర్శలకే పరిమితం కాకుండా, ప్రతీ స్థానంలోనూ గట్టి పోటీని ఇచ్చి ఓటర్లలో నమ్మకాన్ని పునరుద్ధరించాల్సి ఉంటుంది. ఇక అధికారంలో ఉన్న టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి పరంగా చూస్తే, ఈ ఎన్నికలు కేవలం గెలుపోటములకే పరిమితం కాకుండా, మిత్రపక్షాల మధ్య సమన్వయం ఎంతవరకు బలపడిందో తేల్చే వేదికగా మారనున్నాయి. క్షేత్రస్థాయిలో వార్డులు, పంచాయతీల స్థాయిలో టిక్కెట్ల కేటాయింపులో పార్టీల మధ్య ఘర్షణలు రాకుండా చూసుకోవడం కూటమి పెద్దలకు సవాలుగా మారనుంది.కూటమి నేతలు స్వేచ్ఛగా, పారదర్శకంగా ఎన్నికలు జరిపి భారీ విజయాన్ని సాధిస్తే, అది వైఎస్ఆర్‌సీపీ నైతిక ధైర్యాన్ని దెబ్బతీయడమే కాకుండా, కూటమి పాలనకు ప్రజల ఆమోదముద్ర పడినట్లే అవుతుంది. సాంకేతికంగా లేదా అధికారికంగా ఏ పార్టీ కూడా ఈ స్థానిక పోరును పాలనా రెఫరెండం అని ఒప్పుకోకపోయినా, రాజకీయ విశ్లేషకుల దృష్టిలో మరియు ప్రజల ఆలోచనల్లో ఇది కచ్చితంగా కూటమి ప్రభుత్వ పనితీరుకు వేసే గ్రేడింగ్ మార్కులే. ఈ ఎన్నికల ఫలితాలు రాబోయే 2029 సార్వత్రిక ఎన్నికలకు స్పష్టమైన పొలిటికల్ రోడ్‌మ్యాప్‌ను, మూడ్‌ను నిర్దేశిస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు

## ఉత్తరాంధ్రలో వైఎస్సార్సీపీకి బిగ్‌షాక్

-మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో అనుచరులతో కలిసి పసుపు కండువా కప్పుకొన్నారు. శ్రీను కుమార్తె సిరి సహస్ర, ఆమె అనుచరులు కూడా తెలుగుదేశం పార్టీ చేరారు. పార్టీలో చిన్న శ్రీను చేరిక కార్యక్రమానికి మంత్రులు అనిత, కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యేలు కళా వెంకట్రావు, కొండ్రు మురళి, కోళ్ల లలితకుమారి తదితరులు హాజరయ్యారు.

అనంతరం చిన్న శ్రీను మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని ఆ అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకు టీడీపీలో చేరానని తెలిపారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ నాయకత్వం బలోపేతం కావాలని ఆకాక్షించారు. తనను టీడీపీలోకి ఆహ్వానించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. వైఎస్సార్సీపీ నుంచి టీడీపీలోకి వచ్చేవారు ఇంకా చాలామంది ఉన్నారని చిన్న శ్రీను వ్యాఖ్యానించారు.

చిన్న శ్రీను రాజీనామాకు వ్యక్తిగత కారణాలే కారణమని ఆయన పైకి చెప్తున్నప్పటికీ, అసలు కారణం పార్టీ అంతర్గత పోరు, కుటుంబ విభేదాలేనని జిల్లా రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. గత కొంతకాలంగా మాజీ మంత్రి బొత్స సత్యనారాయణకు, చిన్న శ్రీనుకు మధ్య తీవ్ర స్థాయిలో 'కోల్డ్ వార్ ' నడుస్తోందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. జిల్లాలో వైఎస్సార్సీపీ బలోపేతానికి, కేడర్‌ను నడిపించడంలో చిన్న శ్రీను కీలక పాత్ర పోషించారు.

అయితే గత కొంతకాలంగా పార్టీ కార్యకలాపాల్లో చిన్న శ్రీను ప్రాధాన్యతను తగ్గించేందుకు బొత్స వర్గం ప్రయత్నాలు చేస్తోందనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ముఖ్యంగా భీమిలి నియోజకవర్గ బాధ్యతలతో పాటు జిల్లా రాజకీయాల్లో చిన్న శ్రీను స్వతంత్రంగా వ్యవహరించడం బొత్సకు నచ్చలేదని, ఈ క్రమంలోనే ఇద్దరి మధ్య తీవ్ర ఆధిపత్య పోరు నెలకొందని ప్రచారం సాగుతోంది. ప్రాధాన్యం తగ్గించే కుట్రలు సహించలేకే చిన్న శ్రీను వైఎస్సార్సీపీని వీడారని ఆయన అనుచర వర్గం స్పష్టం చేస్తోంది. చిన్న శ్రీను రాజీనామా ఉమ్మడి విజయనగరం జిల్లా వైసీపీ శ్రేణుల్లో తీవ్ర కలకలం రేపింది.

## అభివృద్ధితో ఓటు బ్యాంక్‌ను పెంచుకుందాం

-మొదటిపేజీ తరువాయి

అన్ని ప్రాజెక్టులు పూర్తయితే 1250 నుంచి 1400 టీఎంసీల నీరు నిల్వ చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. గూగుల్ వంటి డేటా సెంటర్లతో లక్షల మందికి ఉపాధి, ఉద్యోగాలు వస్తాయని, నీటి లభ్యత సమస్యే కాదని చంద్రబాబు స్పష్టం చేశారు.

'గొడ్డలి పార్టీ ఫేక్ ప్రచారాలను టీం స్పిరిట్‌తో ఆధార సహితంగా తిప్పికొట్టాలి. కుప్పం వెళ్లి టీచర్లను బెదిరించే స్థాయికి వైఎస్సార్సీపీ అనుకూల మీడియా దిగజారింది. ఇలా బరితెగించేవారిని ఉపేక్షించబోమని హెచ్చరించారు. జెన్‌జీ ఆలోచనలను పరిగణనలోకి తీసుకుంటూ రియల్‌టైమ్ నిర్ణయాలతో ముందుకెళ్లాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా సక్సెస్ స్టోరీలు సృష్టించి ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని' చంద్రబాబు సూచించారు.

ఉచిత ఇసుక విధానంపై కూడా సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలిచ్చారు. ప్రజలకు ఉచితంగా ఇసుక అందించేందుకు ప్రభఉత్వం ఏడాదికి రూ.1000 కోట్ల ఆదాయాన్ని వదులుకుంటోందని చెప్పారు. ఇతర రాష్ట్రాలకు ఇసుక అక్రమ తరలింపును అడ్డుకోవాలని ప్రతి ఇసుక రీచ్‌లో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. మద్యం విక్రయాల్లో ఎమ్మార్పీ కంటే ఒక్క రూపాయి అదనంగా వసూలు చేసినా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నియోజకవర్గాల్లో దీర్ఘకాలిక సమస్యలను సుమోటోగా పరిష్కరిస్తే ఎమ్మెల్యేలకు మంచి బ్రాండ్ వస్తుందన్నారు.

ఎల్‌నినో దెబ్బకు రాష్ట్రంలో నీటి సంక్షోభం ముంచుకొస్తోందని, అప్రమత్తంగా ఉండి పరిస్థితిని సమర్థంగా ఎదుర్కోవాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. 54 శాతం వర్షపాత లోటు నమోదైన వేళ, రిజర్వాయర్లలో నీటి నిల్వలు 737 నుంచి 530 టీఎంసీలకు పడిపోవడం, భూగర్భ జలాలు తగ్గిపోవడం వల్ల రాబోయే రోజుల్లో మరిన్ని సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు.

"జెన్?జీ ఆలోచనలు పరిగణనలోకి తీసుకుని, నిర్ణయాలు తీసుకోవాలి. రియల్‌టైమ్ నిర్ణయాలతో దూకుడుగా జెన్?జీ ఉంది. ఉచిత ఇసుక. ఇతర రాష్ట్రాలకు వెళ్తే అడ్డుకోవాలి. ఏటా రూ.వెయ్యి కోట్ల ఆదాయం వదులుకుని ఉచిత ఇసుక ఇస్తున్నాం. స్థానిక ఎన్నికల్లో అన్ని స్థానాల్లోనూ మనమే గెలవాలి. సర్, రిజర్వేషన్లపై కొంతమంది కోర్టులకు వెళ్లారు. మేయర్లు, ఛైర్మన్లను ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ఎన్నుకోవాలని నిర్ణయించాం. ఎలాంటి అవకతవకలు లేకుండా చూడాలనే ఈ ప్రక్రియ చేపట్టాం."– చంద్రబాబు, ముఖ్యమంత్రి

## 13 రంగాలతో ఇండస్ట్రియల్ కారిడార్లు

-మొదటిపేజీ తరువాయి

తాడికొండ, తుళ్లూరు, అమరావతి మండలాల్లో గ్రామసభలు పూర్తి చేసి, చురుగ్గా భూములను సమీకరిస్తోంది. రాజధాని ప్రాంతంలో తూర్పు, పడమర, ఉత్తర, దక్షిణ ప్రాంతాలను కలుపుతూ మొత్తం 26 గ్రిడ్ రోడ్లను నిర్మిస్తున్నారు. ఈ రోడ్లను నేరుగా ఐఆర్ఆర్‌తో అనుసంధానం చేయనున్నారు. ఫలితంగా ఐఆర్ఆర్ నుంచి రాజధానిలో ఎక్కడికైనా సులభంగా రాకపోకలు సాగించే వీలు కలుగుతుంది.

### పర్యావరణ పరిరక్షణ

ఐఆర్ఆర్, ఓఆర్ఆర్ మధ్యలో టౌన్‌షిప్‌లు, అభివృద్ధి కారిడార్లు ఏర్పాటు చేయనున్నారు. అదే సమయంలో పర్యావరణ పరిరక్షణకు సైతం సీఆర్డీఏ పెద్దపీట వేస్తోంది. ఈ మేరకు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.

ఐఆర్ఆర్, ఓఆర్ఆర్ మధ్య ఉన్న సారవంతమైన వ్యవసాయ భూములను రక్షిత ప్రాంతాలుగా గుర్తిస్తారు. చట్టబద్ధంగా వాటిని పట్టణీకరణ నుంచి కాపాడతారు.

తెనాలి, గుడివాడ ప్రాంతాల్లో భారీ లాజిస్టిక్ కేంద్రాలను ఏర్పాటు చేస్తారు.

మురుగు నీటి శుద్ధి, మంచినీటి శుద్ధి ప్లాంట్ల కోసం ప్రత్యేకంగా స్థలాలు కేటాయిస్తారు.

నదులు, ఉప నదులు, కొండలను రక్షిత ప్రాంతాలుగా గుర్తించి ప్రత్యేక జోన్‌లుగా ప్రకటిస్తారు.

రాజధాని పరిధిలోని సాంస్కృతిక, వారసత్వ ప్రదేశాలను స్మారక చిహ్నాలుగా పరిరక్షిస్తారు.

ప్రభుత్వం ఈ ప్రణాళికలను ఆమోదించిన వెంటనే తదుపరి ప్రక్రియ ప్రారంభమవుతుంది.

13 రంగాలతో ఇండస్ట్రియల్ కారిడార్లు : ఐఆర్ఆర్‌కు భూసమీకరణ కొలిక్కి వస్తుండటంతో, ఆ మార్గం వెంట చేపట్టాల్సిన అభివృద్ధి ప్రణాళికలపై సీఆర్డీఏ ప్రధానంగా దృష్టి సారించింది. మాస్టర్ ప్లాన్ ఆధారంగా, స్థానిక వనరులను వినియోగించుకుంటూ కారిడార్లను డిజైన్ చేస్తోంది. జాతీయ రహదారులతో ఐఆర్ఆర్ అనుసంధానమయ్యే ప్రాంతాలు ఇందులో కీలకం కానున్నాయి. మొత్తం 13 రంగాలకు చెందిన పరిశ్రమలతో అభివృద్ధి కారిడార్లను ఏర్పాటు చేయనున్నారు. ఆహార శుద్ధి (ఫుడ్ ప్రాసెసింగ్), టెక్స్‌టైల్స్, నాన్ మెటాలిక్ మినరల్స్, ఆటోమొబైల్, రబ్బర్ అండ్ ప్లాస్టిక్, ఫార్మా, ఎలక్ట్రానిక్స్, ఫ్యాబ్రికేటెడ్ మెటల్స్, పర్యాటకం, ఏరోస్పేస్, లాజిస్టిక్స్, ఐటీ, ఆక్వాకల్చర్ రంగాల పరిశ్రమలను ఇక్కడ భారీగా ప్రోత్సహించనున్నారు.

## స్టీల్ ప్లాంట్ ఆస్తులు వేలం

**విశాఖపట్టణం :** విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ మిగులు భూముల్ని మరోసారి వేలం నిర్వహించబోతున్నారు. విశాఖపట్నంలోని హెచ్‌బీ కాలనీ, గాజువాక ఆటోనగర్ ప్రాంతం ఉన్న 459 ప్లాట్ల విక్రయానికి ఎన్ఎల్ఎంసీ (నేషనల్ ల్యాండ్ మానిటైజేషన్ కార్పొరేషన్) రూ.858.68 కోట్ల రిజర్వ్ ధరతో ఈ?ఆక్షన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. నిధుల సమీకరణ, అసెట్ మానిటైజేషన్‌లో భాగంగా వేలంపాటకు సిద్ధమైనట్లు పేర్కొన్నారు. విశాఖపట్నంలోని సీతమ్మధార పరిధిలో ఉన్న హెచ్‌బీ కాలనీలో 456 ప్లాట్లు 87,949.77 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్నాయి.. వాటిని రూ.838.93 కోట్ల రిజర్వ్ ధరతో వేలానికి సిద్ధమయ్యారు. అలాగే గాజువాక ఆటోనగర్‌లోని బ్లాక్? 2లో 2,728 చదరపు గజాలలో, మూడు బ్లాక్?3లోని 2894.44 చదరపు గజాల్లో ఉన్న రూ.19.75 కోట్లు విలువైన ప్లాట్లను వేలం వేయనున్నారు.ఈ ఏడాది అక్టోబర్ 12వతేదీన ఉదయం 11 గంటల నుంచి 243 ప్లాట్లకు.. 16వతేదీన ఉదయం 11 గంటల నుంచి 216 ప్లాట్లకు వేలం నిర్వహించనున్నారు. అక్టోబర్ 12న 243 ప్లాట్లకు సంబంధించి వేలంలో పాల్గొనేవారు అక్టోబర్ 8 సాయంత్రం 5 గంటలలోపు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అధికారులు సూచించారు. అక్టోబర్ 16న 216 ప్లాట్లకు సంబంధించి వేలంలో పాల్గొనేవారు అక్టోబర్ 14 సాయంత్రం 5 గంటలలోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఒకవేళ ఎవరైనా ఈ ప్లాట్లను చూడాలనుకుంటే కేవీ సుబ్బరాజు, 9849091798.. ఎం ఆంజనేయులు, 9989898999 నంబర్లలో సంప్రదించాలని అధికారులు సూచిస్తున్నారు.35 ఏళ్ల క్రితం విశాఖపట్నం స్టీల్‌ప్లాంటు




KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా అన్నమయ్య జిల్లా : సంపుటి : 250 బుధవారం 09 సెప్టెంబర్ 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar


# నైపుణ్యానికి ఉద్యోగం.. ప్రతిభకు అవకాశం..
# ధర్మవరంలో మెగా జాబ్ మేళా ఘన విజయం

ధర్మవరం, కదిలించే వార్త, సెప్టెంబర్ 08:--

















- మెగా జాబ్ మేళాకు భారీగా తరలి వచ్చిన నిరుద్యోగ యువత
- ధర్మవరంలో 135 కంపెనీలతో మెగా జాబ్ మేళా
- 1,146 మందికి పైగా ఉద్యోగాలు
- ధర్మవరంలో ఉద్యోగాల జాతర.. 1,146 మందికి పైగా యువతకు కొలువులు
- యువత భవిష్యత్తుకు తొలి మెట్టు ఉద్యోగం.. వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకుని జీవితంలో ఎదగాలి -- మంత్రి సత్యకుమార్ యాదవ్
- జాబ్ మేళా ఒక్కరోజు కార్యక్రమం కాదు.. ధర్మవరం యువతకు ఉద్యోగాలు కల్పించే నిరంతం ప్రక్రియ -- సత్యకుమార్ యాదవ్
- ఉద్యోగం కోసం నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేదు.. కంపెనీలనే ధర్మవరానికి తీసుకొస్తాం మంత్రి సత్యకుమార్ యాదవ్
- ధర్మవరం యువతకు ఉపాధి అవకాశాల గమ్యస్థానంగా సత్యసాయి జిల్లా -- జి. సతీష్ రెడ్డి
- రాబోయే రోజుల్లో సత్యసాయి జిల్లాలో వేలాది ఉద్యోగ అవకాశాలు -- జి. సతీష్ రెడ్డి
- నైపుణ్యంతో సిద్ధమైతే జిల్లాలోనే వేలాది ఉద్యోగ అవకాశాలు -- కలెక్టర్ శ్యాంప్రసాద్
- నైపుణ్యం, ప్రతిభ ఉంటే ఉద్యోగం ఖాయం.. యువతకు -- కలెక్టర్ శ్యాంప్రసాద్

ధర్మవరం పట్టణంలోని సిఎన్బీ ఫంక్షన్ హాల్‌లో సంస్కృతి సేవా సమితి సహకారంతో, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాకు నిరుద్యోగ యువత భారీగా తరలివచ్చారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్, మాజీ డీఆర్‌డీఓ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గౌరవ సలహాదారు జి. సతీష్ రెడ్డి, సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, పారిశ్రామిక సంస్థల ప్రతినిధులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి జాబ్ మేళాను ప్రారంభించారు. ఈ జాబ్ మేళాలో 135 ప్రతిష్టాత్మక కంపెనీలు పాల్గొని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలను అందుబాటులోకి తీసుకురాగా, నియోజకవర్గంతో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వచ్చిన 4,100 మంది యువతలో 1,146 మందికి పైగా ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ... ధర్మవరం నియోజకవర్గంలో యువతకు విద్య, నైపుణ్యం, ఉద్యోగ అవకాశాలను అందించాలన్న సంకల్పంతో ఈ మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం యువత చదువుకోవడానికి అవసరమైన విద్యా సంస్థలు, ఆయుర్వేద మెడికల్ కాలేజీ, ఇతర విద్యా అవకాశాలతో పాటు చదువుకున్న యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. గతంలో మెగా జాబ్ మేళాతో పాటు చిన్న స్థాయిలో అనేక జాబ్ మేళాలను నిర్వహించి యువతకు ఉద్యోగాలు కల్పించామని, ప్రస్తుతం నిర్వహిస్తున్నది రెండో మెగా జాబ్ మేళా అని వివరించారు. గతంలో 2025 జనవరి 9న నిర్వహించిన మెగా జాబ్ మేళాలో 102 కంపెనీలు పాల్గొనగా, 5,200 మంది అభ్యర్థులు హాజరై 2,400 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు మంత్రి గుర్తుచేశారు. ఈసారి మరింత పెద్ద స్థాయిలో జాబ్ మేళా నిర్వహించాలన్న ఉద్దేశంతో స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, జిల్లా అధికార యంత్రాంగం, సంస్కృతి సేవా సమితి, పారిశ్రామిక సంస్థల సహకారంతో విస్తృత ఏర్పాట్లు చేశామని తెలిపారు. టీసీఎస్, యాక్సెంచర్, క్యాప్‌జెమినీ, హెచ్‌సీఎల్, ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, కియా ఇండియా, టాటా మోటార్స్, ఫాక్స్‌కాన్, హ్యుందాయ్ మొబిస్, అరబిందో ఫార్మా, హెటిరో, అపోలో ఫార్మసీస్, డీమార్ట్ తదితర ప్రతిష్టాత్మక సంస్థలు జాబ్ మేళాలో పాల్గొనడం ధర్మవరం యువతకు లభించిన గొప్ప అవకాశమని మంత్రి తెలిపారు. ఐటీ, ఐటీ ఎనేబుల్డ్ సర్వీసెస్, ఫార్మా, ఆటోమొబైల్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, బ్యాంకింగ్, ఫైనాన్స్ తదితర రంగాలకు చెందిన సంస్థలను ఒకే వేదికపైకి తీసుకురావడం ద్వారా యువత హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి నగరాలకు వెళ్లకుండా తమ సొంత ప్రాంతంలోనే ఉద్యోగ అవకాశాలను పొందేలా చేయడమే లక్ష్యమని చెప్పారు. "ఉద్యోగం అంటే కేవలం జీతం కాదు.. అది మన భవిష్యత్తుకు తొలి మెట్టు" అని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. తన జీవితంలోని వివిధ దశల్లో చిన్నచిన్న ఉద్యోగాలు, పనుల ద్వారా ఎన్నో నైపుణ్యాలను నేర్చుకున్న విషయాన్ని యువతకు ఉదాహరణగా వివరించారు. పదో తరగతి తర్వాత ప్రింటింగ్ ప్రెస్‌లో ప్రూఫ్ రీడింగ్ చేయడం ద్వారా తెలుగు భాషపై పట్టు, ఇంటర్మీడియట్ తర్వాత చార్టర్డ్ అకౌంటెంట్ వద్ద పనిచేయడం ద్వారా ఫైనాన్స్, స్టాక్ మార్కెట్‌పై అవగాహన, పాలిటెక్నిక్ తర్వాత బెంగళూరులో సర్వీస్ ఇంజనీర్‌గా పనిచేయడం ద్వారా సాంకేతిక నైపుణ్యం సంపాదించానని తెలిపారు. "ఒక్కసారిగా పెద్ద స్థాయికి వెళ్లలేం.. ఒక్కో మెట్టు ఎక్కుతూ ముందుకు సాగాలి. వచ్చిన ప్రతి ఉద్యోగం మనకు ఏదో ఒకటి నేర్పుతుంది" అని యువతకు సూచించారు. ఉద్యోగం వచ్చిన వెంటనే నచ్చలేదని వదిలేయకుండా కనీసం కొంతకాలం అనుభవం సంపాదించాలని, సంస్థలోనే ఎదగడానికి ప్రయత్నించాలని మంత్రి కోరారు. ఖాళీ సమయాన్ని సోషల్ మీడియా, రీల్స్‌తో వృథా చేయకుండా భవిష్యత్తు కోసం వినియోగించుకోవాలని సూచించారు. నైపుణ్య శిక్షణతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, టెక్నికల్ స్కిల్స్ పెంచుకోవాలని, ఉద్యోగం కోసం అవసరమైతే సొంత ఊరు దాటి ఇతర ప్రాంతాలకు వెళ్లడానికి కూడా యువత సిద్ధంగా ఉండాలని అన్నారు.



ధర్మవరం, సత్యసాయి జిల్లా భవిష్యత్తులో పారిశ్రామికంగా వేగంగా అభివృద్ధి చెందబోతున్న ప్రాంతమని మంత్రి తెలిపారు. జిల్లాలో రక్షణ, ఏరోస్పేస్, ఆటోమొబైల్, టెక్స్‌టైల్, ఫార్మా తదితర రంగాల్లో భారీ పెట్టుబడులు వస్తున్నాయని, రాబోయే రోజుల్లో యువతకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. సత్యసాయి జిల్లాలో ఏర్పాటు కానున్న పారిశ్రామిక పార్కులు, రక్షణ రంగ పరిశ్రమలు, పుట్టపర్తి ప్రాంతంలో అభివృద్ధి చెందుతున్న ఏరోస్పేస్ కార్యకలాపాలు, ధర్మవరం మెగా హ్యాండ్‌లూమ్ క్లస్టర్ వంటి అవకాశాలను యువత ఇప్పటి నుంచే గుర్తించి తగిన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో స్టార్టప్ ఇండియా, స్టాండ్ అప్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండియా, స్కిల్ ఇండియా, ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన, పీఎం విశ్వకర్మ తదితర కార్యక్రమాల ద్వారా యువతకు నైపుణ్య శిక్షణ, స్వయం ఉపాధి, రుణాలు, పరిశ్రమలు స్థాపించే అవకాశాలు అందుతున్నాయని మంత్రి వివరించారు. ఉద్యోగం కోసం ఎదురుచూడటంతో పాటు అవకాశాలను సృష్టించే స్థాయికి యువత ఎదగాలని పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్తును నిర్మించేది యువతేనని మంత్రి అన్నారు. భారతదేశ యువ జనాభా బలాన్ని సరైన దిశలో వినియోగిస్తే ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన దేశంగా భారత్ ఎదగగలదని తెలిపారు. "మీ మీద మీరు నమ్మకం పెట్టుకోండి.. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగండి.. వ్యసనాలకు దూరంగా ఉండండి.. ఏ పరిస్థితుల్లోనూ నిరాశకు లోనుకాకండి" అని యువతకు సందేశమిచ్చారు. కష్టపడే వయసు ఇదేనని, ఈరోజు పడే కష్టం రేపటి జీవితానికి బలమైన పునాది అవుతుందని చెప్పారు.

**-మాజీ డీఆర్‌డీఓ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గౌరవ సలహాదారు జి. సతీష్ రెడ్డి మాట్లాడుతూ...**

ఒక నియోజకవర్గంలో రెండేళ్ల వ్యవధిలో రెండోసారి ఇంత భారీ స్థాయిలో జాబ్ మేళా నిర్వహించడం అభినందనీయమన్నారు. సత్యకుమార్ యాదవ్‌తో తనకు సుమారు 35 సంవత్సరాల అనుబంధం ఉందని, ఆయన నిరంతరం కష్టపడే వ్యక్తి అని పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాపై కంపెనీలు చూపిన ఆసక్తి కారణంగా దాదాపు 200 కంపెనీల వరకు రావడానికి సిద్ధమైనప్పటికీ, అందరికీ అవకాశం కల్పించే విధంగా దశలవారీగా మరిన్ని జాబ్ మేళాలు నిర్వహించవచ్చని తెలిపారు. టీసీఎస్, యాక్సెంచర్, క్యాప్‌జెమినీ వంటి పెద్ద సంస్థలు ధర్మవరానికి వచ్చి యువతను నేరుగా ఎంపిక చేయడం ఒక అద్భుతమైన అవకాశమని అన్నారు. సత్యసాయి జిల్లా రాబోయే పదేళ్లలో దేశంలోనే ప్రముఖ పారిశ్రామిక జిల్లాల్లో ఒకటిగా ఎదగబోతోందని జి. సతీష్ రెడ్డి తెలిపారు. భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, రక్షణ రంగ పరిశ్రమలు, ఏరోస్పేస్ ప్రాజెక్టులు, ఇతర భారీ పెట్టుబడులు జిల్లాకు రావడం ద్వారా వేలాది ఉద్యోగ అవకాశాలు ఏర్పడబోతున్నాయని చెప్పారు. ప్రపంచ స్థాయి రక్షణ రంగ తయారీ సామర్థ్యాన్ని పెంచే దిశగా పుట్టపర్తి ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి సత్యసాయి జిల్లాకు గొప్ప అవకాశం అని వివరించారు. ఇన్ని పరిశ్రమలు వస్తున్న సమయంలో స్థానిక యువత నైపుణ్యాలను పెంచుకుని ఈ అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

**-జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ....**

సత్యసాయి జిల్లా వ్యవసాయ ఆధారిత ప్రాంతం నుంచి పారిశ్రామిక, ఉపాధి కేంద్రంగా రూపాంతరం చెందుతోందన్నారు. కియా పరిశ్రమ రాకతో ఆటోమొబైల్ రంగంలో అనుబంధ పరిశ్రమలు ఏర్పడి స్థానికంగా ఉద్యోగ అవకాశాలు పెరిగాయని తెలిపారు. రక్షణ, ఏరోస్పేస్, టెక్స్‌టైల్ తదితర రంగాల్లో భారీ పెట్టుబడులు వస్తున్న నేపథ్యంలో జిల్లాలో యువతకు మరింత విస్తృతమైన ఉపాధి అవకాశాలు లభించనున్నాయని చెప్పారు. యువతకు విద్యార్హతతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, టెక్నికల్ స్కిల్స్, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ఉద్యోగం వచ్చిన వెంటనే కొన్ని రోజుల్లోనే వదిలిపెట్టకుండా కనీసం ఆరు నుంచి ఏడు నెలలు పనిచేసి అనుభవం సంపాదించాలని, ఆ అనుభవాన్ని ఆధారంగా చేసుకుని కెరీర్‌ను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. ఉద్యోగం వచ్చిన తర్వాత కూడా చదువును కొనసాగిస్తూ డిగ్రీ తర్వాత ఎంబీఏ, ఎంసీఏ, ఇతర కంప్యూటర్ కోర్సులు వంటి అదనపు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. జాబ్ మేళాలో జరుగుతున్న ఇంటర్వ్యూలను మంత్రి సత్యకుమార్ యాదవ్, జి. సతీష్ రెడ్డి, కలెక్టర్ శ్యాంప్రసాద్ స్వయంగా పరిశీలించి, వివిధ కంపెనీల ప్రతినిధులతో మాట్లాడారు. ఉద్యోగాలకు ఎంపికైన యువతకు మంత్రి సత్యకుమార్ యాదవ్, జి. సతీష్ రెడ్డి నియామక పత్రాలు అందజేసి వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆకాంక్షించి అభినందించారు. జాబ్ మేళాలో పాల్గొన్న వివిధ కంపెనీల ప్రతినిధులను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వాములైన సంస్కృతి సేవా సమితి, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా అధికారులు, ఉపాధి కల్పన శాఖ, వివిధ పారిశ్రామిక సంస్థలు, నిర్వాహకులు, స్వచ్ఛంద కార్యకర్తలు, మీడియా ప్రతినిధులు మరియు భారీగా తరలివచ్చిన యువతకు మంత్రి సత్యకుమార్ యాదవ్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. చివరగా ధర్మవరంలో యువతకు ఉద్యోగ అవకాశాల కల్పన ఒక్క జాబ్ మేళాతో ముగిసే కార్యక్రమం కాదని, భవిష్యత్తులో మరింత పెద్ద స్థాయిలో కంపెనీలను తీసుకొచ్చి, నైపుణ్య శిక్షణతో అనుసంధానం చేసి, 10వ తరగతి నుంచి పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకు ప్రతి విద్యార్హతకు తగిన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నిరంతర కృషి కొనసాగుతుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్కృతి సేవాసమితి కార్యదర్శి ఒంటేరు శ్రీనివాస్ రెడ్డి, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, జేడీఎం సీడ్ యాప్ గీతా రాణి, డిస్టిక్ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ హరికృష్ణ, ధర్మవరం ఆర్డీవో రాంభూపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య, ధర్మవరం ఎమ్మార్వో దేవరాజ్, తెలుగు ప్రొఫెషనల్ వింగ్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ పాండు, బిజెపి నాయకులు, నిరుద్యోగ యువత తదితరులు పాల్గొన్నారు.




# సామాన్య కార్యకర్త ఉలిసి అయిరాజుకు జనసేనలో కీలక బాధ్యత

-కాకినాడ పార్లమెంట్ స్థానిక ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యుడిగా ఉలిసి అయిరాజు

-గోనెడలో జనసేన శ్రేణుల కోలాహలం

-అయిరాజుకు ఘన సన్మానం

**కిర్లంపూడి, సెప్టెంబర్ 8 (కదిలించే వార్త) :**

జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గానికి చెందిన ఉలిసి అయిరాజుకు అరుదైన గౌరవం దక్కింది.కాకినాడ పార్లమెంట్ పరిధిలో స్థానిక ఎన్నికల నిర్వహణ సమన్వయ కమిటీ సభ్యుడిగా ఉలిసి అయిరాజును నియమించడంతో జనసేన శ్రేణుల్లో హర్షాతిరేకం వ్యక్తమైంది.ఈ సందర్భంగా గోనెడ గ్రామంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని అయిరాజుకు ఘనంగా సన్మానం చేశారు.జనసేన జెండాలు ,నినాదాలతో గ్రామంలో సందడి నెలకొంది.పార్టీని నమ్ముకుని, జనసేన సిద్ధాంతాలకు కట్టుబడి 12 ఏళ్లుగా నిబద్ధతతో పనిచేస్తున్న సామాన్య కార్యకర్తకు ఇంతటి బాధ్యత అప్పగించడం అభినందనీయమని పలువురు నాయకులు పేర్కొన్నారు.కష్టపడి పనిచేసే సామాన్య కార్యకర్తలను గుర్తించి కీలక బాధ్యతలు అప్పగించడం జనసేనలోనే సాధ్యమని,ఇది పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నాయకత్వానికి నిదర్శనమని నాయకులు పేర్కొన్నారు.రాబోయే మున్సిపాలిటీ,సర్పంచ్,ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికల్లో కూటమి స్ఫూర్తిని కొనసాగిస్తూ జనసేన తరఫున యువత పెద్ద ఎత్తున పోటీ చేసి విజయవంతం అయ్యేలా సమన్వయ కమిటీ కృషి చేయాలని పీఏసీ ఛైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్ కాన్ఫరెన్స్ కాల్ ద్వారా దిశానిర్దేశం చేసినట్లు అయిరాజు తెలిపారు.తనపై ఉంచిన



బాధ్యతను నిబద్ధతతో,చిత్తశుద్ధితో,నిజాయితీగా నిర్వహిస్తానని అయిరాజు స్పష్టం చేశారు.తనకు గౌరవం,గుర్తింపు కల్పించిన పవన్ కళ్యాణ్‌తో పాటు జిల్లా,రాష్ట్ర నాయకత్వానికి, తన 12 ఏళ్ల రాజకీయ ప్రయాణంలో అండగా నిలిచిన నియోజకవర్గ, మండల ,గ్రామ స్థాయి జనసైనికులకు కృతజ్ఞతలు తెలిపారు.

# బెస్ట్ యూనివర్సిటీలో విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

-పురుగులు పడిన భోజనం అందిస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి -- PDSU, AISF

**అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 08 :**

బెస్ట్ యూనివర్సిటీలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ౹ాణాఖ, ాూ×ూఖీ విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఇమాన్యుల్ ని కలిసి విద్యార్థుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు ౹ాణాఖ జిల్లా అధ్యక్షులు బాబావలి ాూ×ూఖీ జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి మాట్లాడుతూ.. యూనివర్సిటీ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యత లేని, పురుగులు పడిన భోజనం అందిస్తున్నారని ఆరోపించారు. విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటం ఆడే విధంగా హాస్టల్ మెస్ నిర్వహణ కొనసాగడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించేలా చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రస్తుత మెస్ కాంట్రాక్టర్‌ను మార్చాలని డిమాండ్ చేశారు. దేవిధంగా ఫీజుల బకాయిలు లేదా ఇతర ఆర్థిక కారణాలతో ఏ విద్యార్థినీ పరీక్షలకు దూరం చేయకుండా, ప్రతి విద్యార్థికి యూనివర్సిటీలో అన్ని రకాల పరీక్షలు రాసే అవకాశం కల్పించాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పరీక్షల విషయంలో ఎలాంటి ఆంక్షలు విధించకూడదని స్పష్టం చేశారు. యూనివర్సిటీ విద్యార్థులకు రక్షణ కల్పించే విధంగా యూనివర్సిటీ చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించాలని, యూనివర్సిటీ ప్రధాన ద్వారం ముందు విద్యార్థులు, సిబ్బంది, ప్రయాణికులకు ఉపయోగపడే విధంగా బస్సు షెల్టర్ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రస్తుతం సరైన రక్షణ గోడ లేకపోవడం వల్ల భద్రతాపరమైన సమస్యలు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు. విద్యార్థుల సమస్యలను యూనివర్సిటీ యాజమాన్యం నిర్లక్ష్యం చేయకుండా, వెంటనే సంబంధిత సమస్యలపై చర్యలు తీసుకుని పరిష్కరించాలని PDS , AISF నాయకులు డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం



కాకపోతే విద్యార్థులను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు గాలి బద్రీనాథ్ హర్ష కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమమే ప్రాధాన్యం..స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యం అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 08 :**

అనంతపురం జిల్లా సమగ్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, రానున్న రోజుల్లో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా ఇంచార్జ్ మంత్రి టీజీ భరత్ ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ పాల్గొన్నారు. జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయడంతో పాటు, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో చర్చించారు. అనంతపురం నియోజకవర్గంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, రహదారులు, తాగునీరు, పారిశుధ్యం తదితర అంశాలకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా క్షేత్రస్థాయిలో మరింత చురుగ్గా పనిచేస్తామని తెలిపారు. అలాగే



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు. కూటమి పార్టీల మధ్య ఐక్యతను మరింత బలోపేతం చేసుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రభుత్వ పనితీరును ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు సూచించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, మంత్రి నారా లోకేష్



మార్గదర్శకత్వంలో పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు కాలువ శ్రీనివాసులు, జేసీ అశ్మిత్ రెడ్డి, గుమ్మనూరు జయరాం, బండారు శ్రావణి, సురేంద్రబాబు తదితరులు, ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి, స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా ఇన్‌చార్జి ఏరాసు ప్రతాప్ రెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.౦

# ప్రజాసేవే లక్ష్యం..అభివృద్ధే అజెండాగా సాగిన లీడర్షిప్ కాంక్లేవ్ కార్యక్రమం

-లీడర్‌షిప్ కాంక్లేవ్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**ఎన్టీఆర్ భవన్, కదిలించే వార్త, సెప్టెంబర్ 08 :**

తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహిస్తున్న రెండు రోజుల టీడీపీ లీడర్‌షిప్ కాంక్లేవ్ రెండో రోజు కార్యక్రమంలో అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సహచర ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర అభివృద్ధి, ప్రజాసేవ, సుపరిపాలన, పార్టీ--ప్రభుత్వ సమన్వయం, రాజకీయ కమ్యూనికేషన్ తదితర అంశాలపై చర్చించారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధిని నియోజకవర్గ స్థాయి అభివృద్ధితో అనుసంధానం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచించారు. నీటి వనరుల అభివృద్ధి, పరిశ్రమల ఏర్పాటు, ఉపాధి అవకాశాల కల్పనతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత వేగంగా, పారదర్శకంగా అందేలా ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని దిశానిర్దేశం చేశారు.



ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు సమర్థవంతంగా వివరించడంతో పాటు, రాజకీయ కమ్యూనికేషన్‌ను మరింత బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించినట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో ఎదురయ్యే పరిస్థితులపై ప్రజలకు అవగాహన కల్పించడం, అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టడం వంటి అంశాలపైనా కాంక్లేవ్‌లో



చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ అందించిన దిశానిర్దేశం ప్రజాప్రతినిధులుగా తమ బాధ్యతను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతపురం నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో మరింత చురుగ్గా పనిచేస్తామని పేర్కొన్నారు.

# మాతృ మరణాల తగ్గింపులో స్వచ్ఛంద సంస్థలు కీలక పాత్ర..



-మాతృ మరణాలు నివారించేందుకు ప్రోటోకాల్స్ తప్పనిసరిగా పాటించాలి

-జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..

**అనంతపురం, వైద్యం, కదిలించే వార్త, సెప్టెంబర్ 08 :**

మాతృ మరణాలు తగ్గింపులో స్వస్తి, ఫాగ్సి, ఆదను లాంటి స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వానికి సహకరించడం వల్ల కాన్పు సందర్భంగా జరిగే మాతృ మరణాలు బాగా తగ్గిపోయాయని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. మంగళవారం అనంతపురం నగరంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వైద్యులకు, స్టాఫ్ నర్స్ లకు క్షేమకర కాన్పులు



చేయడంపై శిక్షణ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రాల్లో, ఆసుపత్రిలో ఎన్ని వసతులు ఉన్నా మాతృ సంరక్షణకు అవసరమైన సాంకేతికత లేకపోతే పరిపూర్ణత రాదని చెప్పారు. మాతృ మరణాలు ఎక్కువగా కాన్పు సందర్భంలో జరుగుతున్నాయని, వాటిని నివారించేందుకు ప్రోటోకాల్స్ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. గ్రామస్థాయిలో కూడా ఆరోగ్య సిబ్బందికి మాతృ ఆరోగ్య సంరక్షణకు అవసరమైన శిక్షణ, సాంకేతిక సహాయం అందించాలని పేర్కొన్నారు. ప్రైవేట్ రంగం కంటే ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలు మానవతా దృక్పథంతో, సేవాభావంతో




అందిస్తున్నట్లు చెప్పారు. స్వస్తి తమ శిక్షణ సేవలు ప్రైవేట్ రంగానికి, ఆర్డిటి లాంటి స్వచ్ఛంద సంస్థలకు కూడా అందించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డా.కట్టా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శిక్షణ పొందిన వైద్యులు తమ ఆరోగ్య కేంద్రంలోని వైద్యులు, పారామెడికల్ సిబ్బందికి శిక్షణ అందించాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో స్వస్తి సాంకేతిక నిపుణులు డా.నాగేంద్ర, ట్రైనింగ్ టీం లీడర్ డా. స్టెఫీ, జిల్లా సమన్వయకర్త విజయ్ కుమార్, ఫాగ్సి సంస్థ శిక్షకులు డాక్టర్ సుచిత్ర, డాక్టర్ హర్షిత, జిల్లా మాస్ మీడియా అధికారి నాగరాజు, డిప్యూటీ డెమో లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ తెగల రాష్ట్ర కమిషన్ చైర్మన్ కు ఘన స్వాగతం

**అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 08 :**

ఆంధ్రప్రదేశ్ షెడ్యూలు తెగల రాష్ట్ర కమిషన్ చైర్మన్ ( ఆంధ్రప్రదేశ్ ఎస్, టి. కమిషన్ చైర్మన్) సోల్ల బొజ్జి రెడ్డి గారికి మరియు గౌరవ కమిటీ సభ్యులు పి.వెంకటప్ప, కె. మల్లేశ్వరరావు కూడా అనంతపురం జిల్లా పర్యటన సందర్భంగా శ్రీ సత్యయ్య జిల్లా పుట్టపర్తి నుండి రోడ్డు ద్వారా బయలుదేరి స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కు మంగళవారం సాయంత్రం 8.0 0గంటలకు చేరుకున్నారు. ఈ సందర్భంగా అనంతపురం ఆర్డీవో ప్రేమాశీథ్ కుమార్ కమిషన్ చైర్మన్ మరియు కమిషన్ సభ్యుల ను కలిసి పుష్ప గుచ్ఛాలను అందించి ఘన స్వాగతం పలికారు. అలాగే జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాసరావు, పుట్టపర్తి డిటిడబ్ల్యుఓ మోహన్ రామ్, అనంతపురం అర్బన్ తాసిల్దార్ డి .రాజా, రెవెన్యూ ఇన్స్పెక్టర్ తేజ, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ కమిటీ సభ్యులు సాకే ముసలయ్య, బిజెపి జోనల్ నాయకులు రంజిత్ నాయక్, పామిడి, గార్లదిన్నె, ఉరవకొండ మండలం, బిజెపి నాయకులు చౌహాన్ అంజి నాయక్, చాణిక్య, కేశవ నాయక్ రవీంద్ర నాయక్, మురళి, అజయ్ యశ్వంత్ తదితరులు కలిసి పుష్పగుచ్ఛాలను అందించి స్వాగతం పలికారు. గౌరవ రాష్ట్ర కమిషన్ చైర్మన్ వారిపర్యటన వివరాలు ఇలా ఉన్నాయి.... అనంతపురములోని రోడ్లు మరియు భవనాల శాఖ అతిథి



గృహంలో నేటి మంగళవారం రాత్రికి బస చేస్తారు. రేపటి రోజు బుధవారం 9వ తేదీన ఉదయం 08.30 నుండి ఉదయం 09.30 గంటల వరకు గిరిజన నాయకులు, గిరిజన సంఘాలు మరియు గిరిజనులతో అర్జీలను స్వీకరిస్తారు. ఉదయం 09.30 గంటలకు ఆర్‌డబి గెస్ట్ హౌస్ నుంచి బయలుదేరి 09:45 గంటలకు అనంతపురం నగరంలోని ఏకలవ్య విగ్రహం వద్దకు చేరుకుని, అక్కడ 10 గంటల వరకు ఏకలవ్య విగ్రహానికి పుష్పాంజలి ఘటించడం చేస్తారు. ఉదయం 10 గంటలకు అక్కడ నుంచి బయలుదేరి 10:45 గంటలకు పామిడి మండలం పాలెం తండా రోడ్డుకు చేరుకుంటారు. ఉదయం 10:45 గంటల నుంచి మధ్యాహ్నం 01:00 గంట వరకు పామిడి మండలం,



పాలెం తాండా గిరిజన ప్రజలతో ముఖాముఖి సంభాషణ మరియు ప్రత్యేక సమావేశం నిర్వహిస్తారు. మధ్యాహ్నం 02:00 గంటలకు పామిడి మండలం, పాలెం తాండా నుంచి బయలుదేరి అనంతపురం కలెక్టరేట్ కు చేరుకుంటారు. అనంతపురం కలెక్టరేట్ లో మధ్యాహ్నం 02:30 గంటల నుంచి సాయంత్రం 05:00 గంటల వరకు జిల్లా కలెక్టర్, ఎస్.పిలతో పాటు జిల్లా స్థాయి అధికారులందరితో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. సాయంత్రం 05:00 గంటలకు కలెక్టరేట్ నుంచి బయలుదేరి అనంతపు రము ఆర్‌డబి గెస్ట్ హౌస్‌కు చేరుకుంటారు.౦

# డొక్కా సీతమ్మ క్యాంటీన్లో అన్నదానం

-తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం ఘనంగా నిర్వహణ



**జగ్గంపేట,సెప్టెంబర్ 8 (కదిలించే వార్త) :**

జగ్గంపేట పట్టణంలోని పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహించారు.ఈ సందర్భంగా సుమారు 500 మందికి ఉచితంగా భోజనం అందించారు.జనసేన పార్టీ అధ్యక్షుడు ,ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజా సేవా స్ఫూర్తితో ప్రతి మంగళవారం డొక్కా సీతమ్మ క్యాంటీన్ ద్వారా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తుమ్మలపల్లి రమేష్ తెలిపారు.పేదలు, కూలీలు, వృద్ధులు,ఆపదలో ఉన్న వారికి భోజనం అందించడం ద్వారా వారికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని చెప్పారు.అన్నదాన కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు తుమ్మలపల్లి రమేష్ స్వయంగా భోజనం వడ్డించారు.భోజనం చేస్తున్న వారితో ఆప్యాయంగా మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలోజనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీరమహిళలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జగ్గంపేటలో ఘనంగా ఫిజియోథెరపీ దినోత్సవం





**జగ్గంపేట, సెప్టెంబర్ 8 (కదిలించే వార్త)**

కాకినాడ జిల్లా జగ్గంపేటలోని టీచర్స్ కాలనీ వద్ద ఉన్న ఏ ఎం టి ఫిజియోథెరపీ సెంటర్లో మంగళవారం ఫిజియోథెరపీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఎంటి ఫిజియోథెరపీ క్లినిక్ నందు ప్రముఖ ఫిజియోథెరపీ వైద్యుడు డాక్టర్ శ్రీరామ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ వైద్య శిబిరంలో వైద్యుడు శ్రీరామ్ ఉచితంగా వైద్య సేవలు, సలహాలు, సూచనలు ఇచ్చి మందులను అందజేశారు. అనంతరం ఫిజియోథెరపీ వైద్యుడు శ్రీరామ్ మాట్లాడుతూ మారుతున్న ఆధునిక జీవనశైలిలో మనిషి అనేక రుగ్మతలకు గురవుతున్నాడని, మనిషికి సరైన వ్యాయామం, నిద్ర, శారీరక శ్రమ లేకపోవడం వల్ల శరీరంలోని కండరాలు, నరాలు, ఎముకలకి సంబంధించిన వ్యాధుల గురవుతున్నారన్నారు.ఈ వ్యాధుల నుంచి కోలుకునేందుకు ఫిజియోథెరపీ చికిత్స కీలకపాత్ర పోషిస్తుందని శ్రీరామ్ తెలిపారు.ఫిజియోథెరపీతో కీళ్ల నొప్పులు, వైకల్యంకు సంబంధించిన వ్యాధుల చికిత్సలో సంజీవినిలా ఉపయోగపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ముందుగా ఫిజియోథెరపీ దినోత్సవాన్ని పురస్కరించుకుని కేకును కట్ చేసి, క్లినిక్ కి విచ్చేసిన వారికి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బొలిశెట్టి శ్రీనివాసరావు, పల్లా ఉదయ్, ఎస్ నారాయణరావు, ఎంవి సత్యనారాయణ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు..

# ధర్మవరంలో APPTA ఘనంగా ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవ వేడుకలు

-ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్





**ధర్మవరం, కదిలించే వార్త, సెప్టెంబర్ 08:--**

ఆంధ్రప్రదేశ్ ఫిజికల్ థెరపిస్ట్ అసోసియేషన్ (APPTA) ఆధ్వర్యంలో ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం వేడుకలు ధర్మవరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రివర్యులు విచ్చేసి, రాష్ట్రంలోని ఫిజియోథెరపిస్టులందరికీ ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో ఫిజియోథెరపీ మరియు పునరావాస సేవల ప్రాధాన్యతను ఆయన కొనియాడారు. సమీప భవిష్యత్తులో గవర్నమెంట్ ఫిజియోథెరపీ కళాశాలలు కూడా వచ్చే అవకాశం ఉందని దీని ద్వారా ఎంతో మంది ఫిజియోథెరపిస్టులకు ఉద్యోగ అవకాశాలు భవిష్యత్తులో కలుగుతాయని ఆశించారు కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా ఎక్స్ డీఆర్‌డీఓ చైర్మన్ శ్రీ జి. సతీష్ రెడ్డి, శ్రీ. ఒంటెరు శ్రీనివాస్ రెడ్డి, ఎన్టీఆర్ యూనివర్సిటీ ఈసీ మెంబెర్ డాక్టర్. వరుణ్ కుమార్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీ. వంగళ శశి భూషణ రెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఫిజియోథెరపిస్టులతో మంత్రివర్యులు, ప్రత్యేక అతిథి కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు జరిపారు..ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ాూ౹ూాూ వైస్ ప్రెసిడెంట్ శ్రీ శివా నాయక్, ాూ౹ూాూ రాయలసీమ కోఆర్డినేటర్ శ్రీ పి. సతీష్ రెడ్డి, ాూ౹ూాూ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ డాక్టర్ జగదీశ్ అబ్బరాజు, ఐతీ. సుదర్శన్, డాక్టర్ అశోక్, ధర్మవరం ఫిజియోథెరపీ సభ్యులు, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిజియోథెరపిస్టులు తదితరులు పాల్గొన్నారు.ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం సందర్భంగా ఫిజియోథెరపీ వృత్తి ప్రాధాన్యతను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో ఫిజియోథెరపిస్టుల పాత్రను చాటిచెప్పేలా ఈ వేడుకలు నిర్వహించారు.

# సివిల్ ఇంజనీరింగ్ జాతీయ స్థాయి సాంకేతిక సదస్సు

**-ఆశ్రయ్ 2కె 26' కార్యక్రమాలు సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థుల భవిష్యత్తు కెరీర్‌కు మేలు**

**పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 8**

సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ స్థాయి సాంకేతిక సదస్సు "ఆశ్రయ్ 2కె 26" సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో అక్టోబర్ 12, 13, మరియు 14, 2026 తేదీలలో జాతీయ స్థాయి విద్యార్థి సాంకేతిక సదస్సు (సింపోజియం) మరియు వర్క్‌షాప్ "ఆశ్రయ్ 2ఖ26" ను నిర్వహించనున్నారు. ఈ పండుగకు సంబంధించిన అధికారిక వాల్ పోస్టర్ మరియు బ్రోచర్‌ను మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి. విష్ణువర్ధన్ మాట్లాడుతూ, 'ఆశ్రయ్ 2ఖ26' వంటి కార్యక్రమాలు సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థుల భవిష్యత్తు కెరీర్‌కు ఎంతో మేలు చేస్తాయని పేర్కొన్నారు. ఇలాంటి వేదికలు విద్యార్థులకు కేవలం పాఠ్యప్రణాళికకే (కరికులమ్) పరిమితం కాకుండా, అదనపు జ్ఞానాన్ని మరియు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవ డానికి ఒక అద్భుతమైన అవకాశాన్ని కల్పిస్తాయని ఆయన తెలిపారు. మరొక వక్త ప్రొఫెసర్ ఎ. దామోదర రెడ్డి మాట్లాడుతూ, వివిధ కళాశాలల నుండి వచ్చే సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులందరికీ ఈ ఈవెంట్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. ఈ సదస్సులో నిర్వహించే స్ట్రక్చరల్ డిజైన్ వర్క్‌షాప్ మరియు ఫీల్డ్ ఎక్స్‌పో వంటి కార్యక్రమాలు విద్యార్థులలో ప్రాక్టికల్ (ఆచరణాత్మక) జ్ఞానాన్ని పెంపొందించడానికి ఎంతగానో దోహదపడతాయని ఆయన వెల్లడించారు. కార్యక్రమ వివరాలను కో-ఆర్డినేటర్ డాక్టర్ జి. శివనాథ్ రెడ్డి తెలియజేస్తూ, ఈ సదస్సు మొత్తం మూడు రోజుల పాటు వైభవంగా జరుగుతుందని చెప్పారు. మొదటి రోజు ప్రారంభోత్సవ వేడుకతో కార్యక్రమం మొదల వుతుందని, అదే




సమయంలో ఒక ప్రత్యేక స్మరణికను (సావనీర్) విడుదల చేస్తామని తెలిపారు. అనంతరం స్ట్రక్చరల్ డిజైన్ వర్క్‌షాప్, పిపిటి ప్రెజెంటేషన్లు (పూ ౹ాతీవంవత్ఖఅశీఅం), వర్కింగ్ మోడల్స్ ప్రదర్శన, స్పాట్ ఈవెంట్స్ మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడుతాయని ఆయన వివరించారు.

# గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా, భద్రతా ప్రమాణాలతో నిర్వహించాలి

**-ఉత్సవ కమిటీ సభ్యులకు డి.ఎస్.పి మురళి నాయక్ సూచనలులి**

**పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 08**

ఈనెల 14వ తారీకు మొదలవుతున్న గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు శాఖకు సహకరించాలని పులివెందుల డిఎస్పి మురళి నాయక్ సూచించారు. ఈ సందర్భంగా డిఎస్పి మురళి నాయక్ గణేష్ ఉత్సవ కమిటీల సభ్యుల కు పలు సూచనలు ముందస్తుగా తెలియజేస్తూ, విగ్రహ ప్రతిష్ఠాపన, ఊరేగింపు, నిమజ్జనం సమయంలో తీసుకోవాల్సిన భద్రతా జాగ్రత్తలు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పాటించాల్సిన నిబంధనలను వివరించారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా డీజేలు, అధిక శబ్ద కాలుష్యానికి కారణమయ్యే కార్యక్రమాలు, బాణాసంచా కాల్చడం, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదని స్పష్టం చేశారు. ప్రతి కమిటీ పోలీసుల సూచనలు, నిబంధనలు పాటిస్తూ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, సోదరభావంతో నిర్వహించాలని కోరారు.ప్రజల భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ మరియు శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పోలీసు శాఖ అన్ని ముందస్తు చర్యలు చేపడుతోందని తెలిపారు.



# చాగలేరు ఎస్సీ కాలనీలో భారీ అగ్ని ప్రమాదం

**-షార్ట్‌సర్క్యూట్‌తో కిరాణా దుకాణం, వ్యవసాయ సామాగ్రి గుడిసె దగ్ధంలి**

**-రూ.2.40 లక్షల వరకు ఆస్తి నష్టం..**

**-తొమ్మిది కుక్క పిల్లలు సజీవ దహనంలి**

**వేముల కదిలించే వార్త సెప్టెంబర్ 8:**

వేముల మండల పరిధిలోని చాగలేరు ఎస్సీ కాలనీలో మంగళవారం ఉదయం షార్ట్‌సర్క్యూట్‌తో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. కాలనీకి చెందిన చాగలేటి రవిశంకర్‌కు చెందిన కిరాణా దుకాణంతోపాటు, వ్యవసాయ సామాగ్రి నిల్వ చేసుకునేందుకు నిర్మించుకున్న గుడిసె పూర్తిగా దగ్ధమయ్యాయి. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో కిరాణా దుకాణంలోని సరుకులు, గుడిసెలో నిల్వ ఉంచిన వ్యవసాయ సామాగ్రి మొత్తం కాలిపోయాయి.అయితే ఈ విషయాన్ని స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వారు వచ్చేలోపు మంటలను అదుపులోకి తీసుకువచ్చి మరింత నష్టం జరగకుండా అడ్డుకునేందుకు గ్రామస్తులు తీవ్రంగా ప్రయత్నించారు. అయితే మంటలు వేగంగా వ్యాపించడంతో వారి ప్రయత్నాలు ఫలించలేదు.

**-రూ.2.40 లక్షల ఆస్తి నష్టం**

బాధితుడు రవిశంకర్ మాట్లాడుతూ.. ఉల్లి సాగు కోసం తెచ్చుకున్న



యూరియా, సతవ మూటలు, పొలంలోని బోరుకు సంబంధించిన స్టార్టర్ పెట్టెలు, పొలానికి నీరు పెట్టేందుకు వినియోగించే పీవీసీ పైపులు, కిరాణా దుకాణంలోని సరుకులు, చార్జింగ్ పెట్టిన దాదాపు రూ.40 వేల విలువైన వివో సెల్‌ఫోన్‌తోపాటు ఇతర వస్తువులు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయని తెలిపారు. వీటన్నింటి విలువ కలిపి సుమారు రూ.2.40 లక్షల మేర నష్టం వాటిల్లిందని ఆవేదన



వ్యక్తం చేశారు.

**-తొమ్మిది కుక్క పిల్లలు సజీవ దహనంలి**

ఆస్తి నష్టం కంటే తొమ్మిది చిన్న కుక్క పిల్లలు మంటల్లో సజీవ దహనం కావడం ఎంతో బాధాకరమైన విషయమని రవిశంకర్ కన్నీటి పర్యంతమయ్యారు. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో వాటిని కాపాడలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, అధికారులు స్పందించి అగ్ని ప్రమాదంలో జరిగిన నష్టాన్ని అంచనా వేసి ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని రవిశంకర్ కోరారు.

# ప్రజల విద్యుత్ సమస్యలు తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో ఎస్ఈ శ్రీనివాసులు

**-కరెంటోళ్ల జన బాట' కార్యక్రమం**

**వేముల కదిలించే వార్త సెప్టెంబర్ 8**

ప్రజల విద్యుత్ సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటిని సత్వరమే పరిష్కరించేందుకు కడప విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాసులు క్షేత్రస్థాయిలో పర్యటించారు. 'కరెంటోళ్ల జన బాట' కార్యక్రమంలో భాగంగా పులివెందుల డివిజన్ ఈఈ నాగేంద్ర ప్రసాద్, వేంపల్లి ఏడీఈ రఘు,లు వేముల, వేల్పుల గ్రామాల్లో పర్యటించి విద్యుత్ శాఖ పనితీరును పరిశీలించారు. ముందుగా వేముల సెక్షన్ కార్యాలయం, వేముల, వేల్పుల సబ్‌స్టేషన్లను ఎస్ఈ శ్రీనివాసులు తనిఖీ చేశారు. విద్యుత్ సరఫరా, నిర్వహణకు సంబంధించిన రికార్డులను పరిశీలించి, సిబ్బంది పనితీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు విద్యుత్ సేవల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అప్రమత్తంగా పనిచేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం వేల్పుల ఎస్సీ కాలనీలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్ వ్యవస్థను ఎస్ఈ శ్రీనివాసులు పరిశీలించారు. సోలార్ ద్వారా అందుతున్న సేవలపై లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకున్నారు. తర్వాత వేల్పుల



గ్రామంలో ప్రజలతో ఎస్ఈ శ్రీనివాసులు నేరుగా మమేకమయ్యారు. గ్రామంలో విద్యుత్‌కు సంబంధించి ఏమైనా సమస్యలు ఉన్నాయా, సిబ్బంది ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటున్నారా అనే విషయాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ విద్యుత్ సరఫరాలో ఏవైనా లోపాలు లేదా సమస్యలు ఉంటే వెంటనే విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలని



రైతులకు సూచించారు. ప్రజల నుంచి వచ్చే సమస్యలపై సిబ్బంది తక్షణమే స్పందించి పరిష్కరించాలని ఎస్ఈ శ్రీనివాసులు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీనివాసులు, సీనియర్ లైన్ ఇన్‌స్పెక్టర్ శేఖర్, లైన్ ఇన్‌స్పెక్టర్ కిషోర్ బాబుతో పాటు విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న కూటమి ప్రభుత్వం

**-ప్రధానమంత్రి ఆవాస్ యోజన--అర్బన్ 2.0తో పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండ**

**-బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్**

**వేంపల్లె సెప్టెంబర్ 8 (కదిలించే వార్త):**

దేశంలోని పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలను సాకారం చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. మంగళవారం వేంపల్లిలో ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస్ యోజన--అర్బన్ 2.0 పేదల జీవితాల్లో మార్పు తీసుకువచ్చే గొప్ప ప్రజా సంక్షేమ కార్యక్రమమని పేర్కొన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగుతోందన్నారు. 2024 నుంచి 2029 వరకు ఐదేళ్లలో పట్టణ ప్రాంతాల్లో కోటి కుటుంబాల గృహ అవసరాలను తీర్చే లక్ష్యంతో ప్రధానమంత్రి ఆవాస్ యోజన--అర్బన్ 2.0 అమలు చేస్తున్నట్లు తెలిపారు. సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకోవాలనుకునే పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం, సరసమైన గృహాల కల్పన, అర్హులైన కుటుంబాలకు గృహ రుణాలపై వడ్డీ సబ్సిడీ, సరసమైన అద్దె గృహాల వంటి వివిధ మార్గాల్లో ఈ పథకం అండగా నిలుస్తోందని చెప్పారు.పేదలకు ఇల్లు ఇవ్వడం అంటే కేవలం ఒక సంక్షేమ పథకాన్ని అమలు చేయడం కాదని, వారి జీవన ప్రమాణాలను పెంచడం, మహిళలకు భద్రత కల్పించడం, పిల్లలకు మెరుగైన వాతావరణం అందించడం, కుటుంబాలను ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేయడమని గాలి హరిప్రసాద్ అన్నారు.కడప జిల్లాలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన--అర్బన్ 2.0 ప్రయోజనం అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అర్హత ఉన్న ఒక్క కుటుంబం కూడా ప్రభుత్వ సహాయానికి దూరం కాకూడదన్నారు. లబ్ధిదారుల దరఖాస్తుల పరిశీలనలో పారదర్శకత పాటించాలని, అర్హులైన వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ సహాయం అందించాలని సూచించారు.ఒక పేద కుటుంబం సొంతింటి కల నెరవేరితే అది ఏ ఒక్క పార్టీ విజయమూ



కాదని, అది భారతదేశ విజయమని గాలిహరిప్రసాద్ పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిపాదించిన "సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్" సంకల్పానికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన--అర్బన్ 2.0 చక్కటి ఉదాహరణ అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు లక్ష్మి రెడ్డి, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబోయిన రవియాదవ్, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పెన్షన్ ఆన్‌లైన్ నమోదు జరిగేలా చూడాలి

**-కమిషనర్ ఎం.ఎస్.తనూజ**

**పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 08:**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు పులివెందుల పురపాలక సంఘం పరిధిలోని అన్ని స్వర్ణ వార్డు కార్యాలయాల్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ ముమ్మరంగా సాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పురపాలక సంఘ కమిషనర్ ఎం.ఎస్.తనూజ పలు వార్డు సచివాలయాలను ఆకస్మికంగా సందర్శించి,పెన్షన్ల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.?ఈ సందర్భంగా ఆమె పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన అర్జీదారులతో నేరుగా మాట్లాడి,వారి సమస్యలను,వినతులను స్వీకరించారు.అనంతరం స్వర్ణ వార్డు సిబ్బందితో సమీక్ష నిర్వహించి, ఆన్‌లైన్ ప్రక్రియలో



ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.?అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ తప్పకుండా పెన్షన్ ఆన్‌లైన్ నమోదు జరిగేలా చూడాలని, ఎక్కడా ఎటువంటి లోటుపాట్లకు తావులేకుండా ఈ



ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు, సిబ్బందికి కమిషనర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

# పార్టీ బలోపేతం ప్రజా సేవ అభివృద్ధి సుపరిపాలన

**-ఇదే టీడీపీ లక్ష్యం**

**మంగళగిరి- పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 8 :**



మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన టీడీపీ లీడర్‌షిప్ కాంక్లేవ్‌లో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమర్థవంతమైన నాయకత్వంతో ప్రజా సమస్యలకు పరిష్కారం చూపుతూ, అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనకు సమ ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు మరింత మెరుగైన పాలన అందించేందుకు నాయకులకు దిశానిర్దేశం చేశారు. టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేష్ పార్టీ నాయకత్వాన్ని మరింత బలోపేతం చేయడం, క్షేత్రస్థాయిలో ప్రజలకు మరింత చేరువ కావడం, పార్టీ--ప్రభుత్వం మధ్య సమన్వయంతో పనిచేయడం వంటి అంశాలపై మార్గనిర్దేశం చేశారు.ఈ కాంక్లేవ్‌లో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పొలిట్‌బ్యూరో సభ్యులు, జోనల్ ఇన్‌చార్జ్‌లు, నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జిలు, పార్లమెంట్ పరిశీలకులు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పొలంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలి

**-రైతులకు జీవామృతం, కషాయాల గురించి అవగాహన**

**-మండల వ్యవసాయ అధికారి జి.పి. ఓబులేసు**



**వేముల కదిలించే వార్త సెప్టెంబర్ 08:**

వేముల మండలం వెంకటేశ్వరపురంలో మండల వ్యవసాయ అధికారి జి.పి. ఓబులేసు ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రకృతి వ్యవసాయ రైతులు చందా రాజీవ్ రెడ్డి, సంగిరెడ్డి తమ మూడు ఎకరాలలో ప్రధాన పంట అయిన చీనీతో పాటు ఏ గ్రేడ్ మోడల్ లో 8 రకాల ఆకుకూరలు, కూరగాయలు పండిస్తున్నట్లు తెలిపారు. ఈ విధంగా అంతర పంటలు వేసుకోవడం ద్వారా ఒక పంటకు ధర లేకపోయినా మరొక పంటకు ధర వస్తుందని తెలియజేశారు. అదేవిధంగా రైతులకు జీవామృతం, కషాయాల గురించి అవగాహన కల్పించి, వారి ముందే 200 లీటర్ల జీవామృతం తయారీ చేయించారు. అనంతరం రాజీవ్ రెడ్డి బయో రిసోర్స్ సెంటర్ ను మండల వ్యవసాయ అధికారి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వి.ఏ.ఏ లు నియాజ్, కిషోర్ నాయక్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, ఫార్మర్ మాస్టర్ ట్రైనర్లు ఎం. రామ్మోహన్ నాయుడు, కృష్ణయ్య, అంజన్ రెడ్డి, వెంకటేష్, ఐసీఆర్పీలు రాజీవ్ రెడ్డి, నరసింహులు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఓజోన్ డే సందర్భంగా ప్రకృతి వైపరీత్యాలపై క్విజ్ పోటీలు



**పులివెందుల,కదిలించే వార్త సెప్టెంబర్ 8**

పర్యావరణ పరిరక్షణపై యువతలో అవగాహన పెంపొందించేందుకు స్నేహిత అమృత హస్తం సేవా సమితి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 16న నిర్వహించనున్న ఓజోన్ డే సందర్భంగా ప్రత్యేక క్విజ్ పోటీలను నిర్వహించనున్నట్లు సేవా సమితి అధ్యక్షులు రాజు తెలిపారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పులు, గ్లోబల్ వార్మింగ్, ఎల్ నినో ప్రభావం, వరదలు, భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాలు ప్రజల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతున్న నేపథ్యంలో విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ క్విజ్ పోటీలు మూడు విద్యాసంస్థల విద్యార్థుల కోసం ప్రత్యేకంగా నిర్వహించబడనున్నాయి. జె ఎన్ టి యు విద్యార్థులకు, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులకు, అలాగే ఉద్యానవన కళాశాల విద్యార్థులకు వేర్వేరు తేదీల్లో పోటీలు నిర్వహించనున్నారు. పోటీలలో ఓజోన్ పొర ప్రాముఖ్యత, వాతావరణ మార్పులు, ఎల్ నినో ప్రభావాలు, వరదల నివారణ చర్యలు, భూకంపాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రకృతి వైపరీత్యాల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై ప్రశ్నలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులు ప్రకృతి వైపరీత్యాలపై సరైన అవగాహన కలిగి ఉంటే భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే నిర్ణయాలు తీసుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావచ్చని రాజు పేర్కొన్నారు. పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు మరియు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. "పర్యావరణాన్ని కాపాడుదాం... భవిష్యత్ తరాలకు హరిత భూమిని అందిద్దాం" అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విద్యార్థులు, అధ్యాపకులు సహకరించాలని ఆయన కోరారు.

# అర్హులైన ప్రతి ఒకరికి పింఛన్ అందేలా చర్యలు

**-టీడీపీ నాయకులకు వేంపల్లె మండల పరిశీలకుడు రఘునాథ్‌రెడ్డి దిశానిర్దేశం**



**వేంపల్లె సెప్టెంబర్ 8 (కదిలించే వార్త):**

అర్హత ఉన్న ప్రతి పేదవాడికి ప్రభుత్వ పింఛన్ అందేలా ప్రత్యేక దృష్టి సారించాలని వేంపల్లె మండల పరిశీలకుడు రఘునాథ్‌రెడ్డి, టీడీపీ నాయకులకు సూచించారు. అర్హులైన ఏ ఒక్కరూ సంక్షేమ పథకాలకు దూరం కాకుండా క్షేత్రస్థాయిలో వివరాలు సేకరించి, వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు.వేంపల్లె పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునాథ్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ప్రత్యేకంగా పింఛన్ల విషయంలో అర్హత ఉన్న వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాలు, వార్డుల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వాటి ప్రయోజనాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులకు సూచించారు. పార్టీ బలోపేతంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.ఈ సమావేశంలో టీడీపీ మండల కన్వీనర్ రామమునిరెడ్డి, స్టేట్ ఫైనాన్స్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, పట్టణ అధ్యక్షుడు నామ వేముకుమార్, వీరభద్ర, గంగాధర్ రెడ్డి, యాసిన్, మహమ్మద్, తక్కల షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# కమల్ అమృత్ వాణి-252



సత్యం బ్రూయాత్ ప్రియం బ్రూయాత్ హితం బ్రూయాత్ సదా నరః।
వచనే యస్య మాధుర్యం హృదయం తస్య జీయతే॥

తాత్పర్యం. మాట అనేది మనిషి వ్యక్తిత్వానికి అద్దంలాంటిది. నిజాన్ని చెప్పాలి, కానీ ఆ నిజం ఎదుటివారి హృదయాన్ని గాయపరచకుండా ఉండాలి.మంచి మాటకు ఖర్చు ఉండదు, కానీ దాని విలువ అపారం. కఠినమైన మాటలు సంబంధాలను దూరం చేస్తే,మధురమైన మాటలు మనసులను దగ్గర చేస్తాయి. మాట్లాడే ముందు ఒక్క క్షణం ఆలోచించడం ఎన్నో అపార్థాలను నివారిస్తుంది.మన మాటల్లో నిజం, మాధుర్యం, హితం ఉంటే మన హృదయాలను గెలుచుకోవడం సులభమవుతుంది.

-కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

# నైతిక విలువలతో మెలగండి.

-విద్యార్థులకు " మానవత" ఉద్బోధ.



సింహాద్రిపురం కదిలించే వార్త సెప్టెంబర్ 8

విద్యార్థులు నైతిక విలువలతో మెలగాలని పులివెందుల మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ డివి కొండారెడ్డి అన్నారు. సింహాద్రిపురం మండలం గురజాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన" మానవీయ విలువలపై" సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ డివి కొండారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మానవతా విలువలు కలిగి ఉండాలన్నారు. సత్ప్రవర్తనతో మెలగాలన్నారు..కన్వీనర్ బి వి కృష్ణారెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు ,గురువులు ,దైవం ప్రాముఖ్యతను వివరించారు. సమాజంలో గురువు స్థానం గొప్పదన్నారు ఆయన చెప్పారు.మానవత అధ్యక్షులు చవ్వా కృష్ణారెడ్డి మాట్లాడుతూ నైతిక విలువల ప్రాముఖ్యతఎంతో ఉందన్నారు.సమాజంలో ఉత్తమ పౌరులుగా తమను తాము ఎలా తీర్చిదిద్దుకోవాలో వివరించారు. క్రమశిక్షణతో కూడిన విధానాన్ని విధానాన్ని అవలంబించుకోవాలన్నారు. ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి తమ ప్రసంగంలో "మానవత" చేస్తున్న కృషిని ప్రశంసించారు .మానవత జిల్లా కార్యవర్గ సభ్యులు జి. చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సంస్థ ఆవిర్భావం, ఆశయాలు, చేపడుతున్న సేవా కార్యక్రమాల తీరుతెన్నులను తెలియజేశారు. విద్యార్థులకు మెమంటోలు.... విద్యార్థులు-నైతిక విలువలు" అనే అనే అంశంపై మానవత నిర్వహించిన ప్రతిభా పరీక్షలో ప్రథమ ,ద్వితీయ ,తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులు సి .ప్రణతి , సి శ్రావ్య, ఎస్ రేష్మఅనే విద్యార్థులకు ఫైళ్ళు, మెమొంటోలను "మానవత" బహుకరించింది .సమావేశంలో మానవత సభ్యులు సోమశేఖర్ రెడ్డి ,పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## స్నేహిత అమృత హస్తం సేవాసమితి నూతన భవన నిర్మాణానికి

-రూ.10 వేల విరాళంలి

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 8:



పులివెందుల పట్టణంలోని జగనన్న కాలనీకి వెళ్లే 100 అడుగుల రోడ్ మార్గంలో నిర్మాణంలో ఉన్న స్నేహిత అమృత హస్తం సేవాసమితి నూతన భవన సముదాయం కోసం దాతలు తమ వంతు సహాయ సహకారాలను అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ క్రమంలో రామిరెడ్డి కాంతమ్మ తన భర్త స్వర్గీయ రామిరెడ్డి రామచంద్రారెడ్డి జ్ఞాపకార్థం రూ.10,000 విరాళం అందజేశారు. అలాగే బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న కదిరి పట్టణానికి చెందిన పల్లేటి వెంకట యజ్ఞేష్ రెడ్డి భవన నిర్మాణానికి రూ.5,000 విరాళాన్ని అందించారు. ఈ మొత్తాన్ని వెంకట యజ్ఞేష్ రెడ్డి తల్లి శ్రీదేవి చేతుల మీదుగా మంగళవారం స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజుకు అందజేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ, సేవాసమితి నిర్మిస్తున్న నూతన భవన సముదాయం ప్రజలకు శాశ్వత సేవలను అందించే కేంద్రంగా మారనుందని తెలిపారు. ఈ భవనంలో నేత్ర సేకరణ కేంద్రం, రక్తదాన శిబిరాలు, ఉచిత ఆరోగ్య శిబిరాలు, విద్యార్థులకు ఉచిత కోచింగ్ కేంద్రం, యువత మరియు మహిళలకు స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించామని చెప్పారు. సమాజంలో సేవా భావం కలిగిన దాతల సహకారంతోనే ఈ నిర్మాణ కార్యక్రమం ముందుకు సాగుతోందని, స్వర్గీయ రామచంద్రారెడ్డి జ్ఞాపకార్థం కాంతమ్మ అందించిన విరాళం, అలాగే కదిరి పట్టణానికి చెందిన యువ ఇంజనీర్ పల్లేటి వెంకట యజ్ఞేష్ రెడ్డి అందించిన సహాయం ఇతరులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. తమ కుటుంబ సభ్యుల జ్ఞాపకార్థం సమాజ సేవా కార్యక్రమాలకు తోడ్పాటు అందించడం గొప్ప విషయమని కొనియాడారు. ఇప్పటికే అనేక మంది దాతలు భవన నిర్మాణానికి సహకరిస్తున్నారని, ప్రజల సహకారంతో త్వరలోనే భవన నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యమని రాజు తెలిపారు. సమాజ సేవ పట్ల ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ 9966509364 ద్వారా సమాచారం తీసుకుని తమ వంతు సహకారం అందించి ఈ మహత్తర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దాతలు అందించిన విరాళాలకు సేవాసమితి తరఫున రాజు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి సభ్యులు, దాతల కుటుంబ సభ్యులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# వినాయక చవితి నిమజ్జనంలో డీజేలు, ఆర్కెస్ట్రాలకు అనుమతి ఉండదు.

-ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహించాలి
-ఆర్కే వ్యాలీ సీఐ సి. శంకర్ రెడ్డి

వేముల కదిలించే వార్త సెప్టెంబర్ 8



వేముల/ చక్రాయపేట మండలాల్లోని ప్రతి గ్రామంలో కూడా వినాయక చవితి పండుగను ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఆర్కే వ్యాలీ సీఐ సి. శంకర్ రెడ్డి కోరడమైనది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ సార్ ఆదేశాల మేరకు వేముల/చక్రాయపేట మండలాలలో వినాయక నిమజ్జనం సందర్భంగా పలు నిబంధనలు అమలు చేయడం జరుగుతుంది. నిమజ్జనం రోజున డీజేలు, ఆర్కెస్ట్రాలకు ఎలాంటి అనుమతి ఉండదు. పండుగ సందర్భంగా ఎలాంటి గొడవలు, అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రతి ఒక్కరూ సంయమనంతో వ్యవహరించాలని కోరడమైనది. భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలను నిర్వహించి, శాంతియుత వాతావరణాన్ని కాపాడాలని కోరుకుంటున్నాను. వాహనదారులు నిబంధనలు పాటించాలని, వినాయక స్వామివారి నిమజ్జన ఊరేగింపులో ట్రాక్టర్, లారీ, ఆటో తదితర వాహనాలను నడిపే డ్రైవర్లు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని కోరడమైనది. వాహనాలను జాగ్రత్తగా నడుపుతూ ఎలాంటి ప్రమాదాలకు అవకాశం లేకుండా చూడాలి.వినాయక విగ్రహాలను ఏర్పాటుచేసిన నిర్వాహకులు భద్రతా చర్యల్లో భాగంగా ఆయా ప్రాంతాల్లో విగ్రహాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి. విగ్రహం నిమజ్జనం పూర్తయ్యే వరకు నిర్వాహకులు, వాలంటీర్లు అక్కడే ఉండి భద్రతా చర్యలను పర్యవేక్షించాలి. వినాయక చవితి పండుగను ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సోదరభావంతో, ప్రశాంతంగా నిర్వహించేందుకు వేముల/చక్రాయపేట మండల ప్రజలు, వినాయక ఉత్సవ నిర్వాహకులు పోలీసు శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పోలీసులు తెలిపిన నిబంధనలను ప్రతి వినాయక ఉత్సవ కమిటీ సభ్యుడు, భక్తుడు తప్పనిసరిగా పాటించాలని, పండుగను ఆనందంగా మరియు ప్రశాంతంగా జరుపుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము అని సీఐ శంకర్ రెడ్డి సూచనలు సలహాలు తెలిపారు

# ముఖ్యమంత్రి గారూ.. కడప జిల్లాపై కక్ష ఎందుకు?

-కొప్పర్తి పారిశ్రామిక సాంకేతిక శిక్షణా కేంద్రం ఎప్పుడు ఏర్పాటు చేస్తారు?
-రూ.250 కోట్ల ప్రాజెక్టుపై రెండున్నరేళ్లుగా కదలికేది?
-మళ్లీ అమరావతికి తరలిస్తారేమోనని జిల్లా ప్రజల్లో అనుమానాలు
-వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలి: డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి

వేంపల్లె సెప్టెంబర్ 8 (కదిలించే వార్త):

కడప జిల్లా కొప్పర్తి పారిశ్రామికవాడలో మంజూరైన పారిశ్రామిక సాంకేతిక శిక్షణా కేంద్రం ఏర్పాటులో జాప్యం ఎందుకు జరుగుతోందని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కొప్పర్తిలో మంజూరైన కేంద్రాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని, టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు.మంగళవారం వేంపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో తులసిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర విభజన జరిగిన ఆరు నెలల్లోపు విశాఖ--చెన్నై పారిశ్రామిక కారిడార్‌ను అభివృద్ధి చేయాలని ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని 13వ షెడ్యూల్‌లో స్పష్టంగా పేర్కొన్నట్లు తెలిపారు. ఆలస్యమైనప్పటికీ ప్రస్తుతం ఆ దిశగా చర్యలు ప్రారంభమయ్యాయని చెప్పారు.ఈ నేపథ్యంలో 2023 డిసెంబర్ 4న కేంద్ర ప్రభుత్వం కడప జిల్లా కొప్పర్తి పారిశ్రామికవాడలో రూ.250 కోట్ల అంచనా వ్యయంతో 19.5 ఎకరాల్లో పారిశ్రామిక సాంకేతిక శిక్షణా కేంద్రాన్ని మంజూరు చేసిందని తెలిపారు. అయితే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఈ కేంద్రాన్ని కొప్పర్తి నుంచి అమరావతికి తరలిస్తూ 2024 సెప్టెంబర్ 24న జీఓ నంబర్ 56 జారీ చేసిందని ఆరోపించారు.ఈ నిర్ణయంపై రాయలసీమతో పాటు కడప జిల్లా ప్రజలు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు తీవ్రంగా నిరసన వ్యక్తం చేశాయని తులసిరెడ్డి పేర్కొన్నారు. ప్రజా వ్యతిరేకత నేపథ్యంలో కేంద్రాన్ని అమరావతికి తరలించకుండా కొప్పర్తిలోనే కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వం 2025 జనవరి 15న కేంద్రానికి లేఖ రాసిందన్నారు. అనంతరం ఈ కేంద్రం కొప్పర్తిలోనే ఉంటుందని కేంద్ర ప్రభుత్వం 2025 మార్చి 6న రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టం చేసిందని తెలిపారు.కేంద్రం కొప్పర్తిలోనే ఏర్పాటు చేయాలని స్పష్టత వచ్చినప్పటికీ ఇప్పటివరకు పనులు ప్రారంభించకపోవడంపై తులసిరెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా పరిస్థితి ఉంది. రెండున్నరేళ్లు గడిచినా ప్రాజెక్టులో కదలిక కనిపించడం లేదు" అని విమర్శించారు.ప్రభుత్వ వైఖరిని చూస్తుంటే ఈ కేంద్రాన్ని మరోసారి అమరావతికి తరలిస్తారేమోనన్న అనుమానాలు కడప జిల్లా ప్రజల్లో నెలకొన్నాయని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఈ అనుమానాలను నివృత్తి చేయాలని డిమాండ్ చేశారు. కొప్పర్తిలోనే పారిశ్రామిక సాంకేతిక శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు తక్షణమే టెండర్లు పిలిచి నిర్మాణ పనులు ప్రారంభించాలని, నిర్ణీత కాలంలో కేంద్రాన్ని



అందుబాటులోకి తీసుకురావాలని తులసిరెడ్డి కోరారు.లేనిపక్షంలో కడప జిల్లా ప్రజలతో పాటు రాయలసీమ ప్రజల ఆగ్రహానికి కూటమి ప్రభుత్వం గురికావాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

-ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలి.. సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య

వేంపల్లి, సెప్టెంబర్ 8 (కదిలించే వార్త):

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య సూచించారు. మంగళవారం తాళ్లపల్లె పీహెచ్‌సీలో ఆయన ఆధ్వర్యంలో ఆశా డే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రజారోగ్య పరిరక్షణ, సీజనల్ వ్యాధుల నివారణ, దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నియంత్రణపై ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు.సిద్దయ్య మాట్లాడుతూ ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. ఇళ్ల పరిసరాల్లోని నీటి తొట్టెలు, కూలర్లు, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు తదితర వాటిలో నీరు నిల్వ ఉండకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నిల్వ నీటిని తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా దోమల వృద్ధిని అరికట్టి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల వ్యాప్తిని నియంత్రించవచ్చని తెలిపారు.దోమకాటు ద్వారా వ్యాపించే వ్యాధులపై గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆశా కార్యకర్తలు,





ఆరోగ్య సిబ్బందికి సూచించారు. జ్వరం, చలి, తలనొప్పి, ఒళ్లు నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో జ్వర బాధితులను గుర్తించిన వెంటనే మలేరియా నిర్ధారణ కోసం రక్త నమూనాలు (బ్లడ్ స్మియర్స్) సేకరించి ల్యాబ్‌కు పంపించాలని ఆదేశించారు. వ్యాధి నిర్ధారణ అయిన వారికి వైద్యుల సూచనల మేరకు సకాలంలో చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. ప్రజలు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు దోమతెరలు వినియోగించాలని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సిద్దయ్య కోరారు.ఈ సమావేశంలో స్థానిక ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తోంది కార్యక్రమంతో రైతులకు అవగాహన

-చౌడు భూముల్లో జిప్సం వాడాలి.. పంట నమోదు తప్పనిసరి

వేంపల్లె సెప్టెంబర్ 8 (కదిలించే వార్త):

రైతులు పంటల్లో ఎదురయ్యే సమస్యలను గుర్తించి సకాలంలో నివారణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ అధికారి బాల గంగాధర్ రెడ్డి సూచించారు. 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో భాగంగా వేంపల్లె మండలం అల్లిరెడ్డిపల్లి, వేంపల్లి పరిసర గ్రామాల్లో రైతులతో కలిసి పంట పొలాలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌడు భూముల్లో వరి పైరు ఎదుగుదల తగ్గడం, పిలకలు తగ్గడం, ఆకుల కొనలు ఎర్రబారడం వంటి సమస్యలు కనిపిస్తున్నాయని తెలిపారు. భూమిలోని చౌడు తీవ్రతను బట్టి ఎకరాకు 150 నుంచి 1,000 కిలోల వరకు జిప్సం వినియోగించాలని సూచించారు. జింక్ లోపం నివారణకు దుక్కిలో ఎకరాకు 20 కిలోల జింక్ వేయాలని రైతులకు వివరించారు.ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకోవడం వల్ల భూమిలోని లవణాల ప్రభావం పెరిగి పంటల ఎదుగుదల తగ్గే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం పొడి వాతావరణం కారణంగా నల్లి పురుగు ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నల్లి నివారణకు స్పైరోమెసిఫెన్ మందును లీటరు నీటికి 1 మి.లీ. చొప్పున వినియోగించాలని తెలిపారు.ప్రతి రైతు





తప్పనిసరిగా 11 అంకెల విశిష్ట రైతు గుర్తింపు సంఖ్య నమోదు చేసుకోవాలని, సాగు చేసిన ప్రతి పంటను పంట నమోదు ప్రక్రియలో నమోదు చేయించుకోవాలని బాల గంగాధర్ రెడ్డి సూచించారు. పంట నమోదు చేసుకోవడం ద్వారా రైతులకు ప్రభుత్వ పథకాలు, పంటల బీమా తదితర ప్రయోజనాలు పొందేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటితో సాగు చేసే ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని, నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. రైతులు రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంబించడం ద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు.రైతులు తమ పంటల్లో కనిపించే సమస్యలను వెంటనే రైతు సేవా కేంద్ర సిబ్బంది దృష్టికి తీసుకురావాలని, వ్యవసాయ శాఖ సూచనలను పాటిస్తూ పంటలను సంరక్షించుకోవాలని ఆయన కోరారు.కార్యక్రమంలో రైతు సేవా కేంద్రాల సిబ్బంది బి. మంజుల, వై. రెడ్డి వాణి, రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనంలో డీజేలు, ఆర్కెస్ట్రాలకు నో!

-ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహించాలి
-వాహనదారులు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలి
-ఆర్కే వ్యాలీ సీఐ శంకర్ రెడ్డి

వేముల/చక్రాయపేట, సెప్టెంబర్ 8 (కదిలించే వార్త):

వినాయక చవితి వేడుకలను వేముల, చక్రాయపేట మండలాల్లో ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని ఆర్కే వ్యాలీ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సి. శంకర్ రెడ్డి కోరారు. కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు వినాయక నిమజ్జనం సందర్భంగా పలు నిబంధనలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.నిమజ్జనం రోజున డీజేలు, ఆర్కెస్ట్రాలకు ఎలాంటి అనుమతి ఉండదని స్పష్టం చేశారు. పండుగ సందర్భంగా ఎలాంటి గొడవలు, అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రతి ఒక్కరూ సంయమనంతో వ్యవహరించాలని సూచించారు. వినాయక ఉత్సవాలను సోదరభావంతో నిర్వహిస్తూ శాంతియుత వాతావరణాన్ని కాపాడేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.నిమజ్జన ఊరేగింపులో ట్రాక్టర్లు, లారీలు, ఆటోలు తదితర వాహనాలను నడిపే డ్రైవర్లు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. వాహనాలను జాగ్రత్తగా నడుపుతూ ప్రమాదాలకు అవకాశం లేకుండా చూడాలని తెలిపారు.వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసిన ఉత్సవ కమిటీ నిర్వాహకులు భద్రతా చర్యల్లో భాగంగా విగ్రహాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సీఐ సూచించారు. విగ్రహ నిమజ్జనం పూర్తయ్యే వరకు నిర్వాహకులు, వాలంటీర్లు అక్కడే ఉండి భద్రతా చర్యలను పర్యవేక్షించాలని పేర్కొన్నారు.వేముల, చక్రాయపేట మండలాల్లోని ప్రతి గ్రామంలో వినాయక చవితి వేడుకలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా జరిగేలా ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పోలీసుల సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సీఐ శంకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.



# అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 8

పులివెందుల పట్టణ పరిధిలోని కోతి సమాధి వద్ద గల అభయాంజనేయ స్వామి దేవస్థానము నందు శ్రావణ మాస సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పవిత్రమైన శ్రావణమాసాన్ని పురస్కరించుకుని పులివెందుల గ్రామ సరిహద్దులో గల అభయాంజనేయ స్వామి ఆలయం నందు స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకుల అభిషేకాలు ఆకు పూజలు అనంతరం ప్రత్యేక అలంకరణలో అభయాంజనేయ స్వామి భక్తులకు దర్శనం ఇవ్వగా మహా మంగళహారతి తో ప్రజలు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమాలలో భాగంగానే ఆలయ ప్రాంగణంలో భజన కార్యక్రమాలు నిర్వహించారు. శుభకరమైన శ్రావణమాసం నందు నిర్వహించే పూజాధికాలతో పాటు అన్నదాన కార్యక్రమాలకు అత్యధిక ప్రాముఖ్యత కలదని ఆలయ అర్చకులు తెలియజేస్తూ ఈ రకమైనటువంటి కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందించిన ఉభయదారులందరికీ అభయాంజనేయ స్వామి ఆశీస్సులు మెండుగా ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు మరియు భక్తజనం తదితరులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు డా. ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, పూలసాగర్ బాబు, ఆంజనేయులు, నారాయణస్వామి, విజయ్, జాకీర్, సిహెచ్ శ్రీనివాసులు, జాఫర్, ప్రొద్దుటూరు కుమార్, ధరిమిశెట్టి బాబు, చాగలేటి శ్రీనివాసులు, తలుపుల, విజయవాడ, గుంటూరు ప్రాంతాల నుండి పూల కుటుంబసభ్యులు, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.



# 30 నెలల పీఎఫ్.. 3 నెలల వేతనాలు చెల్లించాలి

-వేంపల్లి పంచాయతీ కార్మికుల ధర్నా
-పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలి: ఏఐటీయూసీ

వేంపల్లె సెప్టెంబర్ 8 (కదిలించే వార్త):

వేంపల్లె గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్‌లో ఉన్న 30 నెలల పీఎఫ్, మూడు నెలల వేతనాలు, ఆరు నెలల అరియర్స్, 13 నెలల ఎల్ఐసీ సొమ్మును వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మంగళవారం పంచాయతీ కార్యాలయం వద్ద కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కేసీ బాదుల్లా మాట్లాడుతూ.. కార్మికులు విధులు బహిష్కరించి ఆందోళన చేయాల్సిన పరిస్థితి ఏర్పడటానికి అధికారుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు. 2025 అక్టోబర్, నవంబర్, డిసెంబర్ నెలల వేతనాలను చెల్లిస్తామని చెబుతూ అధికారులు కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. వేతనాలు అందకపోవడంతో కార్మికుల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు.కార్మికుల వేతనాల నుంచి 30 నెలలుగా పీఎఫ్ పేరుతో మినహాయించిన సొమ్మును వారి ఖాతాల్లో ఎందుకు జమ చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. అలాగే ఆరు నెలల అరియర్స్, 13 నెలల ఎల్ఐసీ బకాయిలను కూడా తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. అధికారుల తప్పిదాలకు కార్మికులను బాధ్యులను చేయడం





సరికాదన్నారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణలో కీలకంగా పనిచేస్తున్న పంచాయతీ కార్మికులకు అవసరమైన సబ్బులు, కొబ్బరి నూనె, బ్లౌజులు, మాస్కులు, చీపుర్లు, దోట్లు వంటి రక్షణ, సంక్షేమ సామగ్రిని కూడా సక్రమంగా అందించడం లేదని బాదుల్లా ఆరోపించారు. పారిశుద్ధ్య పనులు చేసే కార్మికుల ఆరోగ్య భద్రతపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు.కార్మికుల సమస్యలపై జిల్లా కలెక్టర్ స్పందించి పెండింగ్ వేతనాలు, పీఎఫ్, ఎల్ఐసీ, అరియర్స్ బకాయిలను వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమస్యలను వేంపల్లి పోలీసు అధికారులు, డిప్యూటీ ఎంపీడీవో, జిల్లా పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.కూటమి ప్రభుత్వ పాలనలో మాజీ ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గంలోనే పంచాయతీ కార్మికులు వేతనాలు, బకాయిల కోసం ధర్నా చేయాల్సిన పరిస్థితి రావడం విచారకరమని బాదుల్లా అన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్‌లో మరింత ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు పి. సుబ్బరాయుడు, పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యానికి ఉద్యోగం.. ప్రతిభకు అవకాశం!







-ధర్మవరంలో మెగా జాబ్ మేళా ఘన విజయం
-135 కంపెనీలతో జాబ్ మేళా.. 4,100 మంది యువత హాజరు..
1,146 మందికి పైగా ఉద్యోగాలు

కదిలించే వార్త -- ధర్మవరం, సెప్టెంబర్ 8:

నైపుణ్యం ఉన్న యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ధర్మవరం పట్టణంలోని సిఎన్‌బీ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాకు నిరుద్యోగ యువత భారీగా తరలివచ్చారు. సంస్కృతి సేవా సమితి సహకారంతో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ జాబ్ మేళాలో 135 ప్రతిష్టాత్మక కంపెనీలు పాల్గొన్నాయి. నియోజకవర్గంతో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు 4,100 మంది యువత హాజరు కాగా, 1,146 మందికి పైగా ఉద్యోగాలకు ఎంపికయ్యారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్, మాజీ డీఆర్‌డీఓ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గౌరవ సలహాదారు జి. సతీష్ రెడ్డి, సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, ప్రజాప్రతినిధులు, అధికారులు, పారిశ్రామిక సంస్థల ప్రతినిధులు జ్యోతి ప్రజ్వలన చేసి జాబ్ మేళాను ప్రారంభించారు.

-యువతకు ఉద్యోగ అవకాశాలే లక్ష్యం: మంత్రి సత్యకుమార్

మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గ యువతకు విద్య, నైపుణ్యం, ఉద్యోగ అవకాశాలు అందించాలనే సంకల్పంతో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం యువతకు అవసరమైన విద్యా సంస్థలు, ఆయుర్వేద మెడికల్ కాలేజీ, ఇతర విద్యా అవకాశాలతో పాటు చదువుకున్న యువతకు ఉపాధి కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. గతంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాతో పాటు అనేక చిన్నస్థాయి జాబ్ మేళాల ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించామని తెలిపారు. 2025 జనవరి 9న నిర్వహించిన మెగా జాబ్ మేళాలో 102 కంపెనీలు పాల్గొనగా, 5,200 మంది అభ్యర్థులు హాజరై 2,400 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు గుర్తుచేశారు. ఈసారి మరింత పెద్ద స్థాయిలో జాబ్ మేళా నిర్వహించేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, జిల్లా అధికార యంత్రాంగం, సంస్కృతి సేవా సమితి, పారిశ్రామిక సంస్థల సహకారంతో విస్తృత ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. టీసీఎస్, యాక్సెంచర్, క్యాప్‌జెమినీ, హెచ్‌సీఎల్, ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, కియా ఇండియా, టాటా మోటార్స్, ఫాక్స్‌కాన్, హ్యుందాయ్ మొబిస్, అరబిందో ఫార్మా, హెటిరో, అపోలో ఫార్మసీస్, డీమార్ట్ తదితర సంస్థలు పాల్గొనడం ధర్మవరం యువతకు గొప్ప అవకాశమన్నారు.

-ఉద్యోగం భవిష్యత్తుకు తొలి మెట్టు

"ఉద్యోగం అంటే కేవలం జీతం కాదు.. అది మన భవిష్యత్తుకు తొలి మెట్టు" అని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. తన జీవితంలోని వివిధ దశల్లో చిన్నచిన్న ఉద్యోగాలు, పనుల ద్వారా ఎన్నో నైపుణ్యాలను నేర్చుకున్నానని యువతకు వివరించారు. పదో తరగతి అనంతరం ప్రింటింగ్ ప్రెస్‌లో ప్రూఫ్ రీడింగ్ చేయడం ద్వారా తెలుగు భాషపై పట్టు సాధించానని, ఇంటర్మీడియట్ తర్వాత చార్టర్డ్ అకౌంటెంట్ వద్ద పనిచేయడం ద్వారా ఫైనాన్స్, స్టాక్ మార్కెట్‌పై అవగాహన పెంచుకున్నానని తెలిపారు. పాలిటెక్నిక్ అనంతరం బెంగళూరులో సర్వీస్ ఇంజనీర్‌గా పనిచేసి సాంకేతిక నైపుణ్యాలను సంపాదించానని చెప్పారు. "ఒక్కసారిగా పెద్ద స్థాయికి వెళ్లలేం.. ఒక్కో మెట్టు ఎక్కుతూ ముందుకు సాగాలి. వచ్చిన ప్రతి ఉద్యోగం మనకు ఏదో ఒకటి నేర్పుతుంది" అని మంత్రి సూచించారు. ఉద్యోగం వచ్చిన వెంటనే నచ్చలేదని వదిలేయకుండా కొంతకాలం అనుభవం సంపాదించాలని, సంస్థలోనే ఎదగడానికి ప్రయత్నించాలని సూచించారు. ఖాళీ సమయాన్ని సోషల్ మీడియా, రీల్స్‌తో వృథా చేయకుండా భవిష్యత్తు కోసం వినియోగించుకోవాలని అన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్, టెక్నికల్ స్కిల్స్ పెంచుకోవడంతో పాటు అవసరమైతే సొంత ఊరు దాటి ఇతర ప్రాంతాల్లోనూ పనిచేసేందుకు యువత సిద్ధంగా ఉండాలని సూచించారు.

-పరిశ్రమలకు ధర్మవరం కేంద్రంగా మారాలి

ధర్మవరం, సత్యసాయి జిల్లా భవిష్యత్తులో పారిశ్రామికంగా వేగంగా అభివృద్ధి చెందబోతున్న ప్రాంతాలని మంత్రి తెలిపారు. రక్షణ, ఏరోస్పేస్, ఆటోమొబైల్, టెక్స్‌టైల్, ఫార్మా తదితర రంగాల్లో పెట్టుబడులు వస్తున్నాయని, రాబోయే రోజుల్లో యువతకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. సత్యసాయి జిల్లాలో ఏర్పాటు కానున్న పారిశ్రామిక పార్కులు, రక్షణ రంగ పరిశ్రమలు, పుట్టపర్తి ప్రాంతంలో అభివృద్ధి చెందుతున్న ఏరోస్పేస్ కార్యకలాపాలు, ధర్మవరం మెగా హ్యాండ్‌లూమ్ క్లస్టర్ వంటి అవకాశాలను యువత ఇప్పటి నుంచే గుర్తించి అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో స్టార్టప్ ఇండియా, స్టాండ్ అప్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండియా, స్కిల్ ఇండియా, ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన, పీఎం విశ్వకర్మ వంటి కార్యక్రమాల ద్వారా యువతకు నైపుణ్య శిక్షణ, స్వయం ఉపాధి, రుణాలు, పరిశ్రమల స్థాపనకు అవకాశాలు లభిస్తున్నాయని వివరించారు. ఉద్యోగం కోసం ఎదురుచూడటంతో పాటు ఉద్యోగ అవకాశాలను సృష్టించే స్థాయికి యువత ఎదగాలని పిలుపునిచ్చారు. "మీ మీద మీరు నమ్మకం పెట్టుకోండి.. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగండి.. వ్యసనాలకు దూరంగా ఉండండి.. ఏ పరిస్థితుల్లోనూ నిరాశకు లోనుకాకండి" అని యువతకు సందేశమిచ్చారు.

-సత్యసాయి జిల్లా పారిశ్రామికంగా ఎదగనుంది: జి. సతీష్ రెడ్డి

మాజీ డీఆర్‌డీఓ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గౌరవ సలహాదారు జి. సతీష్ రెడ్డి మాట్లాడుతూ ఒక నియోజకవర్గంలో రెండేళ్ల వ్యవధిలో రెండోసారి ఇంత భారీ స్థాయిలో జాబ్ మేళా నిర్వహించడం అభినందనీయమన్నారు. సత్యకుమార్ యాదవ్‌తో తనకు సుమారు 35 సంవత్సరాల అనుబంధం ఉందని, ఆయన నిరంతరం కష్టపడే వ్యక్తి అని పేర్కొన్నారు. జాబ్ మేళాపై కంపెనీలు చూపిన ఆసక్తితో దాదాపు 200 కంపెనీలు పాల్గొనేందుకు సిద్ధమైనప్పటికీ, దశలవారీగా మరిన్ని జాబ్ మేళాలు నిర్వహించి అందరికీ అవకాశాలు కల్పించవచ్చని తెలిపారు. టీసీఎస్, యాక్సెంచర్, క్యాప్‌జెమినీ వంటి ప్రముఖ సంస్థలు ధర్మవరానికి వచ్చి యువతను నేరుగా ఎంపిక చేయడం గొప్ప అవకాశమన్నారు. సత్యసాయి జిల్లా రాబోయే పదేళ్లలో దేశంలోనే ప్రముఖ పారిశ్రామిక జిల్లాల్లో ఒకటిగా ఎదగబోతోందని తెలిపారు. భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, రక్షణ రంగ పరిశ్రమలు, ఏరోస్పేస్ ప్రాజెక్టులు, ఇతర భారీ పెట్టుబడుల ద్వారా వేలాది ఉద్యోగ అవకాశాలు ఏర్పడనున్నాయని చెప్పారు. స్థానిక యువత నైపుణ్యాలను పెంచుకుని ఈ అవకాశాలను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు.

-నైపుణ్యాలు పెంచుకుంటే ఉద్యోగ అవకాశాలు: కలెక్టర్ శ్యాంప్రసాద్

జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ సత్యసాయి జిల్లా వ్యవసాయ ఆధారిత ప్రాంతం నుంచి పారిశ్రామిక, ఉపాధి కేంద్రంగా రూపాంతరం చెందుతోందన్నారు. కియా పరిశ్రమ రాకతో ఆటోమొబైల్ రంగంలో అనుబంధ పరిశ్రమలు ఏర్పడి స్థానికంగా ఉద్యోగ అవకాశాలు పెరిగాయని తెలిపారు. రక్షణ, ఏరోస్పేస్, టెక్స్‌టైల్ తదితర రంగాల్లో భారీ పెట్టుబడులు వస్తున్న నేపథ్యంలో జిల్లాలో యువతకు మరింత విస్తృతమైన ఉపాధి అవకాశాలు లభించనున్నాయని చెప్పారు. విద్యార్థతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, టెక్నికల్ స్కిల్స్, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను యువత తప్పనిసరిగా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఉద్యోగం వచ్చిన వెంటనే కొన్ని రోజుల్లోనే వదిలిపెట్టకుండా కనీసం ఆరు నుంచి ఏడు నెలలు పనిచేసి అనుభవం సంపాదించాలని అన్నారు. ద్యోగం వచ్చిన తర్వాత కూడా చదువును కొనసాగిస్తూ డిగ్రీ అనంతరం ఎంబీఏ, ఎంసీఏ, ఇతర కంప్యూటర్ కోర్సులు వంటి అదనపు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.

-ఎంపికైన యువతకు నియామక పత్రాలు

జాబ్ మేళాలో జరుగుతున్న ఇంటర్వ్యూలను మంత్రి సత్యకుమార్ యాదవ్, జి. సతీష్ రెడ్డి, కలెక్టర్ శ్యాంప్రసాద్ స్వయంగా పరిశీలించి వివిధ కంపెనీల ప్రతినిధులతో మాట్లాడారు. ఉద్యోగాలకు ఎంపికైన యువతకు మంత్రి సత్యకుమార్ యాదవ్, జి. సతీష్ రెడ్డి నియామక పత్రాలు అందజేసి అభినందించారు. జాబ్ మేళాలో పాల్గొన్న వివిధ కంపెనీల ప్రతినిధులను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వాములైన సంస్కృతి సేవా సమితి, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా అధికారులు, ఉపాధి కల్పన శాఖ, పారిశ్రామిక సంస్థలు, నిర్వాహకులు, స్వచ్ఛంద కార్యకర్తలు, మీడియా ప్రతినిధులు, భారీగా తరలివచ్చిన యువతకు మంత్రి సత్యకుమార్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.

-జాబ్ మేళాలు నిరంతర ప్రక్రియ

ధర్మవరంలో యువతకు ఉద్యోగ అవకాశాల కల్పన ఒక్క జాబ్ మేళాతో ముగిసే కార్యక్రమం కాదని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. భవిష్యత్తులో మరింత పెద్ద స్థాయిలో కంపెనీలను ధర్మవరానికి తీసుకొచ్చి, నైపుణ్య శిక్షణతో అనుసంధానం చేసి, పదో తరగతి నుంచి పోస్ట్‌గ్రాడ్యుయేషన్ వరకు ప్రతి విద్యార్థతకు తగిన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నిరంతర కృషి కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్కృతి సేవా సమితి కార్యదర్శి ఒంటేరు శ్రీనివాస్ రెడ్డి, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, జేడీఎం సీడ్ యాప్ గీతా రాణి, డిస్ట్రిక్ట్ స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ హరికృష్ణ, ధర్మవరం ఆర్డీఓ రాంభూపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య, ధర్మవరం ఎమ్మార్వో దేవరాజ్, తెలుగు ప్రొఫెషనల్ వింగ్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ పాండు, బీజేపీ నాయకులు, వివిధ సంస్థల ప్రతినిధులు, నిరుద్యోగ యువత తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు నిత్యావసరాల వితరణ.





-పూల కుటుంబీకుల సేవాపరిమళం --
సమాజసేవలో మానవత్వపు సౌరభం
-శ్రీ కృష్ణ దేవరాయ బలిజ సంఘం అధ్యక్షులు
గూడూరు గురు ప్రసాద్

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 8

దివంగత పూల పాపమ్మ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక శ్రీరామహాల్ రోడ్ లోని సుంకులమ్మ గుడి సమీపంలో గల పూల రమేష్ బాబు స్వగృహం లో ఏర్పాటుచేసిన పాపమ్మ సంస్మరణ సభకు ముఖ్యఅతిథులుగా విచ్చేసిన గూడూరు గురుప్రసాద్, కడియాల లక్ష్మీనారాయణ తదితరులు ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళు లర్పించారు. అనంతరం ఆమె పవిత్రఆత్మకు శాంతిచేకూరాలని అందరూ రెండు నిమిషాలపాటు మౌనంపాటించారు. తదనంతరం పూల రమేష్ బాబు ఆర్థిక సహకారంతో 30 మంది దివ్యాంగుల కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.ఈసందర్భంగా సేవా తత్పరులైన పూల రమేష్ బాబు సుజాత దంపతులు, వారి కుమారుడు సాయి తదితరులను దివ్యాంగులు దుశ్శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన ప్రముఖ నాయకులు తూగుట్ల మధుసూదన్ రెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు డా.ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, పూలసాగర్ బాబు, ఆంజనేయులు, నారాయణస్వామి, విజయ్, జాకీర్, సిహెచ్ శ్రీనివాసులు, జాఫర్, ప్రొద్దుటూరు కుమార్, ధరిమిశెట్టి బాబు, చాగలేటి శ్రీనివాసులు, తలుపుల, విజయవాడ, గుంటూరు ప్రాంతాల నుండి పూల కుటుంబసభ్యులు, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

# విస్తృతంగా వాహనాల తనిఖీ

-వాహనదారుల వద్ద సరైన పత్రాలు, హెల్మెట్ తప్పనిసరి
-ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి హెచ్చరిక





లింగాల కదిలించే వార్త సెప్టెంబర్08

లింగాల మండల కేంద్రంలోని పులివెందుల – పార్నపల్లి ప్రధాన రహదారిపై మంగళవారం 'ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి" ఆధ్వర్యంలో పోలీసు బలగాలు విస్తృత వాహనాల తనిఖీలు నిర్వహించారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు అక్రమ రవాణాను అరికట్టడమే లక్ష్యంగా ఈ తనిఖీలు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు. తనిఖీల్లో భాగంగా రహదారిపై వెళ్తున్న ద్విచక్ర వాహనాలు, కార్లు, సరుకు రవాణా వాహనాలను నిలిపివేసి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ, ఇన్సూరెన్స్ వంటి సరైన ధృవీకరణ పత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని స్పష్టం చేశారు. మద్యం తాగి వాహనాలు నడిపినా, మైనర్లకు వాహనాలు ఇచ్చినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మండలంలో ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరిగినా లేదా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘించిన పలువురు వాహనదారులకు జరిమానాలు విధించడంతో పాటు హెచ్చరికలు జారీ చేశారు. ప్రజల రక్షణ కోసమే ఈ తనిఖీలు నిర్వహిస్తున్నామని, పోలీసులకు ప్రజలు పూర్తి స్థాయిలో సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు

# మున్సిపల్ ఎన్నికలకు జనసేన సమాయత్తం

-పోటీ చేసే అభ్యర్థుల వివరాల సేకరణ
-బలమైన అభ్యర్థుల ఎంపికపై నాయకులతో చర్చించిన దాసరి రవిశంకర్



పులివెందుల, సెప్టెంబర్ 8 (కదిలించే వార్త):

రాబోయే మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇప్పటి నుంచే ఎన్నికల కార్యాచరణపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా పులివెందుల పట్టణంలోని జనసేన గ్యారేజ్‌లో మంగళవారం పార్టీ నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. జనసేన పార్టీ కడప పార్లమెంట్ సహాయ బృందం సభ్యుడు, స్థానిక ఎన్నికల కోఆర్డినేటర్ దాసరి రవిశంకర్ ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ తరఫున పోటీ చేయనున్న అభ్యర్థుల ఎంపిక, వార్డుల వారీగా పార్టీ పరిస్థితి, ఎన్నికల కార్యాచరణ తదితర అంశాలపై నాయకులతో చర్చించారు. మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ తరఫున పోటీ చేయాలనుకుంటున్న అభ్యర్థుల వివరాలను సేకరించినట్లు దాసరి రవిశంకర్ తెలిపారు.పార్టీ తరఫున బలమైన అభ్యర్థులను గుర్తించి, వారి సామర్థ్యాన్ని పరిశీలించిన అనంతరం సమన్వయంతో ముందుకు వెళ్లేలా కార్యాచరణ రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికలకు ముందుగానే నాయకులు, కార్యకర్తలు ప్రజల్లో విస్తృతంగా పర్యటిస్తూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.పట్టణంలోని జనసేన నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో, ఐక్యంగా పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని దాసరి రవిశంకర్ పిలుపునిచ్చారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు జగదీష్, భరత్ రెడ్డి, ఉమర్, ప్రసాద్, బాబావల్లి, హితేష్, ఫరూక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రవక్త మహమ్మద్ బోధనలు మానవాళికి మార్గదర్శకం

-మిలాద్ ఉన్ నబీ సందర్భంగా అన్నదానం.. ప్రత్యేక ప్రార్థనలు





వేంపల్లె సెప్టెంబర్ 8 (కదిలించే వార్త):

ప్రవక్త మహమ్మద్ బోధనలు మానవాళికి మార్గదర్శకమని మత గురువు కరీముల్లా పేర్కొన్నారు. మంగళవారం వేంపల్లె పట్టణంలోని పులివెందుల రోడ్డులో ఫైర్‌స్టేషన్ సమీపంలోని వేబ్రిడ్జి వెనుక నూతనంగా ఏర్పాటు చేసిన పెనుకొండ బాబా స్వామి ధ్యాన మందిరంలో మిలాద్ ఉన్ నబీ వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా ధ్యాన మందిరం ఆవరణలో టిడిపి మండల ఇన్‌చార్జి రఘునాథ్ రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ కలిసి వేప మొక్కను నాటి నీరు పోశారు. అనంతరం ధ్యాన మందిరంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని రఘునాథ్ రెడ్డి ప్రారంభించి భక్తులకు, ప్రజలకు స్వయంగా అన్నం వడ్డించారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా మత గురువులు మాట్లాడుతూ మత సామరస్యం, సోదరభావం, పేదలకు అండగా నిలవడం వంటి మంచి సందేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్దేశంతో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ప్రవక్త మహమ్మద్ చూపిన శాంతి, ప్రేమ, కరుణ మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. ధ్యాన మందిరం నిర్వాహకుడు పీరా సాహెబ్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త మానవాళికి శాంతి, ప్రేమ, కరుణ, సోదరభావం, దానధర్మాల ప్రాధాన్యతను బోధించారని తెలిపారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజంలోని పేదలు, నిరుపేదలకు సేవ చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. మిలాద్ ఉన్ నబీ సందర్భంగా అన్నదానం నిర్వహించడం ద్వారా సేవాభావాన్ని చాటుతున్నామని పేర్కొన్నారు.పెనుకొండ బాబా స్వామి పేరుతో ధ్యాన మందిరాన్ని నూతనంగా ఏర్పాటు చేసినట్లు పీరా సాహెబ్ తెలిపారు. మతాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి జీవిస్తూ సమాజంలో శాంతి, సామరస్యాన్ని పెంపొందించుకోవాలని పలువురు ఆకాంక్షించారు.

## ఉమెన్స్ ఆంధ్ర ప్రీమియర్ లీగ్‌కు దార చైత్ర ఎంపిక శుభాకాంక్షలు



**కడప, సెప్టెంబర్ 8: కదిలించే వార్త**

కడప నగరంలోని ఎర్రముక్కపల్లి, కందిపాలెం ప్రాంతానికి చెందిన యువ క్రికెటర్ దార చైత్ర ఉమెన్స్ ఆంధ్ర ప్రీమియర్ లీగ్ ( డబ్ల్యూఏపీఎల్)కు ఎంపికయ్యారు. మంగళవారం ఆర్ఎస్ఆర్ క్రికెట్ అకాడమీలో కోచ్‌లు ప్రసాద్, శేఖర్, తోటి క్రీడాకారులు కేక్ కట్ చేసి చైత్రకు శుభాకాంక్షలు తెలిపారు. బౌలింగ్ విభాగంలో ప్రతిభ కనబరిచిన చైత్రను ఇటీవల జరిగిన వేలంలో రూ.30 వేల ధరకు ఎంపిక చేశారు. చిన్ననాటి నుంచే క్రికెట్‌పై ఆసక్తితో ఆర్ఎస్ఆర్ క్రికెట్ అకాడమీలో శిక్షణ పొందుతున్న ఆమె కఠోర సాధనతో ఈ స్థాయికి చేరుకున్నారు. సెప్టెంబర్ 16 నుంచి అమరావతిలో జరిగే ఉమెన్స్ ఆంధ్ర ప్రీమియర్ లీగ్‌లో చైత్ర బౌలింగ్ విభాగంలో పాల్గొననున్నారు. ఆమె రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరింత రాణించి కడపకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**-ఆర్ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తొండం నాటి ప్రశాంత్**



**కడప సెప్టెంబర్ 8 కదిలించే వార్త**

రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ ( ఆర్ ఎస్ యు) ఆధ్వర్యంలో మంగళవారం కడప నగరంలోని శ్రీచైతన్య విద్యాసంస్థల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆర్ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తొండం నాటి ప్రశాంత్ విద్యార్థులకు సభ్యత్వాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల సమస్యలు, హక్కుల పరిష్కారం కోసం ఆర్ ఎస్ యు నిరంతరం పోరాడుతోందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు తమ సమస్యలను సంఘం దృష్టికి తీసుకువచ్చి ఉద్యమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రూ.5 సభ్యత్వ రుసుముతో ప్రతి విద్యార్థి ఆర్ ఎస్ యు లో సభ్యత్వం తీసుకుని విద్యార్థి ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర, ఉపాధ్యక్షులు జస్వంత్ కుమార్, సహాయ కార్యదర్శి వంశీ, కమిటీ సభ్యులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి జోనల్ కోఆర్డినేటర్ రెడ్డప్ప గారి

## శ్రీనివాసరెడ్డి జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు

**-టిడిపి కోశాధికారి మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి**

**కడప సెప్టెంబరు 8 కదిలించే వార్త**



తెలుగుదేశం పార్టీ జోనల్ కోఆర్డినేటర్, మా ప్రియతమ నాయకుడు రెడ్డప్ప శ్రీనివాసరెడ్డి జన్మదిన సందర్భంగా మంగళవారం కడప నగరంలోని పలు దేవాలయాల్లో టీడీపీ కోశాధికారి మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన పేరు, గోత్రంతో పాటు కుటుంబ సభ్యుల పేరిట ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. కడప జిల్లా అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడు రెడ్డప్ప శ్రీనివాసరెడ్డి అని కొనియాడారు. రాయల సీమలో టీడీపీ బలోపేతానికి దశాబ్దాలుగా అంకితభావంతో పనిచేస్తున్న ఆయనకు మరెన్నో జన్మదినాలు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## గరికపాటి రాజారావు సేవలు అమూల్యం: సి.పి. రమణ



**కడప, సెప్టెంబర్ 8: కదిలించే వార్త**

కళను లాభార్జన కోసం కాకుండా ప్రజా చైతన్యం, సమాజ సేవకు ఉపయోగించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ గరికపాటి రాజారావు అని ప్రజానాట్యమండలి రాష్ట్ర కమిటీ సభ్యులు సి.పి. రమణ కొనియాడారు. కడపలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాజారావు జీవితం నేటి తరానికి ఆదర్శనీయమన్నారు. 1943లో ప్రజానాట్యమండలి స్థాపనలో కీలక పాత్ర పోషించిన రాజారావు, నాటకరంగం ద్వారా సామాజిక దురాచారాలపై పోరాటం చేశారని తెలిపారు. రాజమండ్రిలో ప్రజావైద్యశాలను ఏర్పాటు చేసి పేదలకు ఉచితంగా, నామమాత్రపు రుసుముతో వైద్య సేవలందించారని పేర్కొన్నారు. 1953లో 'పుట్టిల్లు' చిత్రాన్ని నిర్మించి, దర్శకత్వం వహించడంతో పాటు జమున, అల్లు రామలింగయ్య వంటి కళాకారులను తెలుగు చిత్రసీమకు పరిచయం చేశారని గుర్తుచేశారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే గరికపాటి రాజారావుకు ఇచ్చే నిజమైన నివాళి అని సి.పి. రమణ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హరి, పి. సునీల్, ధనలక్ష్మి, స్వాతి, రాజా, గంగిరెడ్డి, ప్రదీప్ రెడ్డి, ప్రసాద్, నరసింహులు, నాగార్జున, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు రఘు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణ స్వామి ఊరేగింపు

**కడప, సెప్టెంబర్ 8: కదిలించే వార్త**



త్రైత సిద్ధాంతం--ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక--కడప కమిటీ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ స్వామి ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. కడప టౌన్ అక్కాయపల్లిలోని వి. రామలింగ రెడ్డి ఇంటి వద్ద సెప్టెంబర్ 4న శ్రీకృష్ణ ప్రతిమను కొలువుదీర్చి ఐదు రోజుల పాటు నిత్య పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ఐదో రోజైన మంగళవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు శ్రీకృష్ణ స్వామి ఊరేగింపు అంగరంగ వైభవంగా సాగింది. శ్రీకృష్ణ కొలువు ప్రాంగణం నుంచి ప్రారంభమైన ఊరేగింపు అక్కాయపల్లి వేదిక, శాస్త్రీ నగర్, బాలాజీ నగర్, కాగితాలపెంట, నకిలీకోట మీదుగా కొనసాగి తిరిగి అక్కాయపల్లి వేదికకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం--ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక--కడప కమిటీ అధ్యక్షుడు బి. నవనీశ్వర్ రెడ్డితో పాటు కె. వెంకట రమణ, సి. ఈశ్వరయ్య, జి. యల్లారెడ్డి, వి.సదానందుడు, కె. సుదర్శన్, ఎన్. మణి, జి. శ్రీనివాసులు రెడ్డి, బి. స్వామాజ్, బి. వసంత తదితరులు పాల్గొన్నారు. అలాగే ప్రబోధ సేవా సమితికి చెందిన ఇతర కమిటీల భక్తులు కడప, అనంతపురం జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఉత్సవాల్లో పాల్గొన్నారు.

# శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**కడప సెప్టెంబర్ 8 కదిలించే వార్త**

తెలుగుదేశం పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్‌గా విశేష సేవలు అందిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న శ్రీనివాసులురెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని కడప నగరం 8వ డివిజన్ టీడీపీ ఇన్‌ఛార్జి అండ్లూరి బాలకృష్ణారెడ్డి ఆకాంక్షించారు. టీడీపీ నేత శ్రీనివాసులురెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కడప నగరం పాత బస్టాండ్ లో ఉన్న బి కె ఆర్ లాడ్జిలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి తమ నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్లు సూర్యనారాయణరావు, సుబ్బారెడ్డిలు మాట్లాడుతూ ఉన్నత రాజకీయ కుటుంబానికి చెందిన శ్రీనివాసులురెడ్డి ఇప్పటికే రాజకీయాల్లో తన ప్రత్యేకతను నిరూపించుకున్నారన్నారు. గత ఎన్నికల్లో టీడీపీ జిల్లా అధ్యక్షుడిగా పార్టీ అభ్యర్థుల గెలుపులో కీలకపాత్ర పోషించారన్నారు. ఆయన కృషి కారణంగా ఆ ఎన్నికల్లో టీడీపీ కూటమి జిల్లాలో అధిక స్థానాలు కైవసం చేసుకుందన్నారు. శ్రీనివాసులురెడ్డి రాబోయే కాలంలో తన సేవలను మరింత విస్తృతం చేయాలని, పార్టీలో అగ్రపీఠాన్ని అలంకరించాలన్నారు. అలాగే ఆయనను భగవంతుడు ఐశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లేలా దీవించాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# డాక్టర్ చైతన్య రెడ్డి జన్మదినాన సేవా కార్యక్రమాలు

**-అంధులకు కేక్ కటింగ్ బ్రెడ్లు, పండ్లు, బిస్కట్లు పంపిణీ**

**పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 8**

పులివెందుల పట్టణ పరిధిలోని క్రిస్టియన్ లైన్ లో ఉన్నటువంటి సమస్త అంధుల ఆశ్రమంలో మంగళవారం డాక్టర్ దేవి రెడ్డి చైతన్య రెడ్డి 36 వ జన్మదినాన్ని పురస్కరించుకొని స్టేట్ వైఎస్ఆర్పి సోషల్ మీడియా కొంగనపల్లి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగారాష్ట్ర బీసీ విభాగ ఉపాధ్యక్షుడు వల్లెపు వరప్రసాద్ , పట్టణ ఉపాధ్యక్షుడు హాల్ గంగాధర్ , కొంగనపల్లి మురళి లు హాజరై అంధుల చేత కేక్ కటింగ్ చేసి దేవి రెడ్డి చైతన్య రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని సకల దేవతల అనుగ్రహం కలగాలని వేడుకుంటూ అంధులకు బ్రెడ్లు,పండ్లు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ దేవి రెడ్డి శంకర్ రెడ్డి తనయుడు దేవి రెడ్డి చైతన్య రెడ్డి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని, ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి ఎలాంటి ఆలస్యం లేకుండా తక్షణ వైద్య సేవలు అందించడంలో తనకు తానే సాటి అని పేర్కొంటూ చైతన్య రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో దేని,, తోటం శెట్టి హరి కృష్ణా, ప్రశాంత్, మేకల గంగాధర్ అంధుల ఆశ్రమ వాసులు తదితరులు పాల్గొన్నారు





# అక్షరాస్యతతోనే సమాజ అభివృద్ధి

**-విద్యతో వ్యక్తిగత అభివృద్ధి, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి**

**-ప్రిన్సిపాల్ డా. కె. ఉషశ్రీ**

**వేంపల్లె సెప్టెంబరు 8 (కదిలించే వార్త):**

అక్షరాస్యత ప్రతి ఒక్కరి హక్కు అని, వంద శాతం అక్షరాస్యత సాధించినప్పుడే సమాజం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని వైఎస్సార్ వికేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. ఉషశ్రీ పేర్కొన్నారు. అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా డా. ఉషశ్రీ మాట్లాడుతూ విద్యతో వ్యక్తిగత వికాసంతో పాటు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. సమాజంలో నిరక్షరాస్యతను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అక్షరాస్యత పెంపుతో ప్రజల్లో సామాజిక అవగాహన, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో విద్యార్థులు అక్షరాస్యత ఆవశ్యకత, విద్య ప్రాధాన్యంపై ప్రసంగించారు. నిరక్షరాస్యత నిర్మూలనకు తమ వంతు కృషి చేస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ షాజియా బేగం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు జనార్దన్, కుమార్‌రాజా, అధ్యాపకులు హరిత, మసూద్, పీడీ తేజేంద్ర, సిబ్బందితో పాటు అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.




# సమాజ అభివృద్ధికి మహిళా భద్రతే బలమైన పునాది

**-బ్రహ్మంగారిమఠం ఎస్సై శివప్రసాద్**

**బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త సెప్టెంబర్ 8**

సమాజంలో మహిళల భద్రత ప్రతి ఒక్కరి ప్రాథమిక బాధ్యత అని, మహిళలు సురక్షితంగా ఉన్నప్పుడే సమాజం నిజమైన అభివృద్ధిని సాధిస్తుందని బ్రహ్మంగారిమఠం ఎస్సై శివప్రసాద్ పేర్కొన్నారు. కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాలు, మైదుకూరు డీఎస్పీ రాజేంద్రప్రసాద్, సిఐ శివశంకర్ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ కార్యాలయంలో మంగళవారం మహిళల సామాజిక భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శివప్రసాద్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మహిళల రక్షణ కోసం అనేక కార్యక్రమాలు చేపడుతూ ప్రత్యేక యాప్‌ల ద్వారా నిత్యం పర్యవేక్షిస్తోందని తెలిపారు. విజ్ఞానవంతులైన ప్రతి ఒక్కరూ తోటి వారికి భద్రతపై అవగాహన కల్పించడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అత్యవసర పరిస్థితుల్లో మహిళలు శక్తి యాప్ తో పాటు 112, 1098, 1930, 181 వంటి హెల్ప్‌లైన్ నెంబర్లను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. విద్యార్థినులు, మహిళలు సోషల్ మీడియా పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తులను నమ్మి మోసపోవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వెంకటన్న చిన్న సుబ్బయ్య, వెంకటరమణయ్య, కడప మహిళా పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ నాగేష్ కుమార్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ముద్దపాటి చంద్రశేఖర్, మహిళా పోలీసులు నాగసుధ, శ్రీజా రాణి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.






# శస్త్రచికిత్స లేకుండానే ఫిజియోథెరపీతో ఉపశమనం

**-ప్రారంభ దశలోనే నిపుణులను సంప్రదించాలి:**

**డాక్టర్ అవుల యోగీశ్వర బాబు**

**వేంపల్లె సెప్టెంబరు 8 (కదిలించే వార్త):**

శస్త్రచికిత్స అవసరం లేకుండానే కొన్ని శారీరక సమస్యలకు ఫిజియోథెరపీ, వ్యాయామాలు, నిపుణుల సూచనలతో ఉపశమనం పొందవచ్చని ఫిజియోథెరపీ వైద్యులు అవుల యోగీశ్వర బాబు తెలిపారు. ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం, శ్రీహరి ఫిజియోథెరపీ వైద్యశాల 16వ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం పులివెందుల రోడ్డులోని వైద్యశాలలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కువసేపు కూర్చొని పనిచేయడం, వ్యాయామం లేకపోవడం, జీవనశైలి మార్పుల కారణంగా మెడ, నడుము, వెన్ను, మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్న వారి సంఖ్య పెరుగుతోందన్నారు. సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే నిపుణులను సంప్రదించాలని సూచించారు.గత 16 సంవత్సరాలుగా వేంపల్లె పరిసర ప్రాంతాల ప్రజలకు సేవలు అందించడం సంతృప్తిగా ఉందన్నారు. వెన్ను, మెడ, భుజాలు, మోకాళ్ళు, కీళ్ల నొప్పులు, క్రీడా గాయాలు, పక్షవాతం అనంతర శారీరక సమస్యలకు ఫిజియోథెరపీ చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. క్లినిక్‌కు రాలేని వారికి ఇంటి వద్దే ఫిజియోథెరపీ సేవలు అందిస్తున్నామని, అవసరమైన వారు 9849804120 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.ఈ సందర్భంగా రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ రాయలసీమ ఫ్రంట్ ఎలక్ట్రానిక్ మీడియా కన్వీనర్ ఓబుళరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ కాపునాడు జిల్లా అధ్యక్షులు కేపీ వెంకటరమణ, కేపీ హరి, దొంతు సతీష్, నాగమల్లిఖార్జున తదితరులు డాక్టర్ యోగీశ్వర బాబును శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో క్లినిక్ సిబ్బంది, రోగులు, స్థానికులు పాల్గొన్నారు.



# మూడు ఆలయాల హుండీల ద్వారా రూ.2.32 లక్షల ఆదాయం

**వేంపల్లె సెప్టెంబరు 8 (కదిలించే వార్త):**

వేంపల్లె పట్టణంలోని శ్రీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం, అనుబంధ శ్రీ ఆంజనేయస్వామి, శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానాల శాశ్వత హుండీల లెక్కింపు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఏడు నెలల కాలానికి మూడు ఆలయాల హుండీల ద్వారా మొత్తం రూ.2,32,950 ఆదాయం సమకూరినట్లు కార్యనిర్వహణాధికారి కె. సుభాష్ తెలిపారు.శ్రీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం హుండీ ద్వారా రూ.85,009, శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం ద్వారా రూ.33,594, శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం హుండీ ద్వారా రూ.1,14,347 ఆదాయం వచ్చినట్లు ఆయన వెల్లడించారు. హుండీల్లో సుమారు 10 గ్రాముల బంగారం, 187 గ్రాముల వెండి వస్తువులు కూడా లభించినట్లు తెలిపారు.కార్యనిర్వహణాధికారి ఎం. మారుతి ప్రసాద్ పర్యవేక్షణలో హుండీలను తెరిచి లెక్కింపు చేపట్టారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ముఖ్య అర్చకులు శ్రీ వి. హరి ప్రవీణ్, ట్రస్టుబోర్డు సభ్యులు సునీల్, అద్దంకి రామయ్య, వరాలు, జ్యోతి, ఏపీజీబీ వేంపల్లె శాఖ బ్యాంకు సిబ్బంది, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# బాలల దత్తత చట్టబద్ధంగా ఉండాలి





**కదిలించే వార్త:- రణస్థలం సెప్టెంబర్ - 8,**

దత్తత, సమీప బంధువుల దత్తత (రిలేటివ్ అడాప్షన్), స్టెప్ పేరెంట్ అడాప్షన్, ఫోస్టర్ కేర్‌పై రణస్థలం లావేరు మండలాల పరిధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బందితో బాలల సంరక్షణపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. బాలల రక్షణ విభాగం వారు ఇప్పిలి లక్ష్మినాయుడు దత్తత, రిలేటివ్ అడాప్షన్, స్టెప్ పేరెంట్ అడాప్షన్, ఫోస్టర్ కేర్ మరియు ఫోస్టర్ అడాప్షన్‌లి అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇప్పిలి లక్ష్మీనాయుడు, బాలల రక్షణ అధికారి (ఎన్‌ఐసి) మాట్లాడుతూ బాలలకు సురక్షితమైన, ప్రేమపూర్వకమైన కుటుంబ వాతావరణాన్ని కల్పించేందుకు చట్టబద్ధమైన దత్తత ప్రక్రియను మాత్రమే అనుసరించాలని తెలిపారు. గ్రామాల్లో తల్లిదండ్రుల సంరక్షణకు దూరమైన, పిల్లలు ఎవరైనా ఉన్నట్లు గుర్తించినట్లయితే వెంటనే సంబంధిత అంగనవాడి కార్యకర్తలు, బాలల రక్షణ అధికారులకు లేదా చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098కు సమాచారం అందించాలని కోరారు. పిల్లలను బయట పడేయకుండా చట్టబద్ధంగా అప్పగించాలన్నారు. పిల్లలను వద్దనుకునే తల్లిదండ్రులు, అలాగే అవాంఛిత గర్భం కారణంగా పుట్టిన శిశువును సంరక్షించలేని అవివాహిత మహిళలు, ఎట్టి పరిస్థితుల్లోనూ శిశువును రోడ్లపై, చెత్తకుప్పల్లో, నిర్మానుష్య ప్రదేశాల్లో లేదా ఇతర ప్రమాదకర ప్రాంతాల్లో వదిలివేయరాదని సూచించారు. అటువంటి పరిస్థితుల్లో శిశువును బయట పడేయకుండా చట్టబద్ధమైన ప్రక్రియ ద్వారా బాలల సంక్షేమ సమితి శ్రీకాకుళం జిల్లా బాలల రక్షణ విభాగంకు అప్పగించవచ్చని తెలిపారు. ఈ విధంగా శిశువును సురక్షితంగా అప్పగించడం ద్వారా ఆ బిడ్డకు అవసరమైన సంరక్షణ, రక్షణ మరియు తదుపరి చట్టబద్ధమైన చర్యలు చేపట్టే అవకాశం ఉంటుందని వివరించారు. సంబంధిత వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచబడునన్నారు. అయితే శిశువును బయట పడేయడం, అక్రమంగా ఇతరులకు అప్పగించడం వంటి చర్యలకు పాల్పడకుండా, ముందుగా 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ లేదా సంబంధిత బాలల రక్షణ అధికారులను సంప్రదించాలని సూచించారు.

**-అనధికార దత్తతపై అప్రమత్తత అవసరమన్నారు.**

పిల్లలను చట్టబద్ధమైన ప్రక్రియకు విరుద్ధంగా వ్యక్తిగతంగా ఇచ్చిపుచ్చుకోవడం లేదా అనధికారికంగా దత్తత తీసుకోవడం వల్ల పిల్లల హక్కులు, గుర్తింపు మరియు భద్రతకు సంబంధించిన సమస్యలు తలెత్తే అవకాశం ఉందని అవగాహన కల్పించారు. గ్రామాల్లో ఎవరైనా పిల్లలను అనధికారికంగా దత్తత తీసుకున్నట్లు, పిల్లలను ఇచ్చిపుచ్చుకున్నట్లు లేదా పిల్లల భద్రతకు ముప్పు ఉన్నట్లు సమాచారం ఉంటే వెంటనే సంబంధిత అధికారులకు లేదా చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు సమాచారం అందించాలని కోరారు. దత్తత తీసుకోవాలనుకునే వ్యక్తులు, కుటుంబాలకు దత్తత ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించే దుకు ప్రతి పని దినాల్లో కౌన్సెలింగ్ సెషన్ ను జిల్లా మహిళా శిశు సంక్షేమం మరియు సాధికారిక అధికారిని వారి కార్యాలయం, 80 ఫీట్ రోడ్డు, వాంబే కాలనీ, శ్రీకాకుళంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దత్తత తీసుకోవాలనుకునే ఆసక్తి ఉన్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, దత్తతకు సంబంధించిన అర్హతలు, చట్టబద్ధమైన విధానం మరియు ఇతర సందేహాలపై పూర్తి సమాచారాన్ని పొందాలని కోరారు. గ్రామస్థాయిలో దత్తత అవసరమైన తల్లిదండ్రులు, అవాంచిత గర్భం దాల్చి, పిల్లను వద్దనుకున్న మహిళలు మరియు అనధికారకంగా పిల్లలను దత్తత స్వీకరించిన వ్యక్తులను గుర్తించి అధికారులకు సమాచారం అందించడంలో ఏఎన్ఎం ఆశా వర్కర్లులు కీలక పాత్ర పోషించాలని ఈ సందర్భంగా సూచించారు. అనంతరం ఏఎన్ఎం మరియు ఆశ వర్కర్లతో దత్తత పై అవగాహన పెంపొందించడానికి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లావేరు పి.హెచ్ సి వైద్యాధికారులు డా. జె. మౌనిక, వి.మణిభూషణ్, రావాడ పీహెచ్సీ వైద్యాధికారిని డాక్టర్ యామిని మరియు సిబ్బంది, ఒ ఆర్ డబల్యూ ఎ. గీత,, బ్రెడ్స్ ఎన్జీవో ప్రతినిధి తేజ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ ఉల్లంఘనలపై పోలీసుల కొరడా

**-వాహన తనిఖీలు ముమ్మరం.. ఈ-చలాన్ల నమోదు**

**వేంపల్లె సెప్టెంబరు 8 (కదిలించే వార్త):**

వేంపల్లె పట్టణంలో పోలీసులు వాహన తనిఖీలు ముమ్మరం చేశారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై ఈ-చలాన్లు నమోదు చేసినట్లు సీఐ నరసింహులు తెలిపారు. వాహనదారులు నిబంధనలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని సూచించారు.తనిఖీల సందర్భంగా వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వాహనాలకు చెల్లుబాటు అయ్యే ఇన్సూరెన్స్ ధ్రువపత్రాలు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అతివేగానికి దూరంగా ఉండాలని కోరారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని సీఐ నరసింహులు పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను



గణనీయంగా తగ్గించవచ్చున్నారు. నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులపై చర్యలు తీసుకోవడంతో పాటు తనిఖీలు నిరంతరం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# బ్రహ్మోత్సవాలకు తిరుపతిలో పటిష్ట ఏర్పాట్లు

**-భక్తుల భద్రత, సౌకర్యాలకు అత్యధిక ప్రాధాన్యత సిహెచ్ వెంకయ్య చౌదరి**

**-టీటీడీ, జిల్లా యంత్రాంగం సమన్వయంతో సమగ్ర కార్యాచరణ**

**తిరుమల కదిలించే వార్త 8 సెప్టెంబర్**

తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించేందుకు టీటీడీ, తిరుపతి జిల్లా యంత్రాంగం, పోలీసు తదితర అన్ని శాఖలు సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు చేవదుతున్నట్లు టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి తెలిపారు. జిల్లా కలెక్టర్ , జిల్లా ఎస్పీ తదితర అధికారులతో కలిసి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను టిటిడి అదనపు ఈవో మంగళవారం తిరుపతిలో పరిశీలించారు. ఈ సందర్భంగా టీటీడీ అదనపు ఈవో సి. హెచ్. వెంకయ్య చౌదరి మాట్లాడుతూ, తిరుమలలో భక్తుల రద్దీ నేపథ్యంలో భక్తులు సౌకర్యవంతంగా స్వామివారి వాహనసేవలను వీక్షించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. తిరుపతిలోని వివిధ ప్రాంతాల్లో పార్కింగ్, హోల్డింగ్ పాయింట్లు, అన్నప్రసాదం, తాగునీరు, మరుగుదొడ్లు, విశ్రాంతి సౌకర్యాలు, ప్రజా రవాణా వంటి సదుపాయాలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు. భక్తుల రద్దీ, పరిస్థితులకు అనుగుణంగా తక్షణ నిర్ణయాలు తీసుకునేలా కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. జిల్లా యంత్రాంగం, టీటీడీ, పోలీసు, మున్సిపల్, రవాణా, ఆరోగ్య తదితర శాఖలు ఒకే బృందంగా పనిచేసేలా కమాండ్ కంట్రోల్ వ్యవస్థను అనుసంధానం చేయనున్నట్లు తెలిపారు. గత బ్రహ్మోత్సవాల అనుభవాలను పరిగణనలోకి తీసుకుని అవసరమైన మార్పులు, అదనపు ఏర్పాట్లు చేపట్టామని, భక్తుల భద్రత, సౌకర్యాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. సోషల్ మీడియాలో వచ్చే సమాచారంపై తక్షణమే స్పందించేలా ప్రత్యేక రెస్పాన్సివ్ టీమ్, అలాగే విపత్తు నిర్వహణ, అత్యవసర స్పందన బృందాలను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా యంత్రాంగం, టీటీడీ సమన్వయంతో రానున్న బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమష్టిగా కృషి చేస్తాయని ఆయన వివరించారు. భక్తుల కోసం హోల్డింగ్ పాయింట్లు, స్క్రీన్ల ఏర్పాటు. జిల్లా కలెక్టర్ తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వేంకటేశ్వర్ మాట్లాడుతూ, బ్రహ్మోత్సవాల నేపథ్యంలో టీటీడీ, జిల్లా యంత్రాంగం సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. తిరుపతిలోని పలు ప్రాంతాల్లో భక్తుల కోసం పార్కింగ్, హోల్డింగ్ పాయింట్లు ఏర్పాటు చేసి, తిరుమలలో రద్దీకి అనుగుణంగా భక్తులను నియంత్రించనున్నట్లు చెప్పారు. ఆయా ప్రాంతాల్లో పెద్ద స్క్రీన్ల ద్వారా స్వామివారి వాహనసేవలను భక్తులు వీక్షించేలా ఏర్పాట్లు చేయడంతో పాటు అన్నప్రసాదం, తాగునీరు, మరుగుదొడ్లు తదితర సౌకర్యాలు కల్పించనున్నట్లు చెప్పారు. టీటీడీతో నిరంతర సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపడుతోందని కలెక్టర్ పేర్కొన్నారు.

**-కెమెరాలు, డ్రోన్లతో సమగ్ర నిఘా - జిల్లా ఎస్పీ**

తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు మాట్లాడుతూ, బ్రహ్మోత్సవాల విజయవంతమైన నిర్వహణకు టీటీడీ, పోలీసు, రెవెన్యూ, జిల్లా యంత్రాంగాలు సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. తిరుమలలో పార్కింగ్ పరిమితుల దృష్ట్యా తిరుపతిలోని ఎంపిక చేసిన ప్రాంతాల్లో పార్కింగ్ సదుపాయాలు కల్పించి, అక్కడి నుంచి భక్తుల రవాణాకు ఆర్టీసీ బస్సులను అందుబాటులో ఉంచనున్నట్లు చెప్పారు. క్రౌడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా రైల్వే స్టేషన్, బస్‌స్టాండ్, అలిపిరి, శ్రీవారిమెట్టు తదితర కీలక ప్రాంతాలను తిరుపతి కమాండ్ కంట్రోల్ ద్వారా కెమెరాలు, డ్రోన్లతో నిరంతరం పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. తిరుమలలో ఔటర్, ఇన్నర్ రింగ్ రోడ్లను సమర్థవంతంగా వినియోగించడంతో పాటు సుమారు 3,000 కెమెరాల ద్వారా భక్తుల రద్దీ, భద్రతను పర్యవేక్షించనున్నట్లు వివరించారు.

**-భక్తుల భద్రతకు మరింత పటిష్ట చర్యలు**

టీటీడీ సీవీఎస్వో మురళీకృష్ణ మాట్లాడుతూ, బ్రహ్మోత్సవాల సందర్భంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చే భక్తులకు ఎలాంటి



అసౌకర్యం కలగకుండా తిరుపతిలోని వివిధ ప్రాంతాల్లో పార్కింగ్, రవాణా, భద్రతా ఏర్పాట్లను పరిశీలించినట్లు తెలిపారు. ఆయా ప్రాంతాల్లో టీటీడీ విజిలెన్స్, సెక్యూరిటీ, పోలీసు సిబ్బందితో పాటు ఆర్టీసీ సేవలను సమన్వయం చేసి భక్తులకు మెరుగైన సేవలు అందించనున్నట్లు చెప్పారు.అలిపిరిలో ఏర్పాటు చేసిన ాూచీూ=, ఖీ=ూ కెమెరాలను తిరుమల ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేశామని, డేటాబేస్‌లోని సుమారు 1,500 మంది నేరస్థులను గుర్తించేలా వ్యవస్థను సిద్ధం చేసినట్లు వివరించారు. తిరుమల, తిరుపతిలోని కమాండ్ కంట్రోల్, సబ్ కంట్రోల్ కేంద్రాలను అనుసంధానించి వాహనాల రాకపోకలు, పార్కింగ్ సామర్థ్యాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ భక్తుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. తిరుపతిలో పార్కింగ్, ట్రాఫిక్, రవాణా తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు ఏర్పాట్లను వివరించారు. అనంతరం దేవలోక్, భారతీ విద్యా భవన్, అలిపిరి చెక్‌పాయింట్ తదితర ప్రాంతాల్లో పర్యటించి పార్కింగ్, హోల్డింగ్ పాయింట్ల ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈవోలు డా. ఎ. శరత్, వి. గోపినాథ్, సీఈ మహనోరం, విజీవో గిరిధర తదితర అధికారులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజల్లోకి గట్టిగా తీసుకెళ్లాలి





**-స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి**

**-జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి ,**

**-ఎంపీ అవినాష్ రెడ్డి. కమలాపురం ఇన్ చార్జ్ నరేన్ రామాంజులరెడ్డి.**

**కమలాపురం కదిలించే వార్త సెప్టెంబర్ 08**

కమలాపురం స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ పార్టీ నాయకులతో కార్యకర్తలతో జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి ఎంపీ అవినాష్ రెడ్డి ఇంచార్జ్ నరేన్ రామానుజులరెడ్డి నిర్వహించారు ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలని నాయకులను కోరారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. అనంతరం కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజల్లోకి గట్టిగా తీసుకెళ్లాలి. క్రింది స్థాయి నాయకులు కార్యకర్తల నుంచి పై స్థాయి వరకు సమన్వయంతో పని చేసే విధంగా మలుచుకోవాలన్నారు. స్థానిక సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకుని వాటికి అండగా ఉండాలి. కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజా వ్యతిరేకతను దృష్టిలో పెట్టుకుని ప్రజలతో మమేకం వై ఉండాలన్నారు కమలాపురం స్థానిక నాయకులు మట్టి ఇసుకలో దోచుకున్న డబ్బుతో స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవాలనుకుంటున్నారు. అలాంటి పరిస్థితుల ఉండవు వైయస్సార్ సిపి గట్టిగా పోరాడుతుంది. అంతేకాకుండా అండగా మేముంటాం స్థానిక సంస్థ ఎన్నికలకు సిద్ధమవుతాం. కూటమి ప్రభుత్వంలో ప్రశ్నిస్తే భౌతిక దాడులకు దిగుతుందన్నారు అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. గత ప్రభుత్వంలో వైయస్ జగన్ కార్యకర్తలకు అన్యాయం జరిగిందంటూ పలుమార్లు యనే స్వయంగా చెప్పారు. కానీ జగన్ 2.0 లో కార్యకర్తలకే పెద్దపీట వేస్తానని ఒప్పుకున్నారు. వైయస్ జగన్ సీఎం కావడానికి సమన్వయంతో మనమందరం కలసికట్టుగా కృషి చేయాలన్నారు పార్టీ నాయకులు గాని కార్యకర్తల గాని అన్యాయం జరిగితే పార్టీ అండగా ఉంటుంది. ఈ కార్యక్రమంలో రాజోలి వీరారెడ్డి. దుగ్గాయపల్లి మల్లికార్జునరెడ్డి రెడ్యం సుబ్బారెడ్డి ఆరు మండలాల పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తుడు మరిచిపోయిన రూ.5 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, నగదు అప్పగింత

**తిరుమల కదిలించే వార్త 8 సెప్టెంబర్**



తిరుమలకు వెళ్తున్న తమిళనాడుకు చెందిన భక్తుడు పి. కార్తికేయన్ సోమవారం సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో చెక్‌పాయింట్ వద్ద తన బ్యాగును పొరపాటున మరిచిపోయి తిరుమలకు వెళ్లారు. వెంటనే సిబ్బంది బ్యాగును గుర్తించి, అందులో లభించిన వివరాల ఆధారంగా భక్తుడిని సంప్రదించి చెక్‌పాయింట్ వద్దకు రావాలని సమాచారం అందించారు. భక్తుడు బ్యాగులోని వస్తువులను సరిగ్గా గుర్తించి ధృవీకరించిన అనంతరం బ్యాగును సురక్షితంగా ఆయ నకు అప్పగించారు. బ్యాగులో రూ.10,900 నగదుతో పాటు రెండు గాజులు, ఒక బంగారు గొలుసు, రెండు బంగారు ఉంగరాలు ఉన్నాయి. వీటి మొత్తం విలువ సుమారు రూ.5 లక్షలు ఉంటుందని టిటిడి సెక్టార్ -5 ఏవీఎస్వో రమేష్ తెలిపారు. టిటిడి విజిలెన్స్ అధికారులు, సిబ్బంది చూపిన అప్రమత్తత, నిజాయితీతో విలువైన వస్తువులను సురక్షితంగా తిరిగి అందజేయడంపై భక్తుడు కృతజ్ఞతలు తెలిపారు.

## తిరుపతిలో జోయల్ నిధి నూతన షోరూం ప్రారంభం

**-ఆర్‌సీ రోడ్డులో ప్రారంభోత్సవం రాష్ట్ర హస్తకళలు సంఘం చైర్మన్ హరి ప్రసాద్**

**తిరుపతి రూరల్ కదిలించే వార్త 8 సెప్టెంబర్**



తిరుపతిలో పట్టణంలోని ఆర్‌సీ రోడ్డులో జోయల్ నిధి పేరుతో నూతన జ్యువలరీ షోరూం సోమవారం ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర హస్త కళలు సంఘం చైర్మన్ వసుపులేటి హరి ప్రసాద్. రాష్ట్ర యాదవ సంఘం చైర్మన్ నరసింహ యాదవ్ కేవీ సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకు బంగారం ధరలు పెరుగుతున్న నేపథ్యంలో వినియోగదారులకు అందుబాటులో ఉండే విధంగా నాణ్యమైన బంగారు, వెండి ఆభరణాలతో పాటు ఫ్యాషన్ జ్యువలరీని అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. 2020 నుంచి ఆన్‌లైన్ బిజినెస్ నిర్వహిస్తున్నామని, ప్రస్తుతం బంగారు, వెండి ఆభరణాలతో పాటు ఫ్యాషన్ జ్యువలరీ రంగంలో తమ వ్యాపారాన్ని విస్తరిస్తున్నట్లు కేవీ సత్యనారాయణ వివరించారు. వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా వివిధ రకాల ఆభరణాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. తమ షోరూంలో 9, 14, 18, 22 క్యారెట్ల బంగారు ఆభరణాలు లభిస్తాయని, ఆభరణాలకు హాల్‌మార్క్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండే ధరలు, నాణ్యతతో సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. సంఘ సేవలోనూ ముందుంటా వెండి, బంగారు మార్చ్ అసోసియేషన్‌లో తిరుపతి, అన్నమయ్య, చిత్తూరు, నెల్లూరు జిల్లాలకు సంబంధించి గతంలో అధ్యక్షుడిగా, ఉపాధ్యక్షుడిగా, కార్యదర్శిగా పనిచేసిన అనుభవం ఉందని కేవీ సత్యనారాయణ తెలిపారు. ప్రస్తుతం తిరుపతి పరిధిలోని మూడు జిల్లాలకు అధ్యక్షుడిగా కొనసాగుతున్నట్లు చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు అసోసియేషన్ సభ్యులకు ఏదైనా సమస్య ఎదురైతే వాటిని పరిష్కరించే దిశగా తాను ముందుంటానని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ షోరూంను సందర్శించి, తమ అభిరుచులకు అనుగుణంగా ఆభరణాలను ఎంపిక చేసుకోవాలని కోరారు. జోయల్ నిధి నూతన షోరూం ప్రారంభంతో ఆర్‌సీ రోడ్డులో మరో జ్యువలరీ సంస్థ అందుబాటులోకి వచ్చినట్లయింది. ప్రారంభోత్సవ కార్యక్రమంలో వ్యాపారులు, అసోసియేషన్ సభ్యులు, వినియోగదారులు పాల్గొన్నారు.

## మట్టి గణపతులను పూజిద్దాం... పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములమవుదాం.కమిషనర్ ఎం.జయకృష్ణ పిలుపు.



**తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 8 సెప్టెంబర్**

తిరుపతిలో నగర ప్రజలందరూ మట్టి గణపతులను పూజించి పర్యావరణ పరిరక్షణలో ఇతోధికంగా భాగస్వాములు కావాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ ప్రజలకు పిలుపునిచ్చారు ఇందిరామైదానం లోని స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన వినాయక చవితి మంటపాల అనుమతుల మంజూరు హెల్ప్ లైన్ సెంటర్ ను మంగళవారం కమిషనర్ సందర్శించారు. వినాయక చవితికి మంటపాల అనుమతుల ధ్రువపత్రాలను మంజూరు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నిమజ్జన ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో ఈ కేంద్రం ఏర్పాటు చేయడం సంతోషకరమని తెలుపారు. నగరంలో వినాయక చవితి వేడుకలు భక్తిబావంతో జరుపుకునేందుకు అందరూ సహకరించాలని తెలిపారు. చవితి వేడుకలు నిర్వహించే వారు మంటపాల ఏర్పాటుకు అన్ని విభాగాల అధికారుల కార్యాలయాలకు వెళ్లకుండా ఒకే చోట అన్ని అనుమతులు ఇచ్చేలా ఈ సింగిల్ విండో కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నిర్వాహకులు అందరూ ఇక్కడ అనుమతులు తప్పకుండా తీసుకోవాలని తెలిపారు. నగరంలో చవితి వేడుకల నిర్వహణపై ఇప్పటికే పలు సూచనలు, నిబంధనలు తెలియజేయడం జరిగిందని తెలిపారు. అందరూ వాటిని తప్పకుండా పాటించాలని, భక్తి భావంతో ఆనందంగా వినాయక చవితి వేడుకలు నిర్వహించాలని తెలిపారు. నిమజ్జనం రోజు ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా జాగ్రత్తలు పాటించాలని, ఉత్సవ కమిటీ నిబంధనలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పిడిసిఎల్ సూపరింటెండెంట్ ఇంజినీర్ చంద్రశేఖర్, ఉత్సవ కమిటి కన్వీనర్ సామంచి శ్రీనివాస్, సభ్యులు ఆర్.సి.మునికృష్ణ, నవీన్ కుమార్ రెడ్డి, గుండాల గోపినాథ్, మాంగాటి గోపాల్ రెడ్డి, పలువురు పాల్గొన్నారు.

## శ్రీవారి ఆలయంలో ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుమల కదిలించే వార్త 8 సెప్టెంబర్**



తిరుమల శ్రీవారి ఆలయంలో మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా జరిగింది. టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు, టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, ఆలయ అర్చకులు, అధికారులు, సిబ్బంది ఆలయ శుద్ధి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు ఈవో మీడియాతో మాట్లాడుతూ సెప్టెంబరు 15 నుండి 23వ తేదీ వరకు శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగనున్నాయని, ఇందుకు అవసరమైన ఏర్పాట్లన్నీ పూర్తి చేసినట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలు, ఉగాది, ఆణివార ఆస్థానం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆగమానుసారంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఆలయంలోని ఆనందనిలయం మొదలుకొని బంగారువాకిలి వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉప దేవాలయాలు, ప్రసాదాల పోటు, ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పుతోపాటు పూజాసామగ్రిని శుద్ధి చేసినట్టు తెలిపారు. కాగా, ఆలయంలో ఉదయం 6 నుండి ఉదయం 10 గంటల వరకు శుద్ధి కార్యక్రమాన్ని అర్చకులు ఆగమోక్తంగా నిర్వహించారు. ఈ సమయంలో స్వామివారి మూలవిరాట్టును వస్త్రంతో పూర్తిగా కప్పి వేశారు. శుద్ధి పూర్తి అయిన అనంతరం నామకోపు, శ్రీ చూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం స్వామివారి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆ తరువాత భక్తులను దర్శనానికి అనుమతించారు. ఈ కార్యక్రమంలో పలువురు బోర్డు సభ్యులు, సీవీఎస్వో మురళీకృష్ణ, డిప్యూటీ ఈవో భాస్కర్, తదితర అధికారులు పాల్గొన్నారు.

# టీడీపీ లీడర్ షిప్ కాంక్లేవ్ లో ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్

-జిల్లా నేతలతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్

-పొలిటికల్ కమ్యునికేషన్?పై చర్చ - ఎల్ నినోపై అవగాహన







మంగళగిరి, కదిలించే వార్త, సెప్టెంబర్ 08 :

మంగళగిరి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన 2వ రోజు టీడీపీ లీడర్ షిప్ కాంక్లేవ్ కార్యక్రమంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ పాల్గొన్నారు. డీపీ జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లాలోని ఎమ్మెల్యేలు, అధ్యక్షులు ఇతర ముఖ్య నాయకులతో కలిసి ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ పాల్గొన్నారు. పార్టీని మరింత బలోపేతం చేయడం, ప్రజలకు మరింత చేరువగా పనిచేయడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు-అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లడం, క్షేత్రస్థాయిలో పార్టీని పటిష్టం చేయడం వంటి పలు ముఖ్యమైన అంశాలపై అధ్యక్షుడు చంద్రబాబు, నారా లోకేష్ దిశా నిర్దేశ్యం చేశారు. సుస్థిర అభివృద్ధి, ప్రజాసేవలు, సుపరిపాలన, పొలిటికల్ కమ్యునికేషన్?పై చర్చ - ఎల్ నినోపై అవగాహన, స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధతపై చర్చించారు. అధినేత చంద్రబాబు నాయకత్వ సామర్థ్యం పెంపుపై దిశానిర్దేశం చేశారు. అలాగే సమష్టి కార్యాచరణపై సూచనలు చేశారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న బాలుడికి మురళీకృష్ణంరాజు ఆర్థిక సాయం

-ధర్మవరంలో పర్యటించి పండు ఆరోగ్య పరిస్థితిపై ఆరా

-వైద్య ఖర్చుల కోసం రూ.5 వేల సాయం



ప్రత్తిపాడు, సెప్టెంబర్ 8 (కదిలించే వార్త)

మండలంలోని ధర్మవరం గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి,నరసాపురం పార్లమెంట్ పరిశీలకుడు,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణంరాజు మంగళవారం పర్యటించారు.మాజీ పంచాయతీ వార్డు సభ్యులు గుబ్బల శ్రీకన్య కుమార్ కుమారుడు పండు ఇటీవల వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మురళీకృష్ణంరాజు అతడిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ధైర్యం చెప్పి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు.కుటుంబానికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో కోలా తాతబాబు, జువ్వల దొరబాబు, వార్డు సభ్యుడు యాళ్ల ఏసుబాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు జువ్వల ముసలయ్య,రాపా అప్పన్న, కుదుముల శ్రీను, బత్తిన సామ్యూల్, జువ్వల రాజు తదితరులు పాల్గొన్నారు.

# అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు చేయాలి

-ప్రత్తిపాడు న్యాయవాదులు

-న్యాయవాదుల భద్రత, సంక్షేమం కోసం ప్రత్యేక చట్టం తక్షణమే అమలు చేయాలని డిమాండ్




ప్రత్తిపాడు,సెప్టెంబర్ 8 (కదిలించే వార్త) :

న్యాయవాదుల రక్షణ కోసం అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం న్యాయవాదులు నిరసన చేపట్టారు.ప్రత్తిపాడు జూనియర్ సివిల్ జడ్జి లంక గోపినాథ్‌కు వినతిపత్రం అందించి కోర్టు విధులను బహిష్కరించారు.బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజాల చిట్టిబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాజాల చిట్టిబాబు మాట్లాడుతూ న్యాయవాదులు వృత్తి విధులు నిర్వహించే సమయంలో ఎదుర్కొంటున్న దాడులు, బెదిరింపుల నుంచి రక్షణ కల్పించేందుకు ప్రత్యేక చట్టం అత్యవసరమన్నారు.న్యాయవాదుల భద్రత,సంక్షేమం,వృత్తి గౌరవాన్ని కాపాడేందుకు అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బార్ ట్రెజరర్ అవసరాల దేవి,స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ మంచికంటి శ్రీనివాస భారతి,ఎగ్జిక్యూటివ్ సభ్యుడు రాయి అచ్యుత రామారావు,బార్ మాజీ అధ్యక్షులు చిట్టంశెట్టి పుల్లయ్య,బుగత వెంకట శివన్నారాయణ,సీనియర్ న్యాయవాదులు పలివెల నాగేంద్ర రాజు,కాపుశెట్టి శ్రీనివాసరావు,ఆకాశపు మల్లేశ్వరరావు,రెడ్నం వెంకటరెడ్డి,దాడి రవిచంద్ర, జోగా ప్రసాద్,అలమండ రాఘవ స్వామి,వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

# వినాయక చవితి నిమజ్జనానికి డీజేలు, ఆర్కెస్ట్రాలకు నో .. నో...

-ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహించాలి

-సీఐ మోహన్,ఎస్ఐ శ్రీనివాసులు....

కమలాపురం కదిలించే వార్త సెప్టెంబర్ 08

కమలాపురం మండలంలోని ప్రతి గ్రామంలో కూడా వినాయక చవితి పండుగను ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని సీఐ మోహన్ కోరారు. కడప జిల్లా ఎస్పీ నచ్చికేత్ విశ్వనాథ్ కడప డిఎస్ పి ఈ. బాలస్వామిరెడ్డి ఆదేశాల మేరకు మండలంలో వినాయక నిమజ్జనం సందర్భంగా పలు నిబంధనలు అమలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. నిమజ్జనం రోజున డీజేలు ఆర్కెస్ట్రాలకు ఎలాంటి అనుమతి ఉండదని సీఐ స్పష్టం చేశారు. పండుగ సందర్భంగా ఎలాంటి గొడవలు, అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రతి ఒక్కరూ సంయమనంతో వ్యవహరించాలని తెలిపారు. భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలను నిర్వహించి, శాంతియుత వాతావరణాన్ని కాపాడాలని కోరారు. వాహనదారులు నిబంధన లు పాటించాలని, వినాయక స్వామివారి నిమజ్జన ఊరేగింపులో ట్రాక్టర్, లారీ, ఆటో తదితర వాహనాలను నడిపే డ్రైవర్లు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే



డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సీఐ తెలిపారు. వాహనాలను జాగ్రత్తగా నడుపుతూ ఎలాంటి ప్రమాదాలకు అవకాశం లేకుండా చూడాలని తెలిపారు. విగ్రహాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, వినాయక విగ్రహాలను ఏర్పాటుచేసిన నిర్వాహకులు భద్రతా చర్యల్లో భాగంగా ఆయా ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సీఐ తెలిపారు. విగ్రహం నిమజ్జనం పూర్తయ్యే వరకు నిర్వాహకులు, వాలంటీర్లు అక్కడే ఉండి భద్రతా చర్యలను పర్యవేక్షించాలని తెలిపారు. వినాయక చవితి పండుగను ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సోదరభావంతో,



ప్రశాంతంగా నిర్వహించేందుకు కమలాపురం మండల ప్రజలు, వినాయక ఉత్సవ నిర్వాహకులు పోలీసు శాఖకు సహకరించాలని సీఐ విజ్ఞప్తి చేశారు. పోలీసులు తెలిపిన నిబంధనలను ప్రతి వినాయక ఉత్సవ కమిటీ సభ్యుడు, భక్తుడు తప్పనిసరిగా పాటించాలని, పండుగను ఆనందంగా మరియు ప్రశాంతంగా జరుపుకోవాలని ఆయన తెలిపారు. విద్యుత్ శాఖ ఏఈ చాంద్ బాషా మాట్లాడుతూ వినాయక మండపాలకు సంబంధిత చలానా కట్టాలని ఆయన అన్నారు అలాగే విద్యుత్ ప్రమాదాలు జరగకుండా విగ్రహాలను కరెంటు లైన్ లకు దూరంగా ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. ఈ ప్లీజ్ కమిటీ సమావేశంలో వినాయక విగ్రహ కమిటీ వారు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి బోయల ఎస్టి పునరుద్ధరణపై మంత్రి సత్యకుమార్ యాదవ్ తో భేటీ - సానుకూలంగా స్పందించిన మంత్రి

● వాల్మీకి బోయల ఎస్టి హోదా పునరుద్ధరణకు కృషి చేస్తా

ధర్మవరం, కదిలించే వార్త, సెప్టెంబర్ 08:--

సుదీర్ఘకాలంగా వాల్మీకి బోయ సామాజిక వర్గ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య అయిన ఎస్టీ పునరుద్ధరణ అంశంపై నేడు రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్, వాల్మీకి సామాజిక వర్గ నాయకులతో ఎన్డీఏ కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వాల్మీకి నాయకులు మంత్రి గారికి తమ గోడును వినిపించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒకే కులం రెండు రిజర్వేషన్లుగా (బీసీ-ఏ మరియు ఎస్టీ) ఉండటం వలన వాల్మీకి బోయ సామాజిక వర్గ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ గందరగోళం వల్ల విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో తమకు తీవ్ర అన్యాయం జరుగుతోందని తెలిపారు. జాతీయ స్థాయిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తో, కేంద్ర హోంమంత్రి అమిత్ షా తో అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్న మంత్రి సత్యకుమార్ యాదవ్ గారే తమ చిరకాల ఆకాంక్ష అయిన ఎస్టీ పునరుద్ధరణ అంశాన్ని వారి దృష్టికి తీసుకువెళ్లి తగు న్యాయం చేయాలని వాల్మీకి నాయకులు కోరారు. వాల్మీకి నాయకులతో జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, మీ సమస్యను నేను పూర్తిగా అర్థం చేసుకున్నాను. వాల్మీకి బోయ సామాజిక వర్గానికి న్యాయం జరగాలన్న మీ ఆకాంక్షను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,



ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లా దృష్టికి తీసుకెళ్తాను. అవసరమైన స్థాయిలో కేంద్ర ప్రభుత్వ పెద్దలతో కూడా ఈ అంశంపై చర్చించి, వాల్మీకి బోయల వా హోదా అంశానికి పరిష్కారం లభించేలా నా వంతు కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు. వాల్మీకి బోయ సామాజిక వర్గం అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, సామాజికంగా, విద్యాపరంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. ఈ సమావేశంలో వాల్మీకి సామాజిక వర్గ రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో తెలుగుదేశం లీడర్ షిప్ కాన్క్లేవ్

-రెండు రోజుల కార్యక్రమంలో పాల్గొన్న జ్యోతుల నవీన్,జగ్గంపేట ఎమ్మెల్యే,జ్యోతుల నెహ్రూ

జగ్గంపేట సెప్టెంబర్ 8 (కదిలించే వార్త) :

తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలుగుదేశం లీడర్ షిప్ కాన్క్లేవ్ 7, 8 తేదీల్లో మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా జరుగుతోంది.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించిన ఈ రెండు రోజుల శిక్షణ తరగతులు రెండో రోజు మరింత ఉత్సాహంగా కొనసాగాయి.రెండు రోజుల కార్యక్రమంలో కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్, జగ్గంపేట శాసనసభ్యుడు , పొలిట్ బ్యూరో సభ్యుడు జ్యోతుల నెహ్రూ పాల్గొన్నారు.పార్టీ నాయకత్వం, భవిష్యత్ కార్యాచరణపై జరిగిన చర్చల్లో చురుకుగా పాల్గొన్నారు.రెండో రోజు ముఖ్యాంశాలు సెషన్ 6 సుస్థిర అభివృద్ధి,ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి నమూనాలు, పీపీపీ విధానం, వయబిలిటీ గ్యాప్ ఫండింగ్, హైదరాబాద్, అమరావతి అభివృద్ధి నమూనాలపై లోతైన చర్చ జరిగింది.సెషన్ 7 - ప్రజలకు ప్రభుత్వ సేవలు, పాలనా విధానం స్వర్ణాంధ్ర 2047 విజన్ కు అనుగుణంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధానాలు, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ పై వివరణ.సెషన్ 8 రాజకీయ సమాచార ప్రచారం, ప్రజలతో అనుసంధానం ప్రజలతో ఓపిగ్గా, స్పష్టతతో మెలగడం, మై టీడీపీ, సోషల్ మీడియా వినియోగం, కంటెంట్ తయారీలో క్యాడర్ భాగస్వామ్యంపై శిక్షణ.సెషన్ 9 ఎల్ నినో అవగాహన వర్షాభావ పరిస్థితులు, వ్యవసాయం, రిజర్వాయర్లు, భూగర్భ జలాలపై ప్రభావం, రాయలసీమ, కోస్తా, ఉత్తరాంధ్ర ప్రాంతాల వారీగా పంటలపై ప్రభావంపై అధ్యయనం.సెషన్ 10 - స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నాహం డీలిమిటేషన్ నుంచి పోలింగ్ వరకు ఎన్నికల ప్రక్రియ, ఏకాభిప్రాయంతో అభ్యర్థుల ఎంపిక, మిత్రపక్షాలతో సమన్వయం, ప్రతిపక్షాల వ్యూహాలను తిప్పికొట్టడం, పోలింగ్ రోజు సన్నద్ధతపై



దిశానిర్దేశం.చివరగా ఐటీ శాఖ మంత్రి, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ముగింపు సందేశంతో కాన్క్లేవ్ విజయవంతంగా ముగిసింది.

# మట్టి వినాయకుడిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

-పర్యావరణ మిత్ర గంగాధర్

గండేపల్లి సెప్టెంబర్ 8 (కదిలించే వార్త)

గండేపల్లి మండలం సూరంపాలెం వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని పూజకు అందరూ మట్టివినాయక ప్రతిమలను వినియోగించి పర్యావరణాన్ని పరిరక్షించాలి అని ఆదిత్య యూనివర్సిటీ ప్రెస్ రిలేషన్ ఆఫీసర్ జాతీయ పర్యావరణ మిత్ర అవార్డు గ్రహీత,పెదబ్రహ్మదేవం శ్రీ శారదా రామకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు తోటకూర గంగాధర్ కోరారు.మనం చేసే పూజ వల్ల మనకు మన తోటివారికి,సమాజానికి కూడా మేలు కలిగినప్పుడే భక్తి,ముక్తి,ఆనందం అని,ఆడంబరాలకు పోయి ప్రకృతికి హాని కలిగించే ఖరీదైన రంగు రంగు పాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారు చేసిన విగ్రహాలు వినియోగించి పర్యావరణానికి హాని చేయవద్దు అని అన్నారు.మట్టిలో నీటిలో త్వరితముగా కరిగిపోయే మట్టి వినాయక ప్రతిమలను వినియోగించాలని ఇతర పదార్థాలతో చేసిన విగ్రహాలు వినియోగించి మన భావితరాలకు ముప్పు కొనితేవడం మంచిది కాదని,పర్యావరణ సంబంధమైన వినాయక చవితి పర్యావరణ హితంగా జరిపి ప్రకృతిని కాపాడాలని అన్నారు.విజ్ఞులైన ప్రతి ఒక్కరుబాధ్యత తో ఈ విషయమై శ్రద్ధ వహించి పర్యావరణ పరిరక్షణకు నడుం కట్టాలి అని పిలుపునిచ్చారు.ఈ విషయం పై ప్రజలలో అవగాహన కల్పించేందుకు గత 20 సంవత్సరాలుగా శ్రీ శారదా రామకృష్ణ సేవా సమితి,పెదబ్రహ్మదేవం వారి ఆధ్వర్యంలో వినాయక మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.యువత, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ అధికారులు, నాయకులు ప్రతి ఒక్కరు మట్టి వినాయక ప్రతిమలు వినియోగించే విధంగా ప్రజలలో అవగాహన కలిగించి పర్యావరణ పరిరక్షణకు కృషి



చేయాలని గంగాధర్ కోరారు.

# జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం







జగ్గంపేట సెప్టెంబర్ 8 (కదిలించే వార్త)

జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వైస్ ప్రిన్సిపాల్, సి.హెచ్.బాలరాజు ఆధ్వర్యంలో ఆంగ్ల, తెలుగు విభాగాధిపతులు సంయుక్తంగా అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని గురించి విద్యార్థులకు అక్షరాస్యత ప్రాధాన్యతపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని, “అక్షరాస్యత ఉజ్వల భవిష్యత్తుకు మార్గం” అనే సందేశంతో విద్యార్థులకు ప్రసంగం నిర్వహించారు.అక్షరాస్యత అనేది కేవలం చదవడం, రాయడం మాత్రమే కాదని, జ్ఞానం, నైపుణ్యాలు, అవకాశాలకు అది ద్వారం వంటిదని వివరించారు. అక్షరాస్యత వ్యక్తుల్లో ఆలోచనా సామర్థ్యాన్ని పెంపొందించి, సమాజ అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఆధునిక ప్రపంచంలో సాంకేతికత, సమాచారం వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరికీ అక్షరాస్యత మరింత అవసరమని తెలిపారు.తదుపరి ఆంగ్ల అధ్యాపకుడు వై. ఎ.ఎస్. శ్రీనివాస్ విద్యార్థులను ఉద్దేశించి సమాజంలో అక్షరాస్యతపై అవగాహన పెంపొందించడంలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. ముఖ్యంగా విద్యా అవకాశాలకు దూరంగా ఉన్న వర్గాలకు విద్యను చేరువ చేయడం ద్వారా సమానత్వం, సామాజిక అభివృద్ధికి తోడ్పడవచ్చని వివరించారు. అక్షరాస్యత ప్రతి వ్యక్తి యొక్క మానవ హక్కు అని, విద్యావంతమైన సమాజమే బలమైన మరియు శాంతియుతమైన భవిష్యత్తును నిర్మించగలదని పేర్కొన్నారు.తదుపరి తెలుగు అధ్యాపకురాలు డా. డి. సత్యలత విద్యార్థులను ఉద్దేశించి విద్యార్థుల్లో చదువు పట్ల ఆసక్తిని, సామాజిక బాధ్యతను మరియు అక్షరాస్యత విలువపై అవగాహనను పెంపొందించే ప్రయత్నం జరిగింది. అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా “అక్షరాస్యత మనసులను తెరుస్తుంది. ప్రజలను శక్తివంతం చేస్తుంది. బలమైన రేపటిని నిర్మిస్తుంది” అనే సందేశాన్ని అందించారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (DE)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sal Nagar. Anantapur. ANANTAPUR (DE).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710

# కోటిన్నర రూపాయల విలువైన 12 కిలోల హాషిష్ ఆయిల్ స్వాధీనం

### ముగ్గురు పెడ్లర్లు అరెస్టు

**హైదరాబాద్** నాలుగో సారి హాషిష్ ఆయిల్ ట్రాన్స్ పోర్ట్ ని బట్టబయలు చేసామని మల్కాజ్ గిరి పోలీసు కమిషనర్ సుమతి అన్నారు. డ్రై గంజాను ట్రాన్స్ పోర్టు చేయటం కష్టం అవుతుందని, హాషిష్ ఆయిల్ ట్రాన్స్ పోర్ట్ చేస్తున్నారు. కోటిన్నర రూపాయల విలువైన 12 కిలోల హాషిష్ ఆయిల్ పట్టుకున్నాం. కుషాయిగూడ లో ఈ ముఠాను పట్టుకున్నామని అన్నారు. ముగ్గురు పెడ్లర్లు పట్టుకున్నాం, ఇద్దరు సప్లయర్ లు పరారీలో ఉన్నారు. పరారీలో ఉన్న సప్లయర్ విజయ్ కీలకం.. నాలుగు నగరాలకు హాషిష్ ఆయిల్ సరఫరా చేస్తున్నారు . విజయ్ ను పట్టుకుంటే మొత్తం నెట్వర్క్ వెలుగులోకి , ఆర్గనైజ్డ్ గా ట్రాన్స్పోర్ట్ చేస్తున్నారు. ఒక్క గ్రాము హాషిష్ ఆయిల్ రెండు నుంచి మూడు వేలకు అమ్ముతున్నారు. ఒక్కసారి ఒక్క గ్రాము తీసుకుంటే వారం రోజుల పాటు ఆ మత్తు ఉంటుంది. ఈ ఏడాది ఇప్పటి వరకు 77 కేసులు నమోదు చేసి, 107 మందిని అరెస్టు చేశాం. ఈ ఏడాది ఐదు కోట్ల రూపాయల విలువైన హాషిష్ ఆయిల్ స్వాధీనం చేసుకున్నామని అన్నారు.

# ఆర్మీ అయుధాల చోరీ కేసు దర్యాప్తు ముమ్మరం

**హైదరాబాద్** ఆర్మీ ఆయుధాల చోరీ కేసులో దర్యాప్తు కొనసాగుతోంది . అనుమానితుల ఎలిమినేషన్ ప్రాసెస్ స్టార్ట్ చేశామని మల్కజ్ గిరి పోలీసు కమిషనర్ సుమతి వెల్లడించారు. ఒక క్రమపద్దతిలో దర్యాప్తు చేస్తున్నాం,. అన్ని ఏజెన్సీలతో కలిసి పని చేస్తున్నాం. త్వరలోనే కేసు మిస్టరీని చేధిస్తాం. కేసు ఇన్విస్టిగేషన్ ఇంకా కొనసాగుతుందని అన్నారు.

# అబద్ధాలు, మోసలతోనే కాంగ్రేస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలన

**సికింద్రాబాద్.** అబద్ధాలు, మోసలతోనే కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలన సాగిందని బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్లు ఆరోపించారు.బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు నేడు సికింద్రాబాద్ బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్లు సికింద్రాబాద్ జీహెచ్ఎంసీ జోనల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్లు సామల హేమ, రాసురి సునీత, ఆకుల రూప మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని, 420హామీలు, 6గ్యారంటీలు చెప్పి ఒక్క హామిని గానీ, గ్యారెంటీ ని గాని పూర్తి స్థాయిలో అమలు పరచిన పరిస్థితి లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. దానికి తోడు ప్రజా పాలన పేరుతో యూసీడీ మహిళా సంఘాలలోని మహిళలను అధికారులను ప్రభుత్వ పరంగా కాకుండా కాంగ్రెస్ పార్టీ ప్రచారానికి వాడుకుంటున్నారని తెలిపారు. వారి సభలు సమావేశాలకు తీసుకు వెళ్లడమే కాకుండా రానివారికి ప్రభుత్వ పథకాలు, లోన్స్ రాకుండా చేస్తామని బెదిరిస్తున్నట్లు పేర్కొన్నారు. బీ ఆర్ ఎస్ ప్రజల మధ్య ఉండి ప్రజల సమస్యలపై పోరాటం చేస్తుందని వెల్లడించారు. ప్రభుత్వ మెడలు వంచడం ఖాయమని హెచ్చరించారు.

# కంటోన్మెంట్ సమస్యలపై బిఆర్ఎస్ వినతి పత్రం

**సికింద్రాబాద్..** వెయ్యి రోజులు కాంగ్రెస్ పాలన అభిమానం అయిన నేపథ్యంలో బిఆర్ఎస్ పిలుపుమేరకు కంటోన్మెంట్ బిఆర్ఎస్ నాయకుడు మన్నె కృషాంక్ ఆధ్వర్యంలో కంటోన్మెంట్ సీఈవో అరవింద్ కుమార్ ద్వివేదికి కంటోన్మెంట్ ప్రాంతంలో ఉన్న సమస్యలపై వినతి పత్రం అందజేశారు. కంటోన్మెంట్ ప్రజావాణి కార్యక్రమం లేకపోవడంతో పాటు ఎన్నికలు కూడా జరిగే ఆరు సంవత్సరాలు గడుస్తున్న నేపథ్యంలో కంటోన్మెంట్ ప్రాంతంలో సమస్యలు ఎక్కడికక్కడే తిష్ట వేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కృషాంక్ అన్నారు. రహదారులు గుంతలుగా మారడంతో పాటు డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారి మౌలిక వసతుల లేమితో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ బి ఆర్ ఎస్ నాయకులపై నోటికొచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమంలో శ్రీ గణేష్ పాత్ర ఏముందని ప్రశ్నించారు. కెసిఆర్ కు రాజీనామాలు కొత్త కావని, వెయ్యి రోజుల రేవంత్ రెడ్డి పాలన విఫలం చెందిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని సూచించారు.

# తెనాలి రూరల్ పోలీసుల నిఘాతో భారీ గంజాయి విక్రయ, వినియోగ ముఠా గుట్టురట్టు

### 9 మంది నిందితుల అరెస్ట్ – 1.3 కేజీల గంజాయి స్వాధీనం

**గుంటూరు** తెనాలి రూరల్ పోలీసుల సమర్థవంతమైన నిఘా, పక్కా సమాచార సేకరణతో అక్రమంగా గంజాయిని కొనుగోలు, విక్రయాలు మరియు వినియోగానికి పాల్పడుతున్న 9 మంది నిందితుల ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుండి వివిధ ప్యాకెట్లలో ఉన్న మొత్తం 1 కేజీ 300 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

తెనాలి డిప్యూటీ తహాశీల్దార్ మరియు రెవెన్యూ అధికారుల సమక్షంలో పోలీసులు ఈ ప్రత్యేక దాడులు నిర్వహించారు.

**మొదటి దశ అరెస్ట్ – నందివెలుగు జంక్షన్**

సోమవారం సాయంత్రం 6.00 గంటలకు, తెనాలి మండలంలోని నందివెలుగు జంక్షన్ వద్ద బ్రిడ్జి కింద గంజాయి విక్రయాలు, సేవనం జరుగుతున్నట్లు పోలీసులకు పక్కా సమాచారం అందింది. ??ఈ సమాచారంతో తెనాలి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎాఐ. నాయబ్ రసూల్, ఎస్.ఐ ఐ. ఆనంద్, తెనాలి డిప్యూటీ తహాశీల్దార్ వీర్వోలు ఓ్యూ ప్రసాద్, ఎఖీాలు గుంపెన నాగరాజు, కొత్త జార్జి థామస్ సమక్షంలో పోలీసులు దాడి నిర్వహించారు. దాడిలో గంజాయి సేవిస్తూ, విక్రయిస్తున్న o1 నుంచి o5, o8, o9 వరకు మొత్తం 7 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

**రెండో దశ అరెస్ట్ – గుంటూరు సప్లయర్లు**

అరెస్ట్ చేసిన నిందితులను విచారించగా, గంజాయిని గుంటూరుకు చెందిన వ్యక్తుల ద్వారా కొనుగోలు చేసి తెప్పిస్తున్నట్లు పోలీసులకు సమాచారం వెల్లడించారు.

నిందితులు ఇచ్చిన సమాచారం మేరకు మంగళవారం ఉదయం గుంటూరు టౌన్లోని చుట్టుగుంట ప్రాంతంలో పోలీసులు దాడి నిర్వహించి ప్రధాన సప్లయర్లు అయిన o6, o7 నిందితులను అరెస్ట్ చేశారు.

# జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన ప్రారంభం

బంజారాహిల్స్ లోని కళింగ కల్చరల్ సెంటర్ లో ఏర్పాటైన జాతీయ చేనేత, పట్టు వస్త్రప్రదర్శనను నగర సామాజికవేత్త సుషిల బొకాడియ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇక్కడి హాల్లో ఉన్న చేనేతకారులు వస్త్ర ఉత్పత్తులను తిలకిస్తూ, చేనేతకారులతో వాటి తయారీ విధానం, ప్రత్యేకత తెలుసు కున్నారు. నిర్వాహకులు జయేషుప్తా మాట్లాడుతూ..ఈ ప్రదర్శన దేశంలోని 14 రాష్ట్రాల నుంచి చేనేతకారులు, చేతి పని బృందాలు తమ సిల్క్ హ్యాండ్లూమ్ చీరలు, డ్రెస్ మెటీరియల్ వంటి 74 వేల రకాల వస్త్రోత్పుత్తులను అందుబాటులో ఉంచారన్నారు. ఈ నెల 13వ తేదీ వరకు ఈ ప్రదర్శన కొనసాగుతుందన్నారు.

# అంబేద్కర్ నగర్‌లొ బీఆర్ఎస్ ముగింపు కార్యక్రమం

బి ర్ ఎస్ ఆఫీస్థానం ఇచ్చిన పిలుపు మేరకు ఎల్లారెడ్డి నగర్ డివిజన్ లోని అంబేద్కర్ నగర్ లొ ముగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగిందిమాజీ శాసనసభ్యులు విష్ణు వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్ దేదీప్యా రావు సమారభేరి కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన 22జీ ఉనీ ను వెంటనే రద్దు చేయాలనీ. గత 7 రోజులుగా డివిజన్ లోని వివిధ బస్తీలలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 22o ఉనీ కు వ్యతిరేకం గా నిరసన కార్యక్రమం చేపట్టిన రిజిస్ట్రేషన్ లు ఆగిపోవడం వలన పేదలు ఎంతో నష్ట పోటీన్నారు. అభివృద్ధి కుంటూ పడుతుంది. వెంటనే ఉనీ ను రద్దు చేయక పోతే మా పోరాటం ఇంకా ఉదృతం చేస్తామని, పేదలకు న్యాయం జరిగే వరకు తాము పోరాటం చేస్తామని అన్నారు. నిన్న అసెంబ్లీ వద్ద ఎతీబ నాయకులపై జరిగిన దాడిని తీవ్రంగ ఖండిస్తున్నాము. ప్రతి పక్షాలు అడిగే ప్రశ్నలకు జవాబులు ప్రభుత్వం దగ్గర లేక పోవడం వల్ల ఇదంతా నాటకం

## కేసీఆర్ ఫాంహౌస్ ముట్టడికి కాంగ్రెస్ ఎస్సీ విభాగం పిలుపు

# గజ్వేలుకు మారిన రాజకీయం

**మెదక్, హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయం ఒక్కసారిగా గజ్వేల్ పరిధిలోని ఎర్రవల్లి ఫామ్ హౌస్ కేంద్రంగా మారింది. కాంగ్రెస్ దళిత ప్రజాప్రతినిధులు కేసీఆర్ ఫామ్ హౌస్‌ను ముట్టడిస్తామని బహిరంగంగా ప్రకటించడంతో శాసనసభ లోపలి వేడి కాస్తా నేరుగా వీధుల్లోకి వచ్చింది. స్పీకర్ ను బీఆర్ఎస్ ఎమ్మెల్యే అవమానించారని .. కేసీఆర్ సభకు వచ్చి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తమ అనుచరులు, కార్యకర్తలతో కలిసి పెద్ద ఎత్తున ఎర్రవల్లి వైపు కదిలారు. కాంగ్రెస్ నేతలు నేరుగా ఫామ్ హౌస్ వైపు దూసుకురావడంతో ఆ ప్రాంతంలో ఒక్కసారిగా తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది.కాంగ్రెస్ ఎమ్మెల్యేల ముట్టడి పిలుపుపై సమాచారం అందుకున్న బీఆర్ఎస్ నాయకత్వం తక్షణమే స్పందించింది. ఫామ్ హౌస్ రక్షణ కోసం పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, స్థానిక నాయకులను అక్కడికి తరలించింది. శాసనసభ సమావేశాల్లో పాల్గొంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు సైతం సభ పరిణామాలను పక్కనపెట్టి ఫామ్ హౌస్ వద్దకు బయలుదేరి వెళ్లారు. బీఆర్ఎస్ కేడర్ ఫామ్ హౌస్ పరిసరాల్లో మోహరించి కాంగ్రెస్ నిరసనకారులను అడ్డుకునేందుకు సిద్ధమవడంతో, రెండు ప్రధాన పార్టీల శ్రేణుల మధ్య ముఖాముఖీ పోరుకు వేదికైంది.పరిస్థితి చేయిదాటిపోకుండా పోలీసులు ఎర్రవల్లి పరిసర ప్రాంతాల్లో భారీగా బలగాలను మోహరించారు. ఫామ్ హౌస్‌కు వెళ్లే ప్రధాన రహదారులన్నింటినీ బారికేడ్లతో మూసివేసి, విస్తృత తనిఖీలు చేపట్టారు. కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను, వారి అనుచరులను మార్గమధ్యంలోనే నిలిపివేసేందుకు పోలీసులు ప్రయత్నించడంతో పలుచోట్ల తీవ్ర తోపులాటలు చోటుచేసుకున్నాయి. ప్రతిపక్ష నేత నివాసాన్ని లక్ష్యంగా చేసుకుని అధికార పార్టీ ఎమ్మెల్యేలు నిరసనలకు దిగడం ప్రజాస్వామ్య విరుద్ధమని బీఆర్ఎస్ మండిపడుతుండగా, దళిత గౌరవం కోసమే తాము ప్రశ్నిస్తున్నామని కాంగ్రెస్ నేతలు స్పష్టం చేస్తున్నారు. ఇరువర్గాల మోహరింపులు, శాంతిభద్రతల సవాళ్ల నడుమ ఈ రోజంతా తెలంగాణ రాజకీయం ఎర్రవల్లి ఫామ్ హౌస్ చుట్టూనే భ్రమిస్తోంది. ఒకవైపు అసెంబ్లీలో ప్రతిష్టంభన, మరోవైపు క్షేత్రస్థాయిలో నేతల ముట్టడి యత్నాలతో అధికార, ప్రతిపక్షాల మధ్య రాజకీయ వైరం పరాకాష్టకు చేరింది. ఏ క్షణంలో ఏం జరుగుతుందోనన్న ఆందోళనతో ఎర్రవల్లి ప్రాంతంలో తీవ్ర ఉత్కంఠ వాతావరణం కొనసాగుతోంది



శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యల దుమారం ఎర్రవెల్లిలోని కేసీఆర్ ఫాంహౌస్ వద్ద దాడులు, ప్రతిదాడులకు దారితీసింది. ఓవైపు అసెంబ్లీలో ఉద్రిక్తతలు కొనసాగుతుండగానే, తీవ్ర పరిణామాల సమాచారం అందుకున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు అసెంబ్లీ సమావేశాల నుంచి నేరుగా ఎర్రవల్లి ఫాంహౌస్‌కు బయల్దేరారు. స్పీకర్ వివాదం, సభలో అసెంబ్లీ గేటు వద్ద మహిళా ప్రజాప్రతినిధులపై పోలీసుల ప్రవర్తన, అభ్యంతరకర భాషపై తదుపరి కార్యాచరణను అధినేత కేసీఆర్‌తో చర్చించి ఆయన దిశానిర్దేశం తీసుకోనున్నారు. మరోవైపు, స్పీకర్‌పై తాతా మధు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ ఎస్సీ విభాగం నేతలు కేసీఆర్ ఫాంహౌస్ ముట్టడికి పిలుపునిస్తూ వెయ్యి డప్పులతో బయల్దేరడంతో పరిస్థితి దారితప్పింది. మర్కుక్ మండలం దామరకుంట వద్ద ఫాంహౌస్ వైపు వస్తున్న కాంగ్రెస్ నాయకుల కాన్వాయ్‌ను బీఆర్ఎస్ శ్రేణులు అడ్డుకోవడంతో తీవ్ర ఘర్షణ చెలరేగింది. కాంగ్రెస్ నేతల వాహనాలపై బీఆర్ఎస్ కార్యకర్తలు రాళ్ల దాడికి పాల్పడటంతో ఇరువర్గాలు రోడ్డుపైనే తీవ్ర తోపులాటకు దిగాయి.పరిస్థితి తీవ్రం కావడంతో పోలీసులు రంగంలోకి దిగి ఫాంహౌస్ పరిసర ప్రాంతాలలో ముందస్తుగా 144 సెక్షన్ విధించారు. వెంకటాపూర్, ఎర్రవల్లి శివారు దారుల్లో భారీ బారికేడ్లు ఏర్పాటు చేసి వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. నిరసనకారులు ఫాంహౌస్ దరిదాపుల్లోకి రాకుండా పహారా పెంచి, వందలాది మంది పోలీసులతో బందోబస్తును కట్టుదిట్టం చేశారు.

**క్రిశాంక్ అరెస్ట్**

శాసనసభ సమావేశాల వేళ ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నేతలు, ప్రజాప్రతినిధుల అరెస్టులు తెలంగాణ రాజకీయాల్లో కలకలం రేపుతున్నాయి. తాతా మధు తదితర నేతలను అరెస్ట్ చేసిన పోలీసులు... బీఆర్ఎస్ మన్నె క్రిశాంక్ ను కూడా అరెస్ట్ చేశారు. క్రిశాంక్ నివాసంలో ఆయనను అదుపులోకి తీసుకున్న పోలీసులు కార్ఖానా పోలీస్ స్టేషన్ కు తరలించారు. క్రిశాంక్ కు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే అరెస్ట్ చేశారని బీఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం

# కేసీఆర్ రాజీనామా చుట్టూ రాజకీయాలు

**మెదక్ :** తెలంగాణ రాజకీయాలు ఇప్పుడు మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాజీనామా డిమాండ్ చుట్టూ భగ్గుమంటున్నాయి. అసెంబ్లీ సమావేశాలకు గైర్హాజరవుతున్న కేసీఆర్.. ఎమ్మెల్యే పదవిలో కొనసాగే నైతిక హక్కును కోల్పోయారని అధికార కాంగ్రెస్ ముప్పేట దాడి చేస్తుంటే, బీఆర్ఎస్ అంతే దీటుగా ప్రతిదాడికి దిగుతోంది. ఒకవైపు శాసనసభ సంప్రదాయాలు, నైతిక బాధ్యతల పేరిట కాంగ్రెస్ ఒత్తిడి పెంచుతుంటే, మరోవైపు దీనిని రాజకీయ ప్రతీకారంగా అభివర్ణిస్తూ బీఆర్ఎస్ సెంటిమెంట్ అస్త్రాన్ని ప్రయోగిస్తోంది. మొత్తంగా కేసీఆర్ హాజరు అంశం రాష్ట్ర రాజకీయాల్లో సరికొత్త రణరంగాన్ని సృష్టించింది. ప్రజాప్రతినిధిగా ఎన్నికైన వ్యక్తి సభకు రాకుండా తప్పించుకోవడం ప్రజాస్వామ్యానికే అవమానమని కాంగ్రెస్ నేతలు వాదిస్తున్నారు. ప్రజల సమస్యలను చట్టసభలో లేవనెత్తాల్సిన బాధ్యతను విస్మరిస్తూ, ఫామ్‌హౌస్‌కే పరిమితమైన కేసీఆర్‌కు ఎమ్మెల్యేగా కొనసాగే అర్హత లేదని అధికార పక్షం తేల్చి చెబుతోంది. అసెంబ్లీ గేటు తొక్కకుండా ప్రజాధనంతో వచ్చే జీతభత్యాలు, సదుపాయాలు అనుభవించడం సిగ్గుచేటని మంత్రులు నేరుగా విమర్శలు గుప్పిస్తున్నారు. పదేళ్లపాటు సీఎంగా పనిచేసిన వ్యక్తికి అసెంబ్లీలో కూర్చోవడానికి అహం అడ్డొస్తోందా అని కాంగ్రెస్ నిలదీస్తోంది. ప్రతిపక్ష నేత హోదా దక్కించుకుని కూడా సభలో ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంలో విఫలమయ్యా రని, ప్రజా సమస్యలపై మాట్లాడే దమ్ము లేకపోతే వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తోంది.కాంగ్రెస్ చేస్తున్న విమర్శలను బీఆర్ఎస్ శ్రేణులు తీవ్రంగా ఖండిస్తున్నాయి. కేసీఆర్ అసెంబ్లీకి



రాకపోవడం వెనుక ఉన్న కారణాలను రాజకీయంగా, భావోద్వేగంగా ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నాయి. సీఎం స్థాయి వ్యక్తి కేసీఆర్ చావును కోరుకుంటున్నారని, ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కి మాట్లాడే వ్యక్తులు ఉన్న సభలోకి వెళ్లి మాటలు పడాల్సిన అవసరం కేసీఆర్‌కు లేదని గులాబీ నేతలు స్పష్టం చేస్తున్నారు. సభలో చర్చల కంటే వ్యక్తిగత దూషణలు, కక్షసాధింపులే లక్ష్యంగా మారినప్పుడు అక్కడకు వెళ్లడం ఆత్మగౌరవానికి భంగకరమని వాదిస్తున్నారు. కేసీఆర్ మళ్లీ సీఎంగానే అసెంబ్లీలో అడుగుపెడతారని బీఆర్ఎస్ నేతలు ఘంటాపథంగా చెబుతున్నారు. గతంలో తమిళనాడు రాజకీయాల్లో ఎంజీఆర్, కరుణానిధి, జయలలిత వంటి దిగ్గజాలు, ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు కూడా అధికార పక్షం వైఖరిని నిరసిస్తూ సభను బహిష్కరించిన సందర్భాలను బీఆర్ఎస్ గుర్తుచేస్తోంది. అప్పుడు ప్రజాక్షేత్రంలో తేల్చుకుని తిరిగి అధికారంలోకి వచ్చినట్లే, కేసీఆర్ కూడా ప్రజల వద్దకే వెళ్తారని స్పష్టం చేస్తోంది.ఈ వివాదం వెనుక ఉభయపక్షాల వ్యూహాత్మక రాజకీయాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కేసీఆర్‌ను సభకు రప్పించడం ద్వారా ఆయన వైఫల్యాలను, గత పదేళ్ల పాలనను నేరుగా ఎండగట్టవచ్చని కాంగ్రెస్ భావిస్తోంది. ఒకవేళ ఆయన రాకపోతే పారిపోయారన్న ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి బీఆర్ఎస్‌ను నైతికంగా బలహీనపరచాలని అధికార పార్టీ చూస్తోంది. గజ్వేల్‌లో ఉపఎన్నిక వస్తే కేసీఆర్‌ను రాజకీయంగా మరింత దెబ్బతీయవచ్చనే ఆలోచన కూడా కాంగ్రెస్ వ్యూహాల్లో భాగంగా కనిపిస్తోంది.మరోవైపు బీఆర్ఎస్, కేసీఆర్ భద్రత, కాంగ్రెస్ నేతల అనుచిత వ్యాఖ్యలను ప్రజల్లో ప్రధాన చర్చనీయాంశంగా మార్చాలని యోచిస్తోంది. సభకు వెళ్లకపోవడాన్ని ప్రజా ఆత్మగౌరవ పోరాటంగా చిత్రీకరిస్తూ తెలంగాణ సెంటిమెంట్‌ను మళ్లీ రగిల్చే ప్రయత్నం చేస్తోంది. కాంగ్రెస్ రాజీనామా డిమాండ్ ద్వారా తమ అధినేతను వేధిస్తోందన్న భావనను కేడర్‌లోకి బలంగా తీసుకెళ్లి, సానుభూతి కూడగట్టడమే లక్ష్యంగా గులాబీ దళం పావులు కదుపుతోంది.మొత్తంగా కేసీఆర్ అసెంబ్లీ హాజరు, రాజీనామా వ్యవహారం కేవలం ఒక నియమ నిబంధనల అంశం మాత్రమే కాదు. ఇది రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయాల్లో పైచేయి సాధించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య జరుగుతున్న హైవోల్టేజ్ మైండ్

# మెట్రోలకు కొత్త సిగ్నలింగ్... కొత్త కోచ్‌లు

**హైదరాబాద్ :** హైదరాబాద్ మెట్రో రైలు వ్యవస్థలో కొత్త కోచ్‌లను ప్రవేశపెట్టే ప్రక్రియలో కీలక సాంకేతిక అంశం తెరపైకి వచ్చింది. ప్రస్తుతం ఉన్న పాత రోలింగ్ స్టాక్‌తో కొత్త కోచ్‌లను అనుసంధానం చేయాలంటే.. కొత్త కోచ్‌లను పాత సిగ్నలింగ్ వ్యవస్థకు అనుగుణంగా తయారు చేయాలా? లేక ఇప్పటికే ఉన్న సిగ్నలింగ్, ట్రైన్ కంట్రోల్ వ్యవస్థనే ఆధునికీకరించాలా? అనే అంశంపై చర్చ జరుగుతోంది. రెండో మార్గమే మెరుగైనదని ఢిల్లీ మెట్రో రైలు కార్పొరేషన్ (డీఎంఆర్‌సీ) సూచించినట్లు సమాచారం.ఇటీవల హైదరాబా ద్‌కు వచ్చిన డీఎంఆర్‌సీ ఇంజినీర్లు కొత్త మెట్రో కోచ్‌ల కొనుగోలు అంశంపై హైదరాబాద్ మెట్రో రైలు అధికారులతో ప్రాథమికంగా చర్చించారు. పాత సాంకేతికతకు అనుగుణంగా కొత్త రైళ్లను ప్రత్యేకంగా రూపొందించడం కంటే.. మొత్తం సిగ్నలింగ్, ట్రైన్ కంట్రోల్ వ్యవస్థను ఆధునికీకరిస్తే భవిష్యత్తులో కొత్త కోచ్‌లను సమీకరించడం సులభమవుతుందని సూచించినట్లు తెలుస్తోంది. హైదరాబాద్ మెట్రోలో ప్రస్తుతం 57 ట్రైన్ సెట్లు అందుబాటులో ఉన్నాయి. ఒక్కో రైలులో మూడు కోచ్‌లు ఉంటాయి. ఉదయం, సాయంత్రం కార్యాలయాల రద్దీ వేళల్లో ప్రయాణికుల సంఖ్య భారీగా పెరుగుతుండటంతో ప్రస్తుతం ఉన్న రైళ్లు సరిపోవడం లేదని అధికారులు గుర్తించారు. రద్దీని తగ్గించడంతోపాటు ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం అదనపు రైళ్ల కొనుగోలుకు నిర్ణయం తీసుకుంది.ఇందులో భాగంగా 60 కొత్త కోచ్‌లు, అంటే 10 కొత్త మూడు కోచ్‌ల ట్రైన్ సెట్లను కొనుగోలు చేయాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది. వీటి సమీకరణకు సంబంధించిన ప్రక్రియను అధికారులు ప్రారంభించారు. అయితే కొత్త కోచ్‌లను ప్రస్తుత వ్యవస్థతో అనుసంధానం చేసే విషయంలోనే సాంకేతిక సవాలు ఎదురవుతోంది. హైదరాబాద్ మెట్రో మొదటి దశలో కొనుగోలు చేసిన రోలింగ్ స్టాక్ ఆటోమేటిక్ ట్రైన్ ప్రొటెక్షన్, ఆటోమేటిక్ ట్రైన్ ఆపరేషన్, కమ్యూనికేషన్ బేస్డ్ ట్రైన్ కంట్రోల్ వంటి సాంకేతిక వ్యవస్థలకు అనుగుణంగా రూపొందించారు. ఈ వ్యవస్థలు రైళ్ల వేగ నియంత్రణ, భద్రత, రైళ్ల మధ్య దూరం, ఆటోమేటిక్ ఆపరేషన్ వంటి అంశాల్లో కీలక పాత్ర పోషిస్తాయి.ప్రస్తుతం కొత్తగా కొనుగోలు చేసే కోచ్‌లు కూడా ఇదే సిగ్నలింగ్, కంట్రోల్ వ్యవస్థకు అనుగుణంగా పనిచేయాల్సి ఉంటుంది. అయితే దాదాపు 12 ఏళ్ల క్రితం అందుబాటులో ఉన్న సాంకేతికతతో పోలిస్తే ఇప్పుడు సిగ్నలింగ్ రంగంలో గణనీయమైన మార్పులు వచ్చాయని డీఎంఆర్‌సీ అభిప్రాయపడుతోంది. పాత వ్యవస్థకు సరిపోయేలా కొత్త కోచ్‌లను రూపొందించడం వల్ల భవిష్యత్తులో సాంకేతిక పరిమితులు ఏర్పడే అవకాశం ఉందని భావిస్తోంది. హైదరాబాద్ మెట్రో మొదటి దశలో ఏర్పాటు చేసిన పాత సిగ్నలింగ్ వ్యవస్థను ప్రస్తుత ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా అప్‌గ్రేడ్ చేయాలని డీఎంఆర్‌సీ సూచించినట్లు సమాచారం. సిగ్నలింగ్ వ్యవస్థ ఆధునికీకరణతోపాటు ప్రస్తుతం ఉన్న పాత రోలింగ్ స్టాక్‌లో అవసరమైన మార్పులు చేస్తే.. కొత్త కోచ్‌లను కూడా ఆధునిక సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా కొనుగోలు చేసే అవకాశం ఉంటుంది.ఈ విధానం వల్ల ప్రస్తుతం ఉన్న రైళ్లు, భవిష్యత్తులో కొనుగోలు చేసే కొత్త రైళ్ల మధ్య సాంకేతిక అనుసంధానం మెరుగుపడటమే కాకుండా మెట్రో వ్యవస్థను దీర్ఘకాలిక అవసరాలకు సిద్ధం చేయవచ్చని భావిస్తున్నారు. అంతేకాకుండా భవిష్యత్తులో మరిన్ని రైళ్లను కొనుగోలు చేసే సమయంలోనూ ఇదే ఆధునిక సిగ్నలింగ్ ప్రమాణాలను కొనసాగించే అవకాశం ఉంటుంది. కొత్త కోచ్‌లు అందుబా టులోకి వస్తే రద్దీ సమయాల్లో అదనపు ట్రైన్ సెట్లను నడిపేం దుకు అవకాశం ఏర్పడుతుంది. అయితే కోచ్‌ల కొనుగోలుతో పాటు సిగ్నలింగ్ వ్యవస్థ సామర్థ్యాన్ని కూడా పెంచాల్సిన అవసరం ఉంటుంది. ప్రస్తుతం ఉన్న మౌలిక వసతులను ఆధునికీకరించడం ద్వారా రైళ్ల నిర్వహణ, భద్రత, సమయ పాలన వంటి అంశాలను మరింత మెరుగుపరచవచ్చని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న మౌలిక వసతులను ఆధునికీకరించడం ద్వారా రైళ్ల నిర్వహణ, భద్రత, సమయ పాలన వంటి అంశాలను మరింత మెరుగుపరచవచ్చని అధికారులు భావిస్తున్నారు.

## బిజినెస్

### రేపే యాపిల్ ఈవెంట్..
### ఫోల్డబుల్ ఐఫోన్, ఐఫోన్ 18 ప్రో విడుదల



యాపిల్ బ్రాండ్ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న యాపిల్ ఈవెంట్ సెప్టెంబర్ 9, బుధవారం జరగనుంది. అమెరికా (క్యాలిఫోర్నియా)లోని యాపిల్ పార్క్‌లో ఈవెంట్ జరగనుంది. యాపిల్ మోస్ట్ అవైటెడ్ ఫోల్డబుల్ ఫోన్ ఈ ఈవెంట్‌లోనే రిలీజ్ కానుంది. ఇప్పటికే సాంసంగ్, మోటా వంటి అనేక సంస్థలు ఫోల్డబుల్ ఫోన్లు రిలీజ్ చేశాయి. కానీ, టాప్ బ్రాండ్ యాపిల్ మాత్రం తన ఫోల్డబుల్ తీసుకురావడానికి ఇంతకాలం పట్టింది. దీంతో బుధవారం రిలీజ్ కానున్న యాపిల్ ఫోన్ ఎలా ఉంటుందా అనే అంచనాలు పెరిగిపోతున్నాయి. ఫోల్డబుల్ ఫోన్‌తోపాటు ఐఫోన్ 18ప్రో, ఐఫోన్ 18 ప్రో మ్యాక్స్ ఫోన్లు కూడా బుధవారమే విడుదల కానున్నాయి. వీటితోపాటు యాపిల్ వాచ్ కూడా రిలీజవనుంది. యాపిల్ వాచ్ 12 పేరుతో ఈ స్మార్ట్‌వాచ్ రిలీజ్ కానుంది. అలాగే, ఎయిర్‌పాడ్స్ వెర్షన్ 5 కూడా రిలీజయ్యే ఛాన్స్ ఉంది. అయితే, వీటి విడుదలపై అధికారిక ప్రకటన మాత్రం లేదు. ఈవెంట్ తర్వాతే రిలీజవుతున్న డివైజెస్‌పై క్లారిటీ వస్తుంది. అందుకే, యాపిల్ లవర్స్ దీనికోసం ఎదురు చూస్తున్నారు. ఈ ఈవెంట్‌లో యాపిల్ నూతన సీఈవో జాన్ టెర్నస్ హాజరుకానున్నారు. ఆయన ఈవెంట్‌లో పాల్గొనడం ఇదే తొలిసారి. ప్రస్తుతం చిప్స్ ధరలు పెరిగిన నేపథ్యంలో ఈ ఫోన్లు, ఇతర డివైజెస్ రేట్లు అధికంగానే ఉండే ఛాన్స్ ఉంది. ఈ ఈవెంట్‌కు యాపిల్ మాజీ సీఈవో టిమ్ కుక్ కూడా హాజరయ్యే అవకాశాలున్నాయి. ఆయన ఈ నెల 1న సీఈవో నుంచి ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా మారిన సంగతి తెలిసిందే. దీంతో ఇద్దరిలో ఎవరు కొత్త ఫోన్స్ లాంఛ్ చేస్తారో అనే ఉత్కంఠ నెలకొంది.

### కోల్ గ్యాసిఫికేషన్ స్కీమ్‌కు
### అదానీ, ఎన్‌టీపీసీ నుంచి దరఖాస్తులు

**ఇంటర్నెట్ డెస్క్:** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన కోల్ గ్యాసిఫికేషన్ స్కీమ్‌కు ఆదరణ లభించింది రూ.37,500 కోట్ల ప్రోత్సాహక ప్రాజెక్టుకు అదానీ ఎంటర్‌ప్రైజెస్, ఎన్టీపీసీ తాల్చేర్ ఫెర్టిలైజర్స్ వంటి సంస్థలు దరఖాస్తు సమర్పించాయి. యూరియా తయారీ కోసం అదానీ ఎంటర్‌ప్రైజెస్ మూడు ప్రతిపాదనలు చేసినట్లు కేంద్ర బొగ్గు గనుల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. మొత్తం 7 దరఖాస్తులు రాగా.. అందులో యూరియా ప్రాజెక్టుకు అదానీ గ్రూపు దరఖాస్తు చేసుకున్నట్లు కేంద్రం తెలిపింది. సింథటిక్ నేచురల్ గ్యాస్‌కు-ఎన్‌టీపీసీ, సింథసిస్ గ్యాస్‌కు శ్యామ్ సెల్ ఊ పవర్ వంటి కంపెనీలు దరఖాస్తులు సమర్పించాయి. మొదటి దరఖాస్తుల విండో సెప్టెంబర్ 7న ముగియగా.. సెప్టెంబర్ 8 నుంచి రెండో దశ దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది. ఇంధన అవసరాలకు దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించుకునేందుకు, దేశీయ బొగ్గు నిల్వలను సమర్థవంతంగా వినియోగించాలని కోల్ గ్యాసిఫికేషన్ ప్రక్రియకు కేంద్రం సంకల్పించింది. రూ.37,500 కోట్ల ప్రోత్సాహక పథకానికి మే నెలలో ప్రధాని మోదీ నేతృత్వంలోని క్యాబినెట్ ఆమోద ముద్ర వేసిన విషయం తెలిసిందే.

# రిలయన్స్ భారీ ప్లాన్..
## మూడేళ్ల తర్వాత బాండ్ మార్కెట్‌లోకి!

ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ దాదాపు మూడేళ్ల తర్వాత.. మళ్లీ ఇండియా రుపీ బాండ్ మార్కెట్‌లోకి అడుగుపెట్టేందుకు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగానే.. కంపెనీ భారీ మొత్తంలో నిధులను సమీకరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఈ బాండ్ ఇష్యూ పూర్తయితే, 2023 నవంబర్ తర్వాత ఒక రేటెడ్ కంపెనీ చేపట్టే అతిపెద్ద సింగిల్-ట్రాంచ్ ఫండ్ రైజింగ్‌గా నిలిచే అవకాశం ఉంది.




**రూ.12,500 కోట్ల సమీకరణ**

రిలయన్స్ ఇండస్ట్రీస్ సుమారు రూ.12,500 కోట్లను సమీకరించాలని చూస్తోంది. ఇందుకోసం ఐదేళ్ల కాలపరిమితి ఉన్న బాండ్లను జారీ చేయనుంది. ఈ బాండ్లపై ఏడాదికి 7.47 శాతం వడ్డీ చెల్లించే అవకాశం ఉంది. ఇన్వెస్టర్ల నుంచి బిడ్లను సెప్టెంబర్ 18తో ముగిసే వారంలో ఆహ్వానించే అవకాశం ఉందని సమాచారం.

**2023 తర్వాత తొలిసారి**

రిలయన్స్ ఇండస్ట్రీస్ చివరిసారిగా 2023 నవంబర్‌లో దేశీయ రూపాయి బాండ్ మార్కెట్ ద్వారా నిధులు సమీకరించింది. అప్పుడు కంపెనీ ఏకంగా రూ.20,000 కోట్లను సమీకరించింది. దీంతో ఇది భారతదేశంలో నాన్-ఫైనాన్షియల్ కంపెనీ చేపట్టిన అతిపెద్ద లోకల్ కరెన్సీ డెట్ ఇష్యూగా నిలిచింది. ఇప్పుడు మరోసారి భారీ మొత్తంలో నిధులు సమీకరించేందుకు రిలయన్స్ సిద్ధమవుతుండటం మార్కెట్‌లో ఆసక్తిని పెంచుతోంది.

**రూపాయి బాండ్ల వైపు ఎందుకు?**

ప్రస్తుతం భారత్‌లో ఐదేళ్ల వరకు ఉన్న బాండ్లపై వడ్డీ రేట్లు గణనీయంగా తగ్గాయి. దీంతో డాలర్లలో రుణాలు తీసుకోవడం కంటే రూపాయిల్లో బాండ్లు జారీ చేసి నిధులు సమీకరించడం కంపెనీలకు చౌకగా మారింది. జూన్ ప్రారంభం నుంచి ఐదేళ్ల ప్రభుత్వ బాండ్ రాబడి దాదాపు 33 బేసిస్ పాయింట్లు తగ్గింది. దీనికి ప్రధాన కారణాల్లో ఒకటి దేశంలోకి వచ్చిన భారీ డాలర్ ప్రవాహాలు. అదే సమయంలో అమెరికా ట్రెజరీ బాండ్లపై వడ్డీ రేట్లు పెరగడంతో డాలర్లలో రుణాలు తీసుకోవడం భారతీయ కంపెనీలకు మరింత ఖరీదుగా మారింది. ఈ పరిస్థితి కూడా రిలయన్స్ వంటి సంస్థలను దేశీయ బాండ్ మార్కెట్ వైపు ఆకర్షిస్తోంది.

**10 ఏళ్ల బాండ్స్**

ఈ బాండ్ ఇష్యూకు కొన్ని పెద్ద ప్రైవేట్ బ్యాంకులు అరేంజర్లుగా వ్యవహరించనున్నాయి. అంతేకాకుండా.. ఈ బాండ్లలో కొంత భాగాన్ని ఆ బ్యాంకులే కొనుగోలు చేసే అవకాశం కూడా ఉందని సమాచారం. ఐదేళ్ల బాండ్లతో పాటు 10 ఏళ్ల కాలపరిమితి ఉన్న బాండ్లను కూడా జారీ చేయాలా అనే విషయంపై రిలయన్స్ ఆలోచిస్తోంది. ఇందుకోసం బ్యాంకర్లు, ఇన్వెస్టర్లతో కంపెనీ చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది.

## ఈవీ అమ్మకాల జోరు.. 2.98 లక్షల యూనిట్లు విక్రయం

ఇంటర్నెట్ డెస్క్: దేశంలో ఎలక్ట్రిక్ వాహన విక్రయాల జోరు పెరిగింది ఆగస్టులో మొత్తం 2.98 లక్షల ఈవీలు అమ్ముడయ్యాయి. గతేడాదితో పోలిస్తే 52.9 శాతం వృద్ధి నమోదు చేశాయి. మొత్తంగా మార్కెట్ వాటా 9.5 శాతం నుంచి 12.3 శాతానికి పెరిగిందని ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్ (ఫాడా) వెల్లడించింది.

ఎలక్ట్రిక్ టూవీలర్ సెగ్మెంట్‌లో 1,83,204 వాహనాలు విక్రయమయ్యాయి. గతేడాది నమోదైన 1,09,673 యూనిట్లతో పోలిస్తే 67.05 శాతం పెరిగాయి. కానీ జులైతో పోలిస్తే 10.37 శాతం తగ్గుముఖం పట్టాయి.

ఎలక్ట్రిక్ ప్యాసింజర్ రిటైయిల్ వాహనాలు గతేడాదితో పోలిస్తే 51.89 శాతం వృద్ధితో 30,696 యూనిట్లు సేల్ అయ్యాయి. జులైతో పోలిస్తే 6.78 శాతం తగ్గాయి.

త్రీ వీలర్ సెగ్మెంట్‌లో రిటైల్ విక్రయాలు 79,846 యూనిట్లకు చేరాయి. గతేడాదితో పోలిస్తే 25.28శాతం వృద్ధి చెందగా, జులైతో పోలిస్తే 8.28 శాతం తక్కువ.

ఎలక్ట్రిక్ కమర్షియల్ వాహనాల రిటైల్ విక్రయాలు దాదాపు మూడింతలు అయ్యాయి. గతేడాదితో పోలిస్తే 188.3 శాతం వృద్ధితో 4,702 యూనిట్లు అమ్ముడయ్యాయి. జులైతో పోలిస్తే 32.23 శాతం పెరుగుదల సాధించింది.గతేడాదితో పోలిస్తే 188.3 శాతం వృద్ధితో 4,702 యూనిట్లు అమ్ముడయ్యాయి. జులైతో పోలిస్తే 32.23 శాతం పెరుగుదల సాధించింది.



# తిలక్ అజేయ అర్ధశతకం..
# ఫైనల్లో ఎదురీదుతున్న సౌత్..!

దులీప్ ట్రోఫీ ఫైనల్లో ఈస్ట్ జోన్ పట్టుబిగించగా.. సౌత్ జోన్ ఎదురీదుతోంది. చిదంబరం స్టేడియంలో ఈస్ట్ బౌలర్ల ధాటికి ఓపెనర్లు తేలిపోగా దేవ్‌దత్ పడిక్కల్(62) అర్ధ శతకంతో మెరిశాడు. మహమ్మద్ షమీ(2-17), ముకేశ్ కుమార్(2-36)లు ఆరంభంలోనే దెబ్బకొట్టినా.. పడిక్కల్, కెప్టెన్ తిలక్ వర్మ(56 నాటౌట్) నిలబడడంతో ఈస్ట్ కాస్త కోలుకుంది. మూడో రోజు ఆట ముగిసే సరికి ఆరు వికెట్లు కోల్పోయిన సౌత్ 466 పరుగులు వెనకబడి ఉంది. ఈస్ట్ జోన్‌తో జరుగుతున్న దులీప్ ట్రోఫీ ఫైనల్లో సౌత్ జోన్ తడబడుతోంది. చిదంబరం స్టేడియంలో ఇషాన్ కిషన్(270) రికార్డు డబుల్ సెంచరీతో భారీ స్కోరందించగా.. ఈస్ట్ బౌలర్లు ముకేశ్ కుమార్(2-36), మహమ్మద్ షమీ(2-17)లు ఆదిలోనే సౌత్‌ను తీసి దెబ్బతీశారు. మూడో రోజు తొలి సెషన్‌లోనే రికీ భుయి(1)ని ముకేశ్ పెవిలియన్ పంపగా.. మరో ఓపెనర్ నారాయణ్ జగదీశన్(32)ను శిఖర్ మోహన్ ఔట్ చేశాడు. అంతే.. 70 పరుగులకే రెండు వికెట్లు పడ్డాయి. ఓపెనర్లు విఫలమైనా దేవదత్ పడిక్కల్ (62) అర్ధ శతకంతో మెరిశాడు.



**తిలక్ నిలబడ్డాడు..**

శ్రీలంక పర్యటనలో సెంచరీలతో చెలరేగిన ఈ లెఫ్ట్ హ్యాండర్ ఈస్ట్ బౌలర్లను ధీటుగా ఎదుర్కొని స్కోర్ బోర్డును నడిపించాడు. అయితే.. అతడిని ముకేశ్ వెనక్కి పంపి రెండో వికెట్ సాధించాడు. ఆపై షేక్ రషీద్(27), స్మరణ్ రవిచంద్రన్(23)లను షమీ బోల్తా కొట్టించాడు. అంతే.. 174కే ఈస్ట్ సగం వికెట్లు కోల్పోయింది. ఆ దశలో కెప్టెన్ తిలక్ వర్మ(56 నాటౌట్), శ్రేయాస్ గోపాల్(26)లు కీలక భాగస్వామ్యంతో ఆదుకున్నారు. టీ సెషన్‌లో నింపాదిగా ఆడిన వీరు ఆరో వికెట్‌కు 70కి పైగా రన్స్ జోడించారు. అయితే.. గోపాల్‌ను ఖరేషి ఔట్ చేసి సౌత్‌కు షాకిచ్చాడు. అయినా సరే తిలక్ మరో వికెట్ పడకుండా ఆచితూచి ఆడాడు. దాంతో, మూడో రోజు ఆట ముగిసే సరికి సౌత్ ఆరు వికెట్ల నష్టానికి 242 పరుగులు చేసింది. ఇంకా తొలి ఇన్నింగ్స్‌లో 466 పరుగులు వెనకబడి ఉంది. మరొక్క రోజే ఆట మిగిలి ఉండడంతో ఈస్ట్ జోన్ టైటిల్‌ను ముద్దాడడం

## కాషాయం కథ ముగిసె..
## ఆసియాడ్‌లో నీలం జెర్సీతో టీమిండియా..!

భారత హాకీ జట్టు జెర్సీ రంగు మార్పుపై దుమారం రేపిన విషయం తెలిసిందే. ఎఫ్ఐహెచ్ హాకీ వరల్డ్‌కప్ ముందు నీలం రంగు స్థానంలో కాషాయంను ప్రవేశపెట్టడంపై విమర్శలు రాగా.. ఆ టోర్నీలో అదే జెర్సీతో ఆడిన టీమిండియా నిరాశపరిచింది. దాంతో.. రాబోయే టోర్నమెంట్లలో మునపటి బ్లూ కలర్‌నే కొనసాగించాలని భారత జట్టు నిర్ణయించుకుందని సమాచారం. త్వరలో జరుగనున్న 20వ ఆసియా క్రీడల్లో హర్మన్‌ప్రీత్ సింగ్, సలీమా టెటె సారథ్యంలోని జట్లు తమకు అచ్చొచ్చిన నీలంతోనే బరిలోకి దిగనుందని హాకీ ఇండియా వర్గాలు చెబుతున్నాయి. భారత హాకీలో కాషాయం కథ ముగిసింది. ఆగస్టులో జరిగిన ఎఫ్ఐహెచ్ పురుషుల, మహిళల హాకీ వరల్డ్‌కప్‌లో ఆరెంజ్ జెర్సీతో ఆడిన టీమిండియా.. ఈసారి సంప్రదాయ నీలం రంగుకే ఓటేయనుంది. జపాన్ ఆతిథ్యమిస్తున్న ఆసియా క్రీడల్లో నీలం రంగు జెర్సీతోనే భారత పురుషుల, మహిళల జట్లు బరిలోకి దిగనున్నాయని



సమాచారం. ఈ మెగా ఈవెంట్‌లో తొలి ప్రధాన్య కిట్ రంగుగా నీలం ఉండనుందని హాకీ ఇండియా తెలిపింది. 'ఆసియా క్రీడల్లో భారత హాకీ జట్ల తొలి ప్రధాన్య కిట్‌గా దేన్ని ఎంచుకుంటారు? అని భారత ఒలిపింక్ సంఘం అడిగింది. అందుకు.. మేము నీలం అని చెప్పాం. రెండో ప్రధాన్య రంగుగా కాషాయాన్ని ఎంచుకున్నాం' అని స్పోర్ట్స్ స్టార్‌తో హాకీ ఇండియా మీడియా ప్రతినిధి శేఖర్ మనోహరన్ వెల్లడించాడు. సెప్టెంబర్ 18వ తేదీ నుంచి ఆసియా క్రీడలు మొదలవ్వనున్నాయి. అక్టోబర్ 2న మహిళల హాకీ ఫైనల్, అక్టోబర్ 3న పురుషుల హాకీ ఫైనల్ మ్యాచ్‌లు

## స్పోర్ట్స్

### అఫ్గనిస్థాన్‌తో టీ20లకు సుందర్ ఫిట్..
### బుమ్రాపై నిర్ణయం ఆరోజే..!

శ్రీలంక



పర్యటనకు దూరమైన భారత క్రికెటర్ వాషింగ్టన్ సుందర్ ఫిట్‌నెస్ సాధించాడు. స్వదేశంలో అఫ్గనిస్థాన్‌తో జరుగనున్న టీ20 సిరీస్‌కు ఎంపికైన ఈ స్పిన్ ఆల్‌రౌండర్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఫిట్‌నెస్ నిరూపించుకున్నాడు. దాంతో.. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో సుందర్ ఆడడం ఖాయమైంది. మరో నాలుగు రోజుల్లో తొలి మ్యాచ్ ఉన్నందున ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఆడడంపై సందేహాలు నెలకొన్నాయి. ఈ స్పీడ్‌స్టర్ ఫిట్‌నెస్‌పై సెప్టెంబర్ 9వ తేదీ బుధవారం నాడు నిర్ణయం వెలువడనుంది. అఫ్గనిస్థాన్‌తో టీ20 సిరీస్‌కు మరో నాలుగు రోజులే ఉంది. స్వదేశంలో జరుగుతున్న ఈ సిరీస్‌కు ఎంపికైన ఆటగాళ్ల ఫిట్‌నెస్ కోసం నిరీక్షిస్తున్న భారత జట్టుకు గుడ్‌న్యూస్. స్పిన్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ ఫిట్‌నెస్ నిరూపించుకున్నాడు. గాయంతో శ్రీలంక పర్యటనకు దూరమైన సుందర్ బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో నిర్వహించిన ఫిట్‌నెస్ పరీక్షలో గట్టెక్కాడు. అయితే.. ఇప్పటికీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లోనే ఉన్న జస్ప్రీత్ బుమ్రా, పేస్ ఆల్‌రౌండర్లు హర్షిత్ రానా, నితీశ్ కుమార్ రెడ్డిల ఫిట్‌నెస్‌పై స్పష్టత రాలేదు. ఈ ముగ్గురు ఫిట్‌గా ఉన్నారా? లేదా? అనే విషయంపై సెప్టెంబర్ 9న బీసీసీఐ ప్రకటన చేయనుంది. సెప్టెంబర్ 13వ తేదీన కాబూలీలో తొలి టీ20తో సిరీస్ మొదలవ్వనుంది. భారత స్క్వాడ్: శ్రేయాస్ అయ్యర్(కెప్టెన్), అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ, సంజూ శాంసన్(వికెట్ కీపర్), ఇషాన్ కిషన్(వికెట్ కీపర్), తిలక్ వర్మ(వైస్ కెప్టెన్), శివం దూబే, నితీశ్ రెడ్డి, అక్షర్ పటేల్, సుందర్, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, బుమ్రా, అర్ష్‌దీప్, హర్షిత్ రానా.ఎక్సలెన్స్‌లోనే ఉన్న జస్ప్రీత్ బుమ్రా, పేస్ ఆల్‌రౌండర్లు హర్షిత్ రానా, నితీశ్ కుమార్ రెడ్డిల ఫిట్‌నెస్‌పై స్పష్టత రాలేదు. ఈ ముగ్గురు ఫిట్‌గా ఉన్నారా? లేదా? అనే విషయంపై సెప్టెంబర్ 9న బీసీసీఐ ప్రకటన చేయనుంది. సెప్టెంబర్ 13వ తేదీన కాబూలీలో తొలి టీ20తో సిరీస్ మొదలవ్వనుంది. భారత స్క్వాడ్: శ్రేయాస్ అయ్యర్(కెప్టెన్), అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ, సంజూ శాంసన్(వికెట్ కీపర్), ఇషాన్ కిషన్(వికెట్ కీపర్), తిలక్ వర్మ(వైస్ కెప్టెన్), శివం దూబే, నితీశ్ రెడ్డి, అక్షర్ పటేల్, సుందర్, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, బుమ్రా, అర్ష్‌దీప్, హర్షిత్ రానా.